శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

చంద్రగిర్యభ్యుదయము

బళ్ళారి, 1925

Record no. 607

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Candragiryabhyudayamu

Baḷḷāri, 1925

Record no. 607

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919.

చంద్రగిర్యభ్యుదయము / కోలాచలం శ్రీనివాసరావుచే రచియింపఁబడిన చరిత్రనాటకము. 1.కూర్పు.- బళ్ళారి : ఆంధ్రాముద్రాక్షరశాల, 1925.

8, 68 p. ;23 cm.

Record no. 607

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919.

Candragiryabhyudayamu / Kōlācalaṃ Śrīnivāsarāvucē raciyimpam̐baḍina caritranāṭakamu. 1.kūrpu.- Baḷḷāri : Āṃdhrāmudrākṣaraśāla, 1925.

8, 68 p. ;23 cm.

Record no. 607

*

THE

RISE OF CHANDRAGIRI

An Historical drama in five acts

By

1519

KOLLACHELLAM SREENIVASA RAO,

...ADER, BELLARY.

...T EDITION

...LISHED BY

K. SATHRUGHNA RAO

BELLARY.

Printed at the Andhra Press.

1925

[Price—Rupee One.]

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపఁబడిన చరిత్రనాటకము.

కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపబడియె.

మొదటికూర్పు.

బళ్ళారి.

ఆంధ్రాముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1925.

వెల రు. 1—0—…

ఈ నాటకమునందలివచ్చు ముఖ్యపాత్రలు.

పురుషపాత్రలు.

బ్రాహ్మణులైదుగురు
మార్కండేయశాస్త్రులు
యాచమనాయఁడు
సదాసివయోగి
చాందుఖాఁ
పంచమజాత్యస్పృశుఁడు
బ్రాహ్మణఋషి
వృద్ధవెంకటరాజు
జగదేకరాయఁడు
ఓబళనాయక
తిమ్మానాయక
మకరనాయక
చిక్కరాయఁడు
శ్రీరంగరాయఁడు
కరణంమహాదేవప్ప
రెడ్డిలింగనగవుడు

నరసరాజు
వీరనరసింగ
అరుణాచలం
వకీలు
వెంకోబ
చాకలినరసిగాడు
చిన్నవెంకటరాయఁడు
రాజదేవుఁడు
దుర్గప్పనాయఁడు
గుండనాయక
ఇరుగనాయక
కేశవశాస్త్రులు
ముద్దురంగడు
భటులు
తురకసేన
వేటకాండ్రు

స్త్రీపాత్రలు.

కుముదిని
చాకలిచెంప
ఛాయమ్మ

శ్రీనివాససుకవి జీవితచరిత్ర.

ఎవ్వాని వదనరాజీవరంగస్థలంబున నలువరాణి సిచ్చలును నట్టువలు నలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాస కవితా కన్యకను దనదు సంజీవనిచేఁ దెప్పిఱిల్లఁజేసి ఒజ్జలమిన్న యని వన్నెకెక్కెనో! ఏమహామహు దివ్యనామామృతమును వీనులారఁ గ్రోలనియతఁ డాస్యుఁ డొక్కఁడైన నీభువిని గానఁబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిద్వద్వతంసుఁడు అనన్యజన సామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టి వశీకృతసకల శాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మన శ్రీనివాస కవిముక్తామణి విరూపాక్ష క్షేత్రమునకు సమీపముననుండు కామలాపురమను గ్రామమునఁ గ్రీస్తుశకము 1854-8-18 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁ డుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నాంగ్లేయ భాషయం దసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగిగనుండి, తర్వాత న్యాయవాదిపరీక్షయం దుత్తీర్ణుఁడై బళ్లారి పురవరమున న్యాయవాదిగ నలరుచుండె. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమారులును గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7 తేది దేహళీపురమున జరిగిన విద్వత్సభ యని ప్రసిద్ధిఁ గాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభ కగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్టుండ నీతత్కవిచంద్రుఁడు రాజన్యపోషితుఁడై యాంధ్రకువలయంబు వసివాడఁగు కవిచక్రంబు లుల్లసిల్ల 1919 సం॥ జూన్ 23 తేది యస్తమించె.

ఇట్లు విన్నవించు,

సుధీజన విధేయుఁడు,

రావాడి - వెంకటరామశాస్త్రి.

తెలుఁగుపండితుఁడు, మునిసిపల్ హైస్కూలు, బళ్లారి.

పీఠిక.

ఈ నాటకంబును వ్రాసితినిగాని దీనికి నామకరణంబేమి యొనర్తునని బహుదూరమాలోచించను నాకుఁ దోఁచదాయెను. తుదకొకవిషయము జ్ఞప్తికివచ్చెను. నాచే వ్రాయఁబడిన తాళికోట యుద్ధ విషయ నాటకమునకు “రామరాజు లేక విజయనగర రాజ్యనాశన” మని యెటు పేరిడితినో యట్లనే దీనిపేరు “యాచమనీఁడు లేక చంద్రగిరిరాజ్యస్థాపన” మని పేరిడుట శ్రేయమని నేఁ దలఁచితి కావున నాటకనామము నదియయుంచితి. ఈ కథను నాటకముగ వ్రాయుటకునై నేను గొన్ని గ్రంథములు చదివితి అందున.

1. స్యూయల్లుదొరగారి మఱపుపట్టిన రాజ్యము.
2. మ. రా. రామక్రిష్ణపిళ్లెగారి “పద్మిని” యను నవల.
3. బ్రహ్మశ్రీ శిరోభూషణ వెంకటరంగాచార్యులచే రచింపఁబడిన “రంగరాయవిజయము” నవల.
4. కర్ణాటకభాషలో బ్రచురింపఁబడిన “కుముదిని” యను నవల.

ఇందున స్యూయలుగారు వ్రాసిన భాగమే చరిత్రాంశములు జరిగినకాలములోఁ గొచ్చిన్లలోనుండిన బారదాస్ను దొర 1612—1616 లో యూరోపునకు వ్రాసిన జాబునందలివార్త కావున దాని నిజస్థితిని సందియించుటకు వలను నే యాధారమును లేదు.

2-3 సంఖ్యలుగల గ్రంథకర్తలే యాధారములనుబట్టి చరిత్రాంశములను మార్చిరో తెలియకున్నది. నవలలుగనుక కొన్ని సంగతులేవియయినను చరిత్రాంశము మాఱనట్లుఁ జేర్చినగాని ముఖ్యాంశములను మార్చుట గొప్పతప్పు రాఁబోవు చదువరులకు నీ తప్పులే ప్రమాణములగును. రామకృష్ణపిళ్లెగారు జెఱలోఁబడిన వెంకటరాజు కొమారుఁడు శ్రీరంగరాజు తనపట్టాభిషేకకాలమున ఫోర్టు సెంటుజార్జిని “డే” యనువానికి 1639 సంవత్సరం మార్చి 1-వ తేదీన నిచ్చెనని వ్రాసినారు. ఈ యాధారమును బట్టియే, “రంగరాజవిజయ” మునుఁ జేసిన యాచార్యులవారు, “డే”కునిచ్చిన దానకాలమున నిదేరాజనిన్ని వారిచ్చిన స్థలముపేరు చెంబళపాళెమనిన్ని యది చెంగల్పట్టుకు సమీపమున నున్నదనిన్ని వ్రాసినారు. ఆచార్యులవారు రామకృష్ణపిళ్లెగారి నవలకే, వేఱుపేరుఁ బెట్టి కొన్ని పిట్టకథలను దీసియుఁ, గొన్ని చేర్చియు, నింగ్లీషు నవలను, తెనుఁగుభాషకు మార్చినారు. వృద్ధరాజగరగు వెంకటరాజుగారు తమ యన్నకొమారుఁడు మూఁడవ రంగరాయనికి రాజ్యమిచ్చినది 1614 సంవత్సరమునందని చరిత్రలు దెలుపుచున్నవి. వెంటనే కలఁతలుపడెను. రెండు సంవత్సరములు కలఁతలుజరిగి తుదకు చెఱనుండి తప్పించుకొనిన నాల్గవ రంగరాజు 1616 సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడయ్యెను. కావున 1616-వ సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడైన నాల్గవ రంగరాజునకు మరల 1639 సంవత్సరమున బట్టాభిషేకమగునా? ఎన్నటికినిగాదు. 1639 సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడయిన వాఁడైదవ రంగరాజు. ఆ యైదవరంగరాజే, “డే” దొరగారికి, జార్జికోటనిచ్చినది.

స్యూయలుగారీరీతి వ్రాయుచున్నారు.

" How much of the story told is true, we cannot as yet [illegible]cide; but it is extremely improbable that the whole is a pure invention [an]d we may for the present accept it, fixing the date of these occur[ren]ces as certainly between the years 1614 and 1616 A. D. .... [th]e date of Barradas's letter being December 12 in the latter year. "

నాల్గవరంగరాయని పట్టాభిషేకమయినది 1616 సంవత్సరములో నేను. కొన్ని మాసములకే, బర్రదాసుగారు, జాబు వ్రాసినారు గనుక యీ జాబులోని సంగతిని సందియించుటకు మార్గమే లేదు.

3. నాల్గవ రంగరాయడు చెఱనుండి తప్పించికొనినప్పుడు పండ్రెండు సంవత్సరముల వయసుగల బాలుడు. చెఱపడిన వెంటనే, ఏచమనీని రక్షణలో నుండెను. ఎప్పుడు బ్రహ్మచారియయ్యెను? ఎప్పుడు యుద్ధము నేర్చెను? ఎప్పుడు తన వైరియగు చిక్కరాయుని సేవకుడాయెను? ఎప్పుడు పద్మినిని [illegible]ంచెను? ఎప్పుడు చంగల్పట్టురాజాయెను? ఎప్పుడు దొరగారికి స్థలమిచ్చెను? బ్రాహ్మణ చిక్కరాయడు పట్టాభిషిక్తుడయినప్పుడు పదునాలుగేండ్లవాడు. రాజ్యభ్రష్టుడయినప్పుడు పదునారేండ్ల మనుష్యుడు చిక్కరాయనిగా నేయుండెను. ఆ చిన్నతనముననే యొక భార్యయుండగ బద్మినిని మోహించెనా? పట్టి తెప్పించెనా? స్వభార్య మూలకముగ దన్ను బద్మిని పరిణయుడుగా జేయుమని యడుగెనా? అయిన్నియును గాడు చిక్కరాయడు 20-30 యేండ్లవరకు రాజ్యముచేసెనని యర్థమగుచున్నది. చిక్కరాయడెన్ని సంవత్సరములు రాజ్యము చేసెననుటకేగాని, మఱి, యే యుగమునకేగాని యేయాధారములున్న లేదు. చరిత్రాంశములకు వెలితికలుగనీయక వ్రాసినామని యాచార్యులవారు వ్రాసినారు. మఱ్ఱ్యాంశమును, లే చరిత్రలోనుండి యాచార్యులవారెత్తిరో తెలియకయున్నది. వజ్రము విషయమైనకథ యే చరిత్రలలోను లేదు. రామక్రిష్ణపిళ్లెగారు వ్రాసినారని యాచార్యులవారు వ్రాసినారు.

ఏచమనీడు గొప్పకీర్తికెక్కినశూరుడు. జీర్ణమగుచునిలిచి యవ్యాక్రాంతమయిన విజయనగర సామ్రాజ్యశేషముగనుండిన చంద్రగిరియందు సత్కులప్రసూతుడగు నాల్గవరంగరాజును రాజుగనిలిపి రాజ్యప్రతిష్ఠాపించిన ధీరుడేచమనీడేను. ఇట్టి ప్రతాపోజ్వలునిచేతగాని పిఱికివానిగ జేయుటకంటెను హాస్యాస్పదమేదియుండును? నాల్గవరంగరాజే చెన్నప్పనాయకుడని పేరుపెట్టికొనియుండెగ మేద[illegible] ఏచమనీని భీతిగొలిపి గొప్పవజ్రమడిగినతోడనే ఏచమనీడు ప్రాణభీతినంది వజ్రమిచ్చెనట. ఇదియెచ్చటి క్రొత్తపురాణము? ఓబళనాయడు బంగారుపురమునందుండు కాపవానినుండి వజ్రముపహరించినపోయినప్పుడేచమనీడు పారిపోవుచుకాదయి యోబళనాయనిజంపి యావజ్రమునుదానపహరించెనట. ఆవజ్రమునే నాల్గవరంగరాజు చెన్నప్పయనునామమున జైనచెప్పినతరిగ నేచమనీనినుండి గుంజికొనిపోయెనట. ఇదియెచ్చటి యాకాశపురాణము? చరిత్రాంశములింతగ మార్పుటతగదు. ఈ విషయములు జరిగిన 1616 సంవత్సరాంత్యముననే బార్రదాసుగారు వ్రాసినజాబును స్యూయల్లుగారిక్రింద వరించినప్రకారమింగ్లీషులో వ్రాసినారు.

" After this Jagaraya placed the deposed King under the strictest guard and he was deserted by all save by one captain alone [whose] name was Echama Naique, who stopped outside the fortress

with eight thousand men and refused to join Jagaraya .... Jagaraya sent a message to this man, bidding him come and do hom[age] to his nephew and saying that if he refused he would destroy him. Ech[a]ma Naique made answer that he was not the man to do reverence t[o a] boy who was the son of no one knew whom, nor even what his c[aste] was; and, so far as destroying him went, would Jagaraya come a[nd] meet him? If so, he would wait for him with such troops as he possess[ed] when this reply was received Jagaraya made use of a thousand gen[tle] expressions and promised honors and rewards, but nothing could t[urn] him. Nay, Echama took the field with his forces and offered battle to [Ja]garaya, saying that, since latter had all the captains on his side, let [him] come and fight and beat him if he could and then the nephew wo[uld] become King unopposed ....

The washerman delivered him (boy) up to Echama Naique .... and the boy was received by that chief and by all his army w[ith] great rejoicing ....

" Some of the chiefs were struck with horror, at this dreadful d[eed] and were so enraged at its cruelty that, they went over to Echa[ma] Naique, and resolved to defend the prince. "

" Echama Naique entered in triumph the tents of Jagaraya, finding [in] them all the royal insignia belonging to the old King and these [he] delivered to the YOUNG prince .... proclaiming him righ[tful] heir and king of all the Empire of Eisnaga " ....

" We know that in 1639, the king of Vijayanagar was named Ra[nga] or Sri Ranga and he was at that time residing at Chandragiri; [be]cause in that year Mr. Day, the head of the English trading sta[tion] at Madras, obtained from the King a grant of land at that place, [a] mile broad by miles long on which Fort St. George was afterw[ards] constructed. The Country about Madras was then ruled over by a Go[ver]nor or Naik and so little heed did he pay to the wishes or commands o[f the] titular Soveriegn, that although the Raja had directed that [the] name of the new town should be " Sri Rangarayalapatnam „ or ([town] of Sri Ranga Raya) the Naik christened it after the name of his father " Channa " and called it Channapatnam "

పై చరిత్రాంశములన్నియును సూర్యనారాయణరావుగారు శాసనములం బట్టియు నప్పటికాలపు కావ్యముల బట్టియు వ్రాసినారు. వీనిని యుద్ధాంశములను జేర్చి రామకృష్ణపిళ్లెగారును నాచార్యులవారును వ్రాయ కారణ మేమో తెలియకున్నది. రాజసాయ మొనరించిన తూకుని నేచమనీఁ బకిమాలిన వానినిఁ జే కారణమేమో తెలియరాదు. ఈ నాటకమునందుఁగల "ఏచమనీఁడు" ఏచమూరునిజమూరుఁడయి తూరివారితో యుద్ధమొనర్చి జయమంది "అబ్దుల్ పాదుషా" గారితో బహుమానమందిన కస్తూరమనీఁడు కాఁడో.

ఈ నాటకములోఁ గుముదినియను సాహసవంతురాలిని చాందుఖాఁయను తురుష్కసేనాధినిఁ జేర్చితిని. వీరినిఁ జేర్చుటచేఁ జరిత్రాంశములకు లోపమువఁ గలుగదు.

ఈ నాటకములోని గొన్ని పద్యములను నాచేరచింపఁబడిన యితరనాటకములోనుండి యెత్తి వ్రాసెను. కారణము దేహానారోగ్యము.

ఇట్లు విన్నవించు.

కోలాచలం శ్రీనివాసరావు.

8-8-1916.

గా:— ఈశ్వరారాధనచే నాటకము ప్రారంభింపఁబడును గావున నాందియనవశ్యకము.

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము

ప్రథమాఙ్కము - ప్రథమరంగము

బ్రాహ్మణులైదుగురు - మార్కాండేయశాస్త్రులు - యాచమనీయఁడు.

యాచమనీయఁడు:—

సీ. శ్రీదేవి యెచట నాశ్రితకల్పవల్లియై
బంగారువాన నొసంగెఁ గరుణ
మాధవు లెచ్చోట మానవకోటిని
మాధవులుగఁ జేసి మనిచిరిలను
బుక్కరాయాదులు పూజ్యులై యెచ్చోట
రాజ్యమేలిరి రమారాజ్యమనఁగ
రాయలవారి కర్ణాటరాజ్యంబని
రాణించి మించె నేరాష్ట్రమవని

గీ. అతులసకలాభిరమ్యతఁ బటిమఁ గాంచి
నట్టిపట్టణ మాయిది? యక్కటకట
కీడుఁగని యెందుఁజూచినఁ బాడుపడియె
నుప్పరిగ లన్ని కూలెను దిప్పఁగుచు
గాలమహిమకు నేమనఁగలము మహిని.

(చింతించి) ఈ క్షేత్రమహిమ యెట్టిదియో, యెంత పాడుపడియుండినను, దాని సౌభాగ్యకళ యెట్టివారికిని మనోహ్లాదము గలిగించుచున్నది? శౌరభరసాలఫలరసముబలె మధురమయి, మందగతినిఁ బ్రవహించుచు, సురబృందమునకు నైతము సేవ్యమై చెలువొందిన యీ తుంగభద్ర సమస్తజనులకు భద్రప్రదమై, మానసామోదముఁ గలిగించుచున్నది. ఎందుఁ జూచినను నింద్రనీలమణిఖచితములై వెలయు శిలామండపములు గాంచఁ గనులకు నిండువిందు వొనర్చుచున్నవి. విజయనగరరాజ్యమును, భద్రముగఁ గాపాడుచుండిన వీరభద్రుఁడును, శాతవహస్తిమస్తిష్కమును జీల్చి చెండాడుటయందుఁ గ్రసింపఁదగు నుగ్రనరసింహుఁడును, కామాద్యరిషడ్వర్గముల నణంచి చిత్తమంతర్ముఖముగ నొనరించి శాంతమూర్తులయి సమాధియోగమును సాధించుచున్న యోగులంబలె స్థాణువులై నిలిచినారు. సాసువగణపతియను పేరుగల గణపతియును దమకు భుక్తి కిచ్చి పరముందు భక్తులు శ్రేయఃశ్రేయని చింతించుచు వసించినారు. హా. హా. ఆ రాయలవారి భాగ్యమెంతగ నుండెనో! నేనుఁ బ్రత్యక్షముగా

ప్రపంచమున నెందును శిల్పవిద్యానిపుణులనెల్ల సమగ్రముగా స్థానార్థులుగా ॥ గారవ రూపక మును దేశాధారులచే ప్రదర్శింపబడూనాటుల శిలావిగ్రహ పాత్రములా హజార రామస్వామి యను నాటకశాలలో కీర్తి కలను నే పద్యములపై జెక్కించినారు. ఆ శృంగారమును జరుగ్గుచు షణ్ముఖులు నర్తింపనలవియగు నేమ్మో ? నే నెఱుంగను. అటులనే యీ విఠ్ఠలరాయుని దేవాలయములోని శిలారథ చిత్రనిర్మాణమును, సొంత శిలలో సహస్ర స్తంభములు జెక్కిన శిల్పుల కౌశల్యమును ద్వారమున నుభయపార్శ్వములం జెక్కిన చిత్రలేఖయును, సహస్రశీర్షులుగల శేషుడు వర్ణింపవలెనుగాని కేవలమానవమాత్రునకు వర్ణనాతీతమని నేనెన్నెద. మతంగ మాల్యవంత, హేమకూట ఋష్యశృంగాది పర్వతములు వృక్షహీనములయి విజయనగరసామ్రాజ్యమునుబోలె నిర్జీవత్వ మునొందుచున్నవి. విజయనగర ప్రాభవమింకను సంపూర్ణముగ క్షీణింపలేదని తెలుపుటకా యనగా బోలు, తుంగభద్రలోని జీవనమిపుడుగంటికను మందమందముగ ప్రవహించుచున్నది. నా కట్టెదుట గన్పించు గోపురోన్నతి విఠ్ఠలమునంటుచు నందున్న విరూపాక్షేశ్వరుని భక్తిశ్రద్ధతో సేవించినవారికి స్వర్గలోకముం జేర్చు సోపానములు గలిగినట్లగనున్నది. క్షీణించిన యీ నగరవైభవమును జూచినట్టెల్లను నా మానసమున దుఃఖమంతకంతకు నతిశయించుచున్నది. మానవుండెంతటి స్థిరమున్నాతేమి, ప్రాప్త భాగమకర్మ ననుభవింపదగినదని యీ స్థలము స్థాపించుచున్నది.

సీ. ఘోరాటవిగనుండి కుంజెను గొన్నాళ్లు
కర్మఫలం బిది గాదె కనుము
విద్యానిధానమ్ము వెలసెను గొన్నాళ్లు
కర్మఫలం బది కాదె కనుము
భాగ్యాదిసిరియను భాసిల్లె గొన్నాళ్లు
కర్మఫలం బిది కాదె కనుము
ఇంబటి యొకని మేషంబులోం బొడ్వబెం
గర్మఫలం బిది కాదె కనుము

గీ. మఱలం గర్మఫలాధిక మహిమం జేసి
సకలవిద్యాభివృద్ధిని సంపదాళిం
గనుచునీపురి సౌభాగ్యగరిమ నంది
యశము దిశలెల్లనించునో యెవరు తెలియు?

హా. ఈ నగరమునకునై, నేనెంతగా చింతించినను నేమి ప్రయోజనము? ఇపుడు మధ్యాహ్నమైనది. వెంటవచ్చినవారిని, నతిదూరంబుననున్న కాములాపుర తటాకతీరంబున, వదలి వచ్చితిని. వైశమ్మె విరూపాక్షునిదర్శించి, నమస్కరించి, మఱలవారినిం జేరికొనియెద.

(అనుచూ ద్వారకములవదలి పాదరక్షలు దుడివికొని దేవాలయమును సమీపించి విరూపాక్షునకు నమస్కరించును. (బ్రాహ్మణులు దేవునకు బిల్వార్చన జేయుచుందురు.)

బ్రహ్మమురారిసురార్చితలింగం నిర్మలభాసితశోభితలింగం॥
జన్మజదుఃఖవినాశకలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

మృకండశాస్త్రి:— దేవమునిప్రవరార్చితలింగం కామదహన కరుణాకరలింగం॥
రావణదర్పవినాశకలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

మార్కండశాస్త్రి:— సర్వసుగంధిసులేపితలింగం బుద్ధివివర్ధనకారణలింగం॥
సిద్ధసురాసురవందితలింగం తత్ప్రణమామి సదాశివలింగం

ఈశ్వరశాస్త్రి:— దక్షసుయజ్ఞవినాశనలింగం కనకమహామణిభూషితలింగం॥
ఫణిపతివేష్టితశోభితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

శంకరశాస్త్రి:— కుంకుమచందనలేపితలింగం పంకజహారసుశోభితలింగం॥
సంచితపాపవినాశకలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

చంద్రశేఖర:— దేవగణార్చితసేవితలింగం భావైర్భక్తిభిరేవచలింగం॥
దినకరకోటిప్రభాకరలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

గౌరీశశాస్త్రి:— అష్టదళోపరివేష్టితలింగం సర్వసముద్భవకారణలింగం॥
అష్టదరిద్రవినాశితలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

మృత్యుంజయ:— సురగురుసురవరపూజితలింగం సురవనపుష్పసదార్చితలింగం॥
పరాత్పరం పరమాత్మకలింగం తత్ప్రణమామి సదాశివలింగం॥

[బిల్వార్చనయొనర్చి మంగళహారతియొసంగి ప్రారంభమునగర్భగుడికి వెలపల ధ్యానయోగమునం గూర్చుని యున్న సదాశివ యోగికినిచ్చి సిదపయాచముననవతురు. నారు మంగళహారతిం బుచ్చుకొందురు. సదాశివయోగి లేచి యీశ్వరునకుం గేలుమోడ్చి].

సదాశివయోగి.— మహిమ్నః పారంతే పరమవిదుషో యద్యసదృశీ॥
స్తుతిర్బ్రహ్మాదీనామపి తదవసన్నాస్త్వయి గిరః॥
అథావాచ్యస్సర్వస్స్వమతి పరిణామావధిగృణ॥
న్మమాప్యేషస్తోత్రే హరనిరపవాదః పరికరః॥
అతీతః పంథానం తవచమహిమావాఙ్మనసయోః॥
అతద్వ్యావృత్త్యాయం చకితమభిధత్తే శ్రుతిరపి॥
సకస్యస్తోతవ్యః కతివిధగుణః కస్యవిషయః॥
పదేత్వర్వాచీనే పతతి నమనః కస్యనవచః॥
మధుస్ఫీతావాచః పరమమమృతం నిర్మితవతః॥
స్తవ బ్రహ్మన్ కింవాగపి సురగురోర్విస్మయపదం॥
మమత్వేతాం వాణీం గుణకథనపుణ్యేన భవతః॥
పునామీత్యర్థేఽస్మిన్ పురమథన బుద్ధిర్వ్యవసితా॥

"మహిమ్న స్తోత్రం"

(అనుచరవర్గము నిష్క్రమించి పోవుచుండును).

యాచమనీయుడు. [ఈశ్వరునకుఁ గేలు మోడ్చి].

కలాభ్యాం చూడాలంకృతశశికలాభ్యాం నిజతపః॥
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే॥
శివాభ్యామస్తోకత్రిభువనశివాభ్యాం హృది పున॥
ర్భవాభ్యామానందస్ఫురదనుభవాభ్యాం నతిరియం॥
గలంతీ శంభో త్వచ్చరితసరితః కల్బిషరజో॥
దలంతీ ధీకుల్యాసరణిషు పతంతీ విజయతాం॥
దిశంతీ సంసారభ్రమణపరితాపోపశమనం॥
వసంతీ మచ్చేతో హ్రదభువి శివానందలహరీ॥
త్రయీవేద్యం హృద్యం త్రిపురహరమాద్యం త్రినయనం॥
జటాభారోదారం చలదురగహారం మృగధరం॥
మహాదేవం దేవం మయి సదయభావం పశుపతిం॥
చిదానందం సాంబం శివమతివిడంబం హృది భజే॥

(శివానందలహరి)

(అనుచరులీశ్వరునకు నమస్కరించును. బిల్వార్చన బ్రాహ్మణులు సదాశివయోగికి నమస్కరించి వెళ్ళిపోదురు.)

యాచమ:— [స్వగతము] దేవాధిదేవా! ఇది యేమి నీ విచిత్రచరిత్రము? నీ తంత్రయోగము ననొక్కనిమిషములో, నుప్పరిగలు తిప్పలర్యాయు. తిప్పలుప్పరిగలర్యాయు. వైభవశిఖరమందిన యీ విజయనగరము నేలఁగూలెను. ఈ రాజ్యము నీ యాజ్ఞచేఁగదా విద్యారణ్యులవారు బుక్కరాయాదులమూలకమున స్థాపించిరి? ఆమహాత్ములు తమ విద్యాప్రభావమున నీ స్థలమును విద్యాక్షేత్రమును జేయుటయేగాక తమ తపఃప్రభావమున మూడుమున్నాళ్ళు గడియలు బంగారువానఁ గురిపించి భాగ్యనగరమునుఁ జేసిరి కదా? నీ భక్తులు శాస్త్రవమదకుంజరముల పాలి సింహప్రాయులై వెలయుచుండిరి కదా? వైదికాచారముల వ్యాహతముగ జరుగుచుండె నుగదా? ఇటులుండిన రాజ్యమంతయును తాళికోటయుద్ధములో వజ్రభారాపాతము౦బలె, నొకగడియలోనున్నఁగలసెనుగదా? కృష్ణదేవరాయల వెనుక యసదృశ పరాక్రమమును నిలిపిన రామరాజు నిలిచిన నాఁడు నిలిచినట్లుగ, హతుఁడాయెనుగదా? ఒక గడియలో కర్ణాటక రాజ్యమే శీర్ణమాయెనుగదా? సాంబా! నీవు ప్రత్యక్షముగ నుండియు నిట్టి కడగండ్లను నీ భక్తులనుభవించుచుండ నీవు జూచుచుంటివిగదా? కాపుదలఁగనుంచిన కంచియె తానే పొలము మేసిన చోఁ గావలివాఁడేమి సేయఁగలఁడు? భవానీపతీ! భక్తాభిమానియగు నీవు నీ భక్తులగు బ్రాహ్మణులను బాహుభుజులను రక్షింపక, నీ ద్వేషులను నీ మూలయధ్వంసకులను నాస్తికులును నగుమలకలనునను గ్రహించుటకుఁ గారణంబేమో తెలియదు. నీయాజ్ఞ

యయ్యెనో నేనెటుంగను? ఈ ప్రాంతస్థలముల బడియున్న విగ్రహములు నేలఁగూలి శకలములై బడియుండుటఁ జూచిన యెడల నీ యెల్ల సత్త్వము లేని పాషాణములనిరో చేయును. నీ భుజనములనొకఁడయ్యెదవు శంకరా! ఎన్నఁడో నీవు రావణుని తపంబు మెచ్చి యాయసురునకు నాత్మలింగమిచ్చితివనియును మృత్యుహతుఁడైన మార్కండేయునకు స్థిరాయువునొసంగితివనియును బ్రఖ్యాతి కలదు. నీ ప్రస్తుతస్థితిఁ జూచిన నీకునట్టి మహిమయున్నదియా యనునది సందేహముగ నున్నది. [అని కన్నీరుఁ గార్చుచున్న సదాశివయోగినిఁ గాంచి] బ్రాహ్మణోత్తమా! శైవబలము తప్పినచో నైవరేమి సేయఁగలరు? రామరాజంతటి సాహసి రక్షించికొనలేని యీ రాజ్యమును నేనుమరల స్థాపించ సమర్థుఁడనగుదునా? ఈ వృథాభిలాష నాకేల? భ్రష్టవలిష్ఠుఁడనై నేను నరకోర్వ్యుఁడయి చింత లేదు ఇదిగో, నాకరాలంకారమగు కరవాలము మీ సమక్షమున నీ శంకరుని సన్నిధి నుంచెద. ఈ వికాసాపాత్రుని యౌనతి లేక మరల నేరానిసంటసు [అనుచునొఱనుండి కృపాణమును దూసి లింగమెదుటఁ బెట్టును].

సదాశివయోగి:— శంకరవరా! శాంతము. శాంతము. స్వజనమరణస్మరణముచే క్షుబ్ధమగు నీ కోమలచిత్తవృత్తి శాంతి పడటకునై యీ యభవుని శుభప్రదమగు దివ్యలింగమును గనుగొలుచుచు, పాల్పక, చూచుచుం నించుక కూర్చుండుము. నీవు వీరుండవుగను ధీరుండవుగ నగపడియెదవు. పూనినపనిని సాధించు మనోదార్ఢ్యము నీయందు నిశ్చయముగనున్న, అంతకంటెను హెచ్చువనికి నీవిపుడుపోజనదు. (అనుచు దివ్యలింగము ప్రక్క యాచమనాయకునిఁ గూర్చుండనియమించి శైవముగ స్తుతింపసాగెను.)

“తవైశ్వర్యం యత్తజ్జగదుదయరక్షాప్రళయకృ
త్త్రయీవస్తు వ్యస్తం తిసృషు గుణభిన్నాసు తనుషు
అభవ్యానామస్మిన్ వరద రమణీయామరమణీం
విహంతుం వ్యాక్రోశీం విదధత ఇహైకే జడధియః
కిమీహః కింకాయః స ఖలు కిముపాయస్త్రిభువనే
కిమాధారో ధాతా సృజతి కిముపాదాన ఇతి చ
అతర్క్యైశ్వర్యే త్వయ్యనవసరదుఃస్థో హతధియః
కుతర్కోఽయం కాంశ్చిన్ముఖరయతి మోహాయ జగతాం”

యాచమనీయుఁడు:— (శాంతచిత్తమున లేచి బ్రాహ్మణునిఁ జూచి.) విప్రోత్తమా! దుఃఖావేశభరమున నానుండి సంభవించిన ప్రమాదములను క్షమించి నాకు యోగ్యమగు మార్గము జూపి రక్షింపఁ బ్రార్థించెదను. వచనమిచ్చితిరిగా నా జననిప్రతమును జరుగకేయుమా? అసాధ్యమగు పనినిఁబూని జనుల హేళనకు గురియయి యీ శంకరుని సన్నిధిలోనుంచిన ఖడ్గము మరలఁగైకొని యథానుసారముగఁ బ్రవర్తించఁగలనా?

సిద్ధయోగి:— మాధవా! ప్రారంభమునుండియు నీ మాటలన్నియు నేను గోరుకాయ త్రిపుత్తుడనగుచు గాక మానవుల చిత్తవృత్తులు దురాశాపాశమునకు లోబడుచుండునేయని విచారపడుచున్నాను. హరిహరోన్ముఖుడను నీ జనరక్షణవ్రతము సాగింతునని పలుకుచుంటివి. ఇప్పుడే నశించిన విజయనగరమును జూచి దుఃఖించి నీ ఖడ్గము నీ శివలింగముముందుంచి ప్రతిజ్ఞ సార్థకముగ యత్నించితివి. శివలింగమును గన్నులారజూచి మహిమ్నస్తోత్రము వీటు లాడవని, శాంతత్వమువహించి ప్రతిజ్ఞ పాలించుతునా వలదా" యని నన్నుఁ బ్రశ్నించెదవు. ఇట్టి చంచలవృత్తిచే నేకార్యమగును? నీ మాటలన్నియును విచారరహితములు కావున సవాక్యములనుటకు సంశయము లేదు. నీవు హిందువులను బొగడి తురకలను మలకలని తూలనాడితివి. ఈశ్వరుని యాజ్ఞ లేక కడ్డియైనను గదలదని మాటలనాడితివి. ఈశ్వరునిస్తుతించితివి. మతులనిందించితివి. దేవియందు నీకు మనోదార్ఢ్యము లేదాయెను. ఈశ్వరతంత్రమునఁ జెలియు నెవరికిసాధ్యము? విజయనగరరాజ్యము స్థాపించినదియు నశింపఁజేసినదియు నీశ్వరతంత్రమేను. దైవతంత్రమువలన జరిగిన కార్యములకు భూషణదూషణములేల? మనసుఖదుఃఖములకు దైవము కారణముగాదు. సమష్టిచే భూతకోటి సుఖానుభవమునకు దైవము ప్రపంచమును సృష్టించినాఁడు. మనకర్మానుసారముగ సుఖదుఃఖములు మనకుఁ బ్రాప్తించుచున్నవి. మానవాళి మత్తులై భోగములలోఁ జిక్కి దైవమును మఱతురు. అట్టివివేకభ్రష్టులకు సద్గతి దొరకదు. "అర్చకస్యతపోబల" మనురీతిఁ బూజించువాని తపోబలమునఁ బ్రతిమలయందు దేవత్వము స్థాపింపఁబడనుగాని యట్లు లేనిచో శాలివిగ్రహము పాషాణమేను. ఆవేశభరమున విగ్రహములను దూషించి తప్పొనర్చితివి. ప్రపంచములోని సకలురు దేవాంశజనితులు. జాత్యాదిభేదములు వ్యవహారోపయుక్తములు. ప్రపంచమొకటియైనను మానవులు తమవ్యవహారమునకు దానిని దేశములుగ విభజించి వేఱువేఱు నామములిడినమాత్రాన ప్రపంచమొకటియగాని వేఱుకాదు. అటులనే జాతిభేదములు. కావున దైవభక్తులగు తురకలను దూషించిన దోషమునకుఁబోవలదు. ఇఁక నున్నది రక్షించుట నీపనికాని నూతనరాజ్యస్థాపనము చేయుటనది నీపనికాదు. అది దైవముపై నాధారపడినది. ఆస్తికుఁడయి రాజనిష్ఠగలవానికి ప్రతిఫలము తప్పక సిద్ధించును. ఇంతకంటె నీకు బోధింపఁదగినది హెచ్చులేదు. ఇదిగో ఫలమంత్రాక్షతలు గొమ్ము. (అనుచు ఫలమంత్రాక్షతలిచ్చును) శ్రీ విరూపాక్షుని కృపచే నీకుఁ ద్వరలో సత్సాంగత్యము దొరుకుటయగాక స్వామిభక్తి కుదురును. స్వామిసన్నిధియందుంచిన ఖడ్గమునందికొని రాజభక్తి నెఱపుము ప్రఖ్యాతి నిగనుము? ఇదియ నాయాశీర్వాదము. పోయి వచ్చెదను. (మాధవమునీయుఁడు నమస్కరించును. యోగి నిష్క్రమించును.)

మాధవమునీయుఁడు:— ఈ బ్రాహ్మణునియుపదేశవాక్యము దీర్ఘాలోచనాయతఫలమని నాకుఁ దోఁచెడు. కావున నవశ్యానుసరణీయంబు. వాల్మీకిచే నతివిచిత్రముగ వర్ణింపఁబడిన పంపాసరోవరమునకుఁబోయి యచటి చిత్రవిచిత్రములం గాంచి పంపావతికి నమస్కరించి నాపురికిఁ బ్రయాణమయ్యెదను. కరుణచే బ్రాహ్మణుఁ డిచ్చిన యాశీర్వాదపూర్వక

ఫలమంత్రాక్షతలను నా వస్త్రమునఁ గట్టికొనియెదను. (అనుచు ఫలమంత్రాక్షతలు వస్త్రములోఁ గట్టికొని తన సేవకునిఁ జూచి) ఓరీ! భద్రా! నీవు శైఘ్ర్యమ్మె కాఁబోల పురమునకుఁబోయి యచట మనసేనలో నిరూపించి విడిపించుకొని కిష్కింధసమీపమునను తుంగభద్రానదీతీరమున నుండుమనియెదవు. నేను పంపాపతినిదర్శించి యచ్చటికి వచ్చి చేరెదను.

భద్రుఁడు:— చిత్తము.

(నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

ఆది పంపాపతి క్షేత్రము.

మాధవమునీయుఁడు:—(స్వగత) ఆహా! ఈ పంపాసరోవరతీరతరువాటి సౌందర్యంబు, నందన, వన, మందిరంబును నవహసించుచుఁ, గనువారి మానసమందిరంబును హర్షపూరితముగ నొనర్చుచు! ఈ యరణ్యంబు వర్ణింపనారము? పరిపూరిత నానాఫలతరునికరశోభితంబు. బంధుర శకకుసుమందమలదివ్యామోదంబు. మధురమాకంద వృక్షములు, సౌందర్యసమేతంబు ఆనందానందకందళిత హృదయాంబుజంబుగ నరసంపన్నంబు, మందారమాకంద మకరందరసపూరితంబు. ఆనందము త్రిలోకవందిత త్రిపుష్పానందంబగునట్లు వనంబిదయని తోఁపఁజేయుచున్నది.

సీ. కమనీయకల్హారకలహంసకలితంబు
   వినువారలకు సారవిశ్రుతంబు
అంచమాకురు విందమందారమహితంబు
   సుందరమాకంద సుమచితంబు
కంకేళికేతకీకదళీకలితంబు
   కాంతకాంతలకును కాంచనంబు
మధుసుధారసపూర మధురాంబు సారంబు
   నారికేళాదికనగయుతంబు

గీ. మందమారుత కంపితమానితంబు
కుందకుట్మల బృందోపసుందరంబు
నందనంబున కంటెనానందదంబు
నందమగు సౌరః యౌవన మందిరంబు.

ఆహా! ఈ పంపాసరోవరతీర సౌందర్యంబు రామావతారంబున నెంతటి హృదయాహ్లాదకముగనుండెనో అట్లుకాదేని రామాయణమునందు వాల్మీకిమహర్షి యంతగ వర్ణించును

శారిక్షుద్రాది మార్గాయాసంబుఁదీర్చికొని, భూరి ఫలపాపతిన్ దర్శించెద. [అనుచు వనశ్రీ చూచుచుండుచున్న వంకాసరోవరములోనికిఁ దిగి నీరుఁద్రావి వచ్చి] ఆహా. ఆహా. ఈ సరోవర వారిపూరంబెంత రుచికరంబుగనున్నది?

గీ. సారనిస్సారకా సారవారిపూర
మధురిమముఁ జూడ మధురస మధుర మెంతే;
మధురమధు వర్కమాధవీ మధుర మెంత
త్రిదశవరులకు నాహార మిదియ కదరా.

ఈ నిర్మలోదకపానంబున నామార్గాయాసంబుఁ దీరెనుగాని యింక దేవతాదర్శనంబుఁ జేసి కొనియెద. [దేవాలయము సమీపించును.] ఏమిది. ఈస్థలమంతయు నిర్జనప్రదేశముగనున్నది. దేవాలయము జూడఁ బాడువడిన రీతిగనగపడెడు. గర్భగుడిముందు చిన్న రాతిమండపము మాత్రమున్నది. దేవాలయములో మిణుకు మిణుకుమనెడి యొకదీపముదప్ప మఱి యేమియును లేదు. ఈ దేవునకు నర్చకులు సైతమున్నారో లేరో తెలియకున్నది. అవియన్ని యునునాకేల? దేవతాదర్శనమొక్కటే ముఖ్యము.

శ్లో. నిత్యానందరసాలయం సురమునిస్వాంతాంబుజాతాశ్రయం
స్వచ్ఛంసద్ద్విజసేవితం కలుషహృత్సద్వాసనావిష్కృతం
శంభుధ్యానసరోవరం వ్రజ మనోహంసావతంసస్థిరం
కింక్షుద్రాశ్రయపల్వలభ్రమణసంజాతశ్రమంప్రాప్స్యసి
ఆనందామృతపూరితాహారపదాంభోజాలవ్యాలోద్యతా
స్థైర్యోపఘ్నము పేత్యభక్తిలతికాశాఖోపశాఖాన్వితా
ఉచ్చైర్మానసకాయమానపటలీ మాక్రమ్యనిష్కల్మషా
నిత్యాభీష్టఫలప్రదాభవతు మేసత్కర్మసంవర్ధితా"

[నమస్కరించి నిలుచును].

[లోనుండి కాలువచప్పుడగును అంతలోనుండి తలుపులుమూయఁబడును. ఈశ్వరునకు నభిషేక మొనర్చినపుడు చమక మంత్రములుచ్చరించిన శబ్దము వినవచ్చును.]

ఇది యేమిచిత్రమో తెలియకున్నది. ఇంతకుమున్ను నేనీశ్వరు నిగర్భగుడిలోఁ బ్రవేశించిన పురుషునెవనిని నచటఁజూడలేదు. ఆగర్భగుడిచిన్నది. వేఱుద్వారము లేదు. ఈమంత్రములుచ్చ రించు పురుషుఁడెచటినుండి వచ్చెనో తెలియదు. ఈ కిష్కింధగుహాలలో ఋషులనేకులున్నారని నేవినియుంటిని. దారిని దనుజులచేతను భూతప్రేతపిశాచములచేతను కారించిన వీరు లున్నవని వినియుంటిని. దారి నడుచువారికి భయంకరస్థలముగనున్నది. నమదోలు ధీమదట్టి భీతికలోఁబడినగలి మోషి? నేనివటనేరాత్రియుండతయుండవలసినను భయము లేదు. ఈ యాత్రయొక్క ...... కారణముగ నాప్రాణాళి కాపాడుకొనును.

ఇచ్చినఫలమంత్రాక్షతలు నావస్త్రములో నుంచుకొంటినికదా. అయ్యో రామా యేమాయెను? నరోవరమునకు వచ్చి వచ్చియుండునా; చూచినఁ గానరాదు. ఆశీర్వాదపూర్వక ముగ ద్విజోత్తముఁ డిచ్చినఫలమంత్రాక్షతలు తలమానికంబుగనుంచికొనక పోఁగొట్టుకొను చుండినట్టియిట్టి పాపాత్ముఁడనునేను. ఇది యేమో నాకమంగళసూచకంబుగనున్నది. ఈశ్వరలోకం బోయి నేనువచ్చినమార్గమంతయును వెదకెద.

[నిష్క్రమించును.]

తృతీయరంగము.

యాచమనీయుఁడు - చాందుఖాన్.

యాచమ:— హా. విధీ. కేవలహతభాగ్యుఁడను నేను. ఆదరపూర్వకముగ నాభూసురుఁడు శుభావహ ఫలమంత్రాక్షతలు నాభద్రమునకై సన్మానించి యిచ్చెను. మంగళసూచకమైనట్టి ఫలమును నాదురదృష్టమున బోగొట్టుకొంటిని. ఎంతవెదకినను గానరాదు. దుర్వాసుం డింద్రుని భద్రమునకై యిచ్చిన దివ్యప్రసూనమును నింద్రుఁడహంకరించి తనమదహస్తికుంభ స్థలమున నుంచెను. ఆగజము కుసుమమును నేలఁబడవైచి కాలితోఁద్రొక్కి ధూళిలోఁ గలి పెను. తత్కారణంబున నాగ్రహమూర్తియగు దుర్వాసుని శాపోపహతుఁడయి సురపతి తనయైశ్వర్యమంతయును గోలుపోయెను. అటులనే బ్రాహ్మణోత్తముఁ డిచ్చిన ఫలమును నేననాదరబుద్ధిని గోలుపోయితిని. నాకిదియు మంగళసూచకము. ఏమిసేయుదు.

(లోనుండి హా హా కాళీజాలను. కాళీజాలను. అను రోదనధ్వని వినఁబడును.)

(చెవులొగ్గివిని) ఇదియేమి? నాసేనయొక్క రోదనధ్వనిగనున్నది. ఎంతటియాపద మూడెనో తెలియకున్నది. నామనమేమో కళవళపడుచున్నది. పోయిచూచెద. (ముందరికిఁ బోయి నటించి యంగహీనులయిపడియున్న సేననుజూచి దుఃఖించుచు.)

అకటకటా! ఫలమంత్రాక్షతలు నష్టమయినందులకు ఫలమిపుడే యశుభకరముగ ఫలించెను. నేనిపుడేమిసేయుదు? ఇచట హతులైపడినవారిలోఁ గొందఱు తునకలున్నవారు. దీనింబట్టి చూడ మహాప్పుదీయులకును హైందవులకును నిచట ఘోరసంగ్రామంబు జరిగినరీతిగఁ దోఁచెడు. ఆతురకసేనానాయకుఁడెవ్వఁడో వాఁడిప్పుడు నాకెదురుపడినచో వానిని నాదారుణకృపాణధారచే శిరముఁ దఱిగి వానియాతప్తరుధిరంబే పావనతుంగభద్రా జలమునఁ గలపకయుందునా? నేఁ లేనితఱి నిట్టిముప్పువాటిల్లెను (దుఃఖించుచుండును.)

(చాందుఖాన్ ప్రవేశించి నాయకునిఁజూచి)

చాందుఖాన్:— ఓరీ! యాచమనీయుఁడా! నాయాలోచన నిష్ఫలమాయెనని తలఁచకుము ఇంతకు మున్నే సిద్ధపఱచియుండిన రాదల నీ సైన్యసేనాపతికిఁ గానరాకుండ లేదు. అయి ననుజింతలేదు. ఇదిగో నాఖడ్గమునకు నీప్రాణము బలిగానిమ్ము. నిన్నుఁజంపుటచే నాజీవాపురము పాడుపడగారు సుప్రసన్నులగుదురు.

(అనుచరుఁ గత్తిరా త్రిప్పును. యాచమనాయఁడు తప్పించికొని యొకప్రక్కకుఁ బోయి ఖడ్గము నుర్విపై నిడుచు చాందుఖాన్ నిరాయుధుఁడై నిల్చుచున్నాఁడు.)

యాచమ:— ఓరీ! శూరాగ్రణీ! నీవు నిరాయుధుఁడవుగ నున్నవాఁడవు. ఆయుధరహితుఁడైనవానిని హతముఁ జేయుట హైందవ శూరులకు ధర్మము గాదు. ఆదిపూరుషయుం దార వృత్తియును గాదు. నిశ్శస్త్రుఁడవగు నిన్ను సంహరించుటకు నా యంతరాత్మ నొప్పకున్నది. తలయు నేని నిచటఁ బడియుండు నీ సేనానాయకుని యాయుధమునిచ్చెద. దానిఁ గొని నాతో రణమొనర్పుము.

ఉ. ఉత్తమజన్మమంది నిఖిలోత్తమ రాజ్యపదంబుఁ జెంది స
ద్వృత్తమయుద్ధ ధర్మములనుగ్గుగఁ ద్రావినయాచమేంద్రు నా
కత్తినె యాజిఁ జేయుచు నిరాయుధుఁడై నిలుచున్న వైరినిఁ
గుత్తుకఁ గోయ? యుద్ధవిధి కోవిదు లౌనని జానిమెత్తురే.

చాందుఖాన్:— ఓరీ! శూరాగ్రవర్యా! నీ యౌదార్యమును గొనియాడుటకు యోగ్యత నాకు లేదు. నీవు నన్నుఁ బాపి పైగంబరుని శిష్యుఁడనగు నేను వణఁగిపోవలెను. ఆ మహానుభావుని ఖ్యాతికిఁ గళంకముఁ దేఁజాలను? నీనుండి యొకవురుఁగొనిన తరవారము నేనీశరముఁ బట్టఁ జాలను. నీవు సేనాయుధ సంగరంబున నోడితిని గాని దేహసామర్థ్యంబ నోడను. కావున మనమిరువురు మల్లయుద్ధమొనర్చి మన శారీరబలతారతమ్యములు తెలియుదము. ఇది నీకు సమ్మతమయ్యెనేని సిద్ధుఁడవుకమ్ము. కాదేని నీ నెలవందినేఁబోయెదను. ఇఁక మున్ను నీపై సేనాయుధము ప్రయోగింపను?

యాచమ:— శూరవర్యా! నీ సిద్ధాంతమునకు నే మెచ్చితి. మల్లయుద్ధమునకు నేను సిద్ధుఁడగనున్నవాఁడను. మల్లయుద్ధమునకీ సంకోచస్థలము పనికిరాదు. ఈప్రక్కన నేవిశాలస్థలమున్నది. అచటకున మిష్టానుసారము ద్వంద్వయుద్ధంబు సలుపనగును.

చాందు:— మంచిది [అనుచు యాచమనాయఁడును చాందుఖానును ప్రక్కకు వెళ్ళి మల్లయుద్ధము సలుపుదురు. చాందుఖాను క్రిందఁబడును. నాయకుఁడు వానిని లేపి రంగము లోనికిఁ జేయిపట్టికొని పిలిచికొని వచ్చును.]

చాందు:— వీరాగ్రణియగు మిత్రమా! నీవు ధన్యుఁడవు. ధన్యుఁడవు. నినుఁబోలు శూరవరులు విజయనగర రాజ్యమున నింకనునుండు కారణంబున నే యారాజ్య తరుమూలములగు నూడలు పెకలింపఁ జాలకయున్నవారు. ఇప్పుడి నేఁబడి యుండుటగ వారికి దుస్సాధ్యమైనది. నినుఁబోలు సాహససహిత సత్త్వశాలురు సహస్రావధిగ భుజమునకు భుజము జోడించి చాలుగ రణరంగమున నిలుచుటచే విజయనగర యశోదుందుభిగంభీరధ్వనిదశదిశలు వ్యాపించెననుటయాశ్చర్యమేమి? నీవు జయశాలివయినను నా విషయమునంతటి వినయమున నడచికొనుచుండిన హైందవవీరుల సుప్రఖ్యాత మాకారమునఁ గొనినా మైదిన దినకీర్తిఁ దోఁచెదు. నిను బోలునుదారాంతఃకరణుగల వీరునకు నా బలత్కారమున సాధ

యొనర్చినది నాకత్యవసరకార్యము. నీ మండిపోందు కూతలు గెల్చుకొనబడి నిలచిన యీ నా దేహము నీ కతదంతినయందే సదా కాలము మందును సాద్యమ లేకేల? నా పేరు చాందుఖాన్. ఇప్పటినుండి యాచమనాయకునకు సహాయుఁడవై యీ నా జన్మము వ్యర్థము గాను గాతే. నాకు సెలవిచ్చిన బోయి వచ్చెదను.

యాచమ:— శూరాగ్రణీ! పోయిరమ్ము.

[చాందు నిష్క్రమణము]

దైవానుగ్రహమున నిపుడొదవిన జయలాభమునకు నా చిత్తమించుక హర్షించినను నావ్యాకులమునకు కారణ మాహాత్మ్యమంతయు నుఁగలఁచి విషాదబీజము చట నాటుచున్నది. ఫలమంత్రాక్షతలనష్ట విచారము నా మానస విషాదమును హెచ్చింపఁ జేయుచున్నది. ఆ పంపాసరోవర దేవాలయ రహస్య మెద్దియో తెలియవలెనను కుతూహలము నాకినుమడించుచున్నది. అదిభూతలీలయో ఋషుల మహిమయో నే నెఱుఁగవలెను. నష్టమైన నా ఫలమంత్రాక్షతలమూట సాధింపవలెను. నేనిపుడిందుండి చేయఁదగిన దేమియున్నది? ఆ పంపాసరోవర తీరమునకే పోయెదను.

[నిష్క్రమణము].

చతుర్థరంగము.

ఆదిపంపాపతి క్షేత్రము.

యాచమనాయఁడు - పంచమజాత్యర్చకుఁడు - భటులు నలువురు.

పూజారి:— (యాచమనాయకుని జూచి దండము పెట్టి) ఎవరు సామీ మీరు. దయ్యాలాడు నప్పుడు వచ్చుచున్నారు.

యాచ:— ఓరీ! మాది మారదేశము. స్వామిని దర్శించుటకు వచ్చినాము.

పూజారి:— ఈ వేళప్పుడు మాసామి దరుసనం కాదు. తలుపులు మూసికొనివచ్చినాను. ఇచట యీ వేళప్పుడు బూతాలు పారాడుతావు సామీ మానిసి యేదూ యిటుండఁడే?

యాచ:— ఓరీ! నీవే నా స్వామికి నర్చకుఁడవు?

పూజా:— అవునయ్యా! నే నేను. నే కాకపోతే బాపనోడు యేడు కైస్యమూని యిస్తోటికి వస్తాడు? వారి పనియంతయు వూరిలోనే.

యాచ:— ఓరీ! అసాదీ! ఈ స్వామికి నీ వభిషేక మొనర్చి పూజింతువా?

పూజారి:— అయ్యా! పూజ నా తాతగారి కాలముననే నిలిచినది. ఇప్పుడు దివము పెట్టితె సాలును దేవుఁడు మొక్క పెట్టుతాడు.

యాచ:— అటులయిన లింగమునకు నభిషేకము లేదా?

పూజారి:— నే సేయడము లేదు.

పూజా:—రాత్రిదినమున బూతమో బుసియో చేసినట్లున్నది?

యాచ:—భూతముగాని బుద్ధిగాని యిచ్చటనుండివత్తురో పిలిచ జలియునా?

పూజారి:—నాకేమి తెలుసును సామీ; ఆ యుగపదు కినుకిందుల్లో బూతాలు బుసులు దయ్యాలు పిసా
సాలు వున్నావని నానాయన్న చెప్పచుండెను?

యాచ:—ఓరీ! దేవాలయము నకు ద్వారము లెన్నియున్నవి?

పూజ:—ఒకటేనయా! ఇప్పుడే నేనీగమేసి దిగించివచ్చినాను?

యాచ:—ఆసాదీ! ఇదిగో యీ పటమా తీసికొని నీవుపొమ్ము. నేనీరాత్రి యిచ్చటయుండి చూచెదు
న్నాను.

పూజా:—(కంటికినో త్తికొని దండము పెట్టి) వద్దుసామీ; వద్దబాబ్బా వద్దు. ఇచటనిలువవద్దు. మీవంటి
దరుఖపబులు బూతాలకిలైతే యెటుల?

యాచము:—ఓరీ! అభయము నీకు వలదు.

పూజారి:—పొద్దెకనినుండాతురో లేదో యని భీతవుతుంది.

యాచకు:—ఆసాదీ! ఆ భీతినీకు వలదు పొమ్ము.

(ఆసాది దండముంచి వెళ్లిపోవును.)

హా. హా. అదివంపునకు నాసాదివాడే యచ్చకుండుట. ఉండును. సర్వాంతర్యామియగు
శర్వునకు జాతిభేదముండునా? ఎన్నివత్సరములుగనో యభిషేకము లేదంట. నాల్గ కాలము
జటాజూటమున జాహ్నవిని నుంచికొనినవానికి నభిషేకమొకటి కావలయునా? దీపారాధన
నైనను హెచ్చుగ లేదంట! సర్వజ్యోతికి జేయుదీప మేల? భూతపతి యీ మాహేశ్వరుడు
కావున భూతములిచట విహరించు చుంటు సహజమే.

(లోనుండి ఘంటానాదము వినబడును.)

(లోనుండి ఘంటానాదము వినబడుచున్నది.) ఏవరువాయింతుచుందురు? దేవాలయ ద్వార
ములు బంధింపబడినవి. ఈ దిక్కునుండి యెవరునుపోరు. దేవాలయములోనికి బోవ వేఱు
మార్గము లేదు. ఇది యేమో యచ్చరువుగనున్నది. ఇదిగో యీ ద్వారములో నొకరంధ్ర
మున్నది. దీనిగుండ లోనజరుగు చిత్రములనుజూచెద. (రంధ్రద్వారముగుండ లోనికి
జూచును.) హా. హా. ఎంతటిమహనీయుడో యితడు. వృద్ధబ్రాహ్మణుని గ నగపడు
చున్నాడు. పలితశిరోజములనుజూచి వయో వృద్ధుడనవలసినదిగ నున్నవాడు కాని దేహ
సౌష్ఠవమునుజూచిన ముప్పదియేండ్ల ప్రాయముగలవాడుగ నున్నవాడు. ఈతనిముఖ
వర్చస్సనుజూడ నెవ్వడో దివ్యపురుషుడని నాకుదోచెను. ఏమీ విశాలవక్షస్థలము. ఏమీ
యాజానుబాహులు. ఈ పురుషోత్తముని సందర్శింపనైతి నేని నాజన్మమొక జన్మమగునా?
ఎటులనైన దర్శింపవలెను? ఆ పురుషుని సాంబశివార్చన కానిమ్ము.

సీ. వేదరక్షాయత్తామేదినీరథకలి
తోరుచంద్రాదిత్యచారువక్ర
శామీకరాచలచాప, తేజోరూప,
పద్మాక్షరోపరభో పరమపురుష
త్రిపురదైత్యాంతకా, త్రిదశాలిపాలకా,
త్రిణయనా, త్రిభువనావన సునూన
జరఠసరీసృపచారుహారోజ్వల
దక్షాధ్వరధ్వంస దక్షకర్త

గీ. అంబికాక్షి చకోర శశాంకరూప
శంబరాంతక, భస్మాంగ; చంద్రజూట
అంబరవ్యాప్తకేశ మదారినాశ
శ్రితజనావన, పార్వతీపతి నమోస్తు.

ఏమియిది? ఈ మంజుస్వరమొక మంజులవాణిదిగ నగుపడెను. శ్రుతిపుటంబులందు సుధా
మృతము వర్షింపజేయుచున్నది. ఆకాంతయెవతెయో యీ రంధ్రమునజూచెద. (ద్వా
రసమీపమునకుబోయి తొంగిచూచును.) హా. హా. ఈ యింతినిఖిలకజాతసౌందర్యంబుగ
నా డెందంబమందానంద వారధిలో ముసింగెను.

చం. నెలంత మొగంబు తీరు నెలనిర్మము మీఱును జిన్ని నవ్వులో
వెలవెలం బొఱంజేయు వెలివెన్నెల చాలును గల్కి గుబ్బలో
వెలంగనుపై డిగిన్నెలని వెల్తిగమాటును చెన్కు నిగ్గులో
తెలిజిగిందేఱు సానలని దేముకు రమ్యనిగేలి సేసెడున్.

ఈ నాతి సౌందర్యాతిశయంబు వర్ణింప విధాతకైన వశమగునే? ఈ నీలాలకవేణి కైశి
రులు నీలపుసరులుగ నిరులపొగరడంచును. ఈ కాలాహివేణికీల్జడ కాలోరగరూపమున
గటీతటిసికతాతలంబున గునియుచుండును. ఈ బాలనిటలతలము బాలశశాంకుని ధిక్కరించు
చుండును. ఈకనుమన్యకనుబోములు తనువిధనువుల నిరాకరించును. ఈచెలి కనుంగవ నీ
శ్రీకారహితము గు నీనులవఱకు వ్యాపించి వెలిదామరల ధాళధళ్యమును దగ్గంగ జేయు;
ఈ మరకటారి, రదనశ్రేణి తారలచాలునుమించి విరినగులకు సదనముగ భాసిల్లెడు. ఈ
ముకురకపోల కపోలతలము రాకాశశికళాసమంబని చెప్పనొప్పున? ఈ చారుయా
రూపసంపన్న యంగసౌష్ఠవమెంతగ గొనియాడినను నది తక్కువయని నేనెన్నెద. ఈ
భువనమోహన రూపవిభవ, యీ సౌకుమార్య నవలావణ్యనిధి యీ భావభవుని యువతి
యెవతెయో తెలియవలెను? ఇచట నేమేమిజరుగునో చూచెద. వినియెద.
[ఋషి శివధ్యానమునుండి లేచి తూముటనున్న కుముదినిజూచి]

కొంతవఱకు కాపాడికొనుము. నిన్నటి దినంబున పరోపకారమునకై దొరకిన ఫలమంత్రాక్షతలమూట భద్రముగ నుంచికొనుము. అదినీకుఁ గళ్యాణదాయకంబగు నని తెలియుము.

చారు:— హా. హా. నా యానందంబు మితిమీరెను. నా ఫలమంత్రాక్షతలమూట యీ చెలువ కేలందిన దఁట. నా మనమిప్పుడుగదా నెమ్మదిఁ జెందెను. ఆ ఋషి యీ చెలువను బిడ్డయని సంబోధించెను. ఆ బ్రాహ్మణోత్తముపుత్త్రి యీ వారిజనేత్రయైయుండునా? అటులయిన నా మనంబునకింత యనురాగ మేల కలుగును? రాగరసాతిరేకమున దానియందే లీనమయ్యె నేల? ఐనను తల్లులని భావించు నాచిత్తవృత్తి యీ మత్తకాశినియందు వార్త్తయేల? అది యేమో వారోకసంబంధముండియుండెను. మున్ను కణ్వమహర్షి యాశ్రమమున విధివశమున శకుంతలచేరి యా మునివరుని యొద్దనుండెనో, యట్టులనే యీ ఋషివరుని నివసించుచున్నదేమో తెలియకుండెఁ గదా. ఆ శకుంతలనుఁ జూచి దుష్యంతుని మనోభావంబెటు పరిణమించెనో యటులనే నా మనోభావంబును బరిణమించుచున్నది. ఇట్టిసందియంబొదవిన పుడివమిట్టము తెలియకయుంట సమంజసముకాదు. ఎటులయినను నిజము తెలిసికొనలేను.

[ద్వారములోనుండి తొంగిచూచి యెవరును లేనిదికని.]

హా. హా. యీచెలువమున్న దేఁ గనులారఁ గనిన వారెవరుఁ నిచటలేరే? ఎచటనుండి పోయియుండుదురు? ఇది యేమో మాయగనున్నది. నా చిత్తభ్రమయేమో కాదు. ఆ చంద్రవదన హస్తాలంకార పుష్పహారమిదె చంద్రశేఖరుని కంఠహారమై మెఱయుచున్నది. దీనిని తొలఁగఁజేసి యుంచెద. మఱియొకదినము నేనిచట నేనిలచి యీ రహస్యోదంతంబు సాంతంబుగఁ దెలిసికొనియెద.

[నలుగురు భటులువచ్చి నాయకునిఁజూచి నమస్కరింతురు.] భటులారా! ఇంతటిపాటుతో పాటిగ వచ్చుకారణంబేమి?

భటుఁడొకఁడు:— స్వామీ! మహరాజుగారి ముద్రాయుతలేఖ తమకుఁ ద్వరలోనందింప సెలవిచ్చిరి.

[లేఖిత్తురు]

చారు:— [లేఖనది కంటికిసోఁకించి విప్పిచదివి కొని] హా. హా. నా మానసమిప్పుడు డోలాయమానమయి చలించుచున్నది. ఏమిసేయఁదును? ఆ యకళంకవతిపై నాకుఁ గలిగిన మోహపాశంబు సంకిలరూపంబున నా పాదములు బంధించెను. స్వామియాజ్ఞమీఱవలదని నా మనోవృత్తియొత్తి బోధించుచున్నది.

సీ. ఇటనిల్వ నెంతునో పటుతరంబగు ప్రభు
నాజ్ఞమీఱినవాఁడ నగుదుఁగాదె
అటుపోవ నెంతునో కుటిలాలకశిరోజ
పాశశృంఖలబంధపదములమ్యె
ఏటుసేయనగునని యీతలనాలో చింప

పటుసంశయావేశ బాధితుఁడగు నాకు
తోఁచదేమియు నేమిపాపమిదియొ
గీ. మానసంబేల డోలాయమానమగును
ముందుకేఁగిన పోవు, మఱలుము, ముప్పుమిరించి
మరలమందుకేఁగిన బోవ్వు, మఱల, దీని
మర్మమేమియొ! యీస్థలమహిమయొకో తెలియదు.

మారి మోహపాశపరుఁడగుటకంటెను స్వామియాజ్ఞాబద్ధుఁడగుట శ్రేయస్కరము కావున నే నిప్పుడే చంద్రగిరికిఁ బ్రయాణమై రాజుగారిని దర్శించెద.

[నిష్క్రమణము.]

పంచమరంగము.

పర్వతప్రదేశవనము.

చంపా - బ్రాహ్మణఋషి - చాందుఖాన్ - తురకసేన.

చంపా:— [స్వగ] వైనమాయమరుమాసంబు. నిష్కృతస్పృహలంభగుని పర్వతప్రదేశపాదపపత్రి నవపల్లవకుసుమఫలోత్సాహంబుఁ బ్రాప్తించె. నవయౌవనప్రాయయుగు తరుణికిఁ దాతుణ్యమునకనువగు వరుఁడు దొరకినఁ గదా నామోదంబుగనుండును. సుఖదుఃఖంబులు శకటగతచక్రములవలెఁ దిరుగుచుండునుగదా? “కలిమి లేములు కావడికుండలు” లోకోక్తిచే యీయంశము విశదంబగుచున్నది. ఈమలయానిలాందోళితతరుశాఖలనర్తనలు కనులవిందొనర్చుచున్నవి.

కం. మలయగిరి మలయజంబుల
కలియకభాగ్యతను గనినగంధవహుండే
తేఁ మందలికొమ్మలను
ఖుల్లుకుఁ నర్తనలు గఱపుగురువుగనయ్యెన్.

కాననంబననిటులనుండవలదా? పక్షిపుష్పఫలాలినవపల్లవశోభితంబు. కుసుమలతావృతంబు సురుచిరరసాన్వితఫలాభిరామంబు. శుకపిక శారికానికరమాధురీనాదంబు.

కం. ఈచిగురుటాకులఁగుఁగద
నా చిలుకకోయిలలవిందు నంజూడఁగుఁగదా
నాచిలుకలకీఫలములు
నీ చిలుకుంగోలవానినిగ్గికొనియెదకా.

ఇట్టి నిర్జన ప్రదేశములందు నేనొంటరిగ నంచరించుట యుక్తము గాదు. శివార్చనకునాకు వలయు పత్రి బిల్వదళములు పొన్నపూలు దొరకనవి. ఈవనమునందుమెట్టదిగియా గాని నా కార్యమును జింతించెదాదెను.

కం. ఎలమావి చిగురులనుగొని
కలకంఠములాము దేరి కలకంఠములన్
జెలరేగి యాలపించుచుఁ
జెలులమన్మోహనములను జెఱచును నిచటన్.

నా తండ్రి నాపస్థ గాచియుండును. ఈవనవల్లిసౌభాగ్యంబు గాంచుచు వేళమ్మిది
చనిని. పోదమినను.

(చాందుఖానుడును భటులును ప్రవేశింతురు)

చాందుఖాన్:— (అడ్డముగవచ్చి) బాలికా! పోవలదు నిలునిలు. నీకొఱకుగాదు మాదేంతగ నిద్రాహారములు వదలివెట్టి గుట్టలనక తిరుగుచు వేసటయుంటిమి. దైవానుగ్రహమున నేఁడు మాక్రమ దీరెను. రమ్ము పోవుదము.

చంప:— నాయనా! ఎచటికి?

చాందు:— బిడ్డా! బిలాస్పురమునకు.

చంప:— అచట నాకేవరున్నవారు?

చాందు:— సర్వులను నేలు పాదుషాగారు.

చంప:— వారితో నాకేమిపని?

చాందు:— పిచ్చిదానా! అటులడిగెదవా? సౌందర్యవతులగు యువతులతో యౌవనాఢ్యులగు ధనికులకు నేమిపనియుండును?

ఉ. ఇంతిరో! యేమిమాటలివి? యేమని యుత్తరమే నొసంగుదున్
గాంతరో! సర్వమున్ననుచుఁ గానవిరీతినటించు వారికే
నెంతటి వాఁడఁ దెల్పఁగను హెచ్చుగ ప్రౌఢవు నీవెఱుంగవే
కంతుని మర్మధర్మములు? కామిని నోటవచింపఁ బోలునే?

చంప:— అట్టి కుత్సితజనులకు బోవుదానను నేఁగాను.

చాందు:— నీ సమ్మతి నెవరుకోరుదురు?

చంప:— ఇది బలవంతమా?

చాందు:— నిజము. బలాత్కారమేను?

చంప:— మగువల బలాత్కరించుట తగవగునా?

చాందు:— ఆ న్యాయ సూక్ష్మము విచారించుటకు సేవకుల దిగాదు.

...:— ఇది పాపకార్యము గాదా?

ఉ. మానవవర్య! నీవిటు లమానుష కృత్యము లాచరింపఁగా
బూనుట ధర్మమే? యఖిలభూతల మేలెడు పాదుషా యిటుల్
హీనుల భంగి మానినుల యిల్వడిఁ బొందుట పుణ్యకర్మమే
కానున యిట్టిచేతలకు మానస మొప్పదు నిన్ను వేఁడెదన్.

చంప:— ఇది శూరవరుని ధర్మమా?

చాంద:— శూరునిధర్మము కాదుగాని సేవకునిధర్మమనుట నిశ్చయము.

చంప:— స్వ॥ [దూరమునకు వచ్చి] కృష్ణాపచయమునకని నా కృపాణము మఱచివచ్చితిని. ఏమి సేయుదును. [చింత నభినయించుచు] శూరవరా! అబలనని నన్నింతగఁ జాలకనఁజూడకు.

చాందు:— ముగ్ధయానా! ఇట్టిమాటలచేఁ బ్రయోజనమ్ము లేదు. లాలనవచనమ్ములు నీకు రుచింపకేని బలాత్కారమే మిగిలినపని.

కం. లాలనయుతవాగ్జాలము
హాలాహలలీల నీకు నగునె యురుచి హా!

చంప:— హాలపా! కాలానలమున్
గ్రోలుట మేలగునె వలదు కుమతంబులికన్.

శూరవరా! నాదులఁ బట్టుట తీరుగాదు.

చంప:— కం. మేలా! యీ హాలాయము
కూళా! యింపగునె కాలకూటము మ్రింగన్.

చాందు:— బాలా! యీవచనములిఁక
జాలును నిన్నుఁబట్టి యిపుడె చనియెదఁ బరికిన్.

చంప:— శూరవరా! అబలలను బలవంతులు బట్టినచోఁ బలువంతల పాలగుదురు. దూరమాలోచింపుము.

చాందు:— నేనాలోచించితిని. బలవంతము దప్ప నాకు వేఱుమార్గము తోఁపదు.

చంప:— వీరాగ్రణీ! నీవు నన్ను బలాత్కరించి పట్టినచోఁ నీకుఁ దక్కునది ప్రాణము లేని నా శరీరము.

చాందు:— శరీరమో! శవమో! పాదుషాగారికిఁ జూపుట నాపని.

చంప:— అదియా నీ నిర్ధారణము?

చాందు:— నిజము. అదియేను!

చంప:— ధీరవరా! నీకు యుద్ధధర్మములు తెలియునా?

చాందు:— సైనికుని శిష్యుఁడగు నాకు, యుద్ధధర్మములు తెలియవా?

చంప:— మీదుము నేను శస్త్రపాణినిగదా?

చాందు:— ఔను.

చంప:— పరపురుషునితో స్త్రీయుమల్లయుద్ధమునలుపుట న్యాయవిరుద్ధముగదా?

చాందు:— న్యాయవిరుద్ధమే.

చంప:— అట్లయిన, శూరాగ్రణీ! న్యాయయుద్ధమే కానిమ్ము. నాకొక కృపాణమునిమ్ము. నేనోడినచో నన్ను బట్టికొనిపొమ్ము.

చాందు:— (స్వగ). ఔరా! ఈ స్త్రీసాహసము. నాతో కత్తియుద్ధము సలుపునట. ఆవినోదమిందుకనుభవించెద. (అమెకొకకృపాణమిచ్చును.)

చంప:— పురుషాధమా! రణమొనర్పుదము.

చం. అతిబలసంగతిన్ బలము నాజినిఁ గెల్చినరీతిఁ జూచితే
యతివలఁ గెల్వఁ? జాలు దురహంకృతి; యోపురుషాధమా! యిఁక
మతిఁగని మాన్యత న్మనుమ, మానినుల న్మరియాదఁ జూడుమా
సతు లిల మానభంగమును జావని యెన్నుదు రంచునమ్ముమా.

(బ్రాహ్మణుని ప్రవేశము.)

సీ. నాముద్దుతనయ తా నేమాయెనో యేల,
రాదాయెనో యెంత రాత్రియయ్యె
కాంతారమున దారిఁ గానక చిక్కెనో
జాలెక్కు తటిజ్యోతి నేలఁబడెనో
వ్యాఘ్రభల్లూకాదివన్యంబులకు భక్ష్య
మయ్యెనో యహిదష్టమయ్యెనొక్కొ
కాముకవంచనాక్రాంతమైచిక్కెనో
కారణం బిదియని కానరాదు,

గీ. వృద్ధుఁడగు నేను మార్గము వెదుకలేను
కానకెటుపోదు నాచిన్నదానివార్త
యెటుల తెలియును, దైవమా! యెవరుదిక్కు
భారమాయెను మనసీశరీరమునను.

చాందుఖాన్:— (మైరోదనమువిని బ్రాహ్మణునిసమీపించి) బ్రాహ్మణా! ఎవరివాఁడవు. ఏమి నివాసకుడవు. ఏల యేడ్చెదవు?

బ్రాహ్మ:— అయ్యా! నేనొకపేదవాఁడనే; కొండగుహలో నివసించెదను. నాకూఁతురు చాల రాత్రి యయినను యింటికిరాదాయెను. కావున వెదకెదను.

చాందుఖాన్:— ఆ బిడ్డయేనా నీకూఁతురు?

చంప:— ఏమయ్యా? దూరముండుము! నేనీశూరవరునితోఁ గృపాణయుద్ధమొనరించి బ్రదికియుంటిని వినుఁ దెలిద.

చాందు:— ఔరా! ఈ స్త్రీ సాహసపరాక్రమములు (బ్రాహ్మణునిఁజూచి) బ్రాహ్మణోత్తమా! ఈ యువతి నీకు కూఁతురా? నిజము పలుకుము.

బ్రాహ్మ:— అయ్యా! ఆ చిన్నది నా సాకుడుబిడ్డ.

చాందు:— ఆ పిల్ల తండ్రి పేరేమి?

బ్రాహ్మ:— నరసింగనాయకుఁడు.

చాందు:— ఇప్పుడు మా దేశ్రక్కొండక మాకును హిందువులకును జరిగిన యుద్ధములోఁ జనిపోయిన హిందూ సేనాని నరసింగరాయఁడుగదా నరసింగనాయకుఁడు.

బ్రాహ్మ:— నిజము. అతఁడేను. అతఁడే కాంచననగరాధీశుఁడు.

చాందు:— ఈ పడుచు మీవద్దనెటు చేరెను?

బ్రాహ్మ:— శూరవరా! ఈ వనితతండ్రి యుద్ధమునకుఁ బోవునపుడు తనబిడ్డను నావద్దవిడచి బ్రాహ్మణోత్తమా! నేను తురకలతో యుద్ధమొనర్పఁ బోయెదను, నా బిడ్డను నీ సరసనవదలెదను. నీ బిడ్డగ రక్షించుచుండుము. యుద్ధమునుండి ప్రాణమునవచ్చితినేని నా బిడ్డను నేను బిలిచికొనిపోయెదను. కాదేని యీ యువతిని ప్రతాపనగరమును వేంకటగిరికి గొనిపోయి యచ్చటనుండు యాచమనాయకునకునిచ్చి వివాహమొనర్పుము. చిన్నతనమునుండి వారిరువు రన్యోన్యప్రేమబంధమునఁ జిక్కినారని వ్రాసిచ్చిపోయెను. ఆ పిల్లరక్షణకై నేనూ వాలిద్దరితముచేరి గుహలో వసించుచున్నాను? ఇది నిజమగువార్త.

చాందు:— (కృపాణము దూరముపారవైచి చంపనుజూచి)

కం. దురితములొనర్చితిని, యో
తరుణీమణి! నీకు నేను దయ మదిఁగని, సో
దరుఁ డనిన న్నెన్నుమ, నీ
వరుఁడు సుహృద్వరుఁడు నాకు వరమతి! వినుమా.

వనితామణీ! నీవు నాకుఁ జెల్లెలవు. నీవు ప్రేమించిన యాచమనాయఁడు నా ప్రాణదాత. రెండుతూర్లు నా ప్రాణమును రక్షించినవాఁడు. అతఁడిప్పుడు వారముక్రిందట నే యీ ప్రదేశము వదలి తనపురికిఁ బోయెను. చెల్లెలా! తెలియక నీకు నేనొనరించిన తప్పు క్షమింపుము.

చంప:— అన్నా! క్షమించుటకును దండించుటకును నే నెంతటిదానను. చిన్నతనమునుండియు నేను హతభాగ్యను.

చాందు:— చెల్లెలా! చింతిల్లకు. (బ్రాహ్మణునిఁజూచి) బ్రాహ్మణోత్తమా! బ్రాహ్మణోత్తమా! ఈ వనితామణిని నీవిఁకఁ గాపాడవలెను. ఈ దేశమునంతయును బాదుషాసేన నిండియున్న...

యువతిం బట్టితేవలయునని పాదుషాగారి దిట్టమగువాజ్ఞ. కావున నీవిక నిచటనిలచిన నపాయంబగును. నీవు త్వరలో వేంకటగిరిం జేరి యీ నారీమణిని యాచమనాయని వశ మొనర్పుము. పెనుగొండ దాటువఱకును మావారు నిన్నెవరును బాధింపకుండ నా నచ్చిన బంటులను గొందఱను నీ వెంటఁబంపెద. (చంపనిం జూచి) చెల్లీ! పోయిరమ్ము. నే నింతకుమున్న నీకొసఁగిన కృపాణమ్ము నీ మానరక్షణమునకై నీవే యుంచికొనుము. దైవానుగ్రహముండిన, శీఘ్రకాలములోనే నీ పునర్దర్శనంబగును. చెల్లీ! సెలవిచ్చెదఁ బోయివచ్చెద.

చంప:—అన్నా! ఆపత్కాలమున నీవు నాకొనర్చిన యుపకృతి నేమనినంతవఱకును నే మఱవను. అన్నా! క్షేమముగఁ బోయిరమ్ము. (చాందఖాఁ నిష్క్రమించును.)
[బ్రాహ్మణునిం జూచి] నాయనా! మువ్వురప్పెను? ఈశ్వరుఁ డెపుడు నన్ననుగ్రహించెను? పోవుదమురమ్మా.

బ్రాహ్మ:—బిడ్డా! సర్వకార్యములకును దైవమే శరణము. పౌరుషము వ్యర్థము.

శ్లో॥ నేతా యస్య బృహస్పతిః ప్రహరణం వజ్రం, సురాస్సైనికాః
స్వర్గో దుర్గ మనుగ్రహః ఖలు హరే రైరావణో వారణః॥
ఇత్యాశ్చర్యబలాన్వితోऽపి బలభిద్భగ్నః పరైస్సంగరే
తద్వ్యక్తం నను దైవ మేవ శరణం, ధిగ్ధిగ్వృథా పౌరుషం

[నిష్క్రమణము.]

*

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము

ద్వితీయాంకము - ప్రథమరంగము.

చంద్రగిరిరాజాస్థానము - వృద్ధవెంకటరాజు - ఏచమనాయఁడు - జగదేకరాయఁడు ఓబళనాయక - తిమ్మానాయక - మకరనాయక మొదలగు సేనానాయకు లనేకులు కూర్చునియుందురు. రాజకుమారుఁడు చిక్కరాయఁడు 14 యేండ్ల బాలుఁడొకదిక్కునను రాజుగారియన్నకుమారుఁడు శ్రీరంగరాయఁడొకదిక్కునను గూర్చుని యుందురు వెంకటరాజు సేవకుల మెడపైఁ జేతులిడుకొని మెల్లమెల్లగ నడచివచ్చి మంచముపై గూర్చుండును ఆస్థానములోని వారందఱును లేచినిలుచుండి తలవంచి యుందురు.

వృ॥ వెంకటరాజు:— (అందఱిని గూర్చుండుడని హస్తముచే సంజ్ఞ యొనర్చి యించుక సమాలోచనాపరుఁడయి పిదపఁ గన్నులు తెఱచి యందఱిని జూచి) ప్రతాపవంతులగు ప్రియమిత్రులారా! విజయనగరరాజుల సింహాసన మిపుడు మనమీఁద నుండి జాఱిపోవ మానందుఁడనైతిని. మా పూర్వజులలో నేనీసింహాసనస్థిరత్వమునకై హితవంతులై, రణరంగమున హతులయి వీరస్వర్గము నందిరి. ఈపవిత్రసింహాసనమనునది, మా మాపూర్వికుల కీర్తిని నిదర్శింపఁ జేయు జయచిహ్నమని భావింపుఁడు. ఈజగతియందుఁ గీర్తి తప్ప మఱి యెద్దియు స్థిరము కాదనునది మీ రెఱింగిన విషయమేను? మీపూర్వజులవలెనే మీరును సింహాసనమర్యాదను గాపాడి కీర్తిశాలురగుదురని దైవమును గుఱించి నే ప్రార్థించెదను ఈసింహాసనము స్థిరపఱచుటకుఁ బూర్వులు ప్రయత్నించియుందురు. అయితే మా సర్వంశపారంపర్యతను గాపాడు భారము మీపైనున్నది. దైవానుగ్రహమునుండియును, మీకృపాశయమునుండియును నేనిన్నిదినములు రాజ్యమేలి వృద్ధుఁడనైతిని. ఇఁక రెండుమూఁడు దినములలో నీశరీరము చాలింతును. మరణమందుదునేయని నేనావగింజయంతైనను భయపడను. రాజ్యభోగ మెటువదలిపోవుదునను నాలోలేశమాత్రము నాయందు లేదు. ప్రియమిత్రులారా! జనులను, సమస్తబాధలనుండియు ముక్తులను జేసి, యైహికముల భోగానుభవమునకును హేతమందుటకును, ఆత్మను, దేహము ధనము మొదలగు వానిని వదలించు మరణభూషకసన్మిత్రునకు మనమేల భయపడవలెను! స్వాంతపౌరుషమునుండి స్వర్గాద్యధికతరభోగములందు యోగ్యతయాత్మకునుండునట్లు

కుమారులు? నాకంటె నధిక యోగ్యతగల సత్పాత్ర యుత్తమంబు; నేనిసింహాసన మును చేతినుండి జారనువదలను. అయితే నేని సింహాసన వారసత్వము వదలికొనక ముఖ్యముగాని [illegible] రింక నద్వంశజారుండయి యోగ్యత ముఖ్య సింహాసన వారసత్వ యుమగల పురుషుడు (ఇంచుక నిజానించి నలుదిక్కులఁ జూచి) ఇదిగో నా యున్న కొమారుఁడు చిక్కరాయఁడున్న వాఁడు అతఁడే నా పిద పనీపట్టమునకు బాధ్యుఁడు. ఈ సిద్ధాంతవిషయమున మీరేయాటంకములను గల్పింపకుఁడి. సద్వం శపారంపర్య ముద్ధరించ మీరెల్లరు బద్ధులయినచో నేను సమాధానమునఁ బ్రాణములు వదలెదను.

(యాచమనాయఁడు మొదలగు నాయకులు శేకరు మఱికొందఱటుల నే కూర్చునియుందురు.)

గోపాచ:— మహాప్రభూ! తమవచనముశిరసావహించుటకు దలమానికముగ రక్షింపఁదగు నాయకులవా స్త్ర కృపాణములు సిద్ధపడియుండును.

ఉ. బాలుఁడు గేలఁ బూనుమగవాఁ డెవఁ డేనియు మీరుట నే, మహా
పాలక నీకుమారు [illegible] ధమటంచని హృత్పదంబునన్
దాలిచి సత్యవారము సదా శివమంత్రము రీతి గానిఁక
శ్రీలలనామనోహరుని చేరెను యోగమునన్ సుఖింపుమా.

వృద్ధరాజు:— యాచమనాయకా! [illegible] మిందు గొందఱికి సమాధానముండదు. అయినను నా వచనము [illegible] ఫలము కాఁగ నేమరల్పఁజాలను (సమీపమునఁ గూర్చున్న తనయున్న కొమారుఁడగు చిక్కరాయనిఁ జూచి) నాయనా! నా పిదప సదాశివరాయనికిఁ జేరిన యీ సింహాసనము రక్షించు నీవు బాధ్యుఁడవు. ఇదిగో స్వీకరింపు నీ ముద్దుటుంగరము. ఆ ధర్మమార్గమీ సింహాసనము ఎడతెగనీకుమున నీ ప్రజలను రక్షింపుము.

రంగరాయఁడు:— (కన్నీరు గార్చుచు.)

గీ. వలదుచిన్నాయనా నాకు వలదు రాజ్య
పదవి సౌఖ్యము నందు నాపనల హెచ్చు
నీదుపదసేవయే మోక్షపదవి నాకు
బదిలముగనుండు ధృతి ఁ నీపదముల్నందు,

చిన్నాయనా! దొరతనము నాకు వలదు. ఈ యుంగరము నే నెవరికైన నియ్యను. (అనుచు రాజు పాదములంబడి నమస్కరించును.)

వృద్ధరాజు:— శ్రీరంగరాయా! నా మాటవిని యీ యుంగరమును చేకొనుము.

రంగరాయఁడు:— చిన్నాయనా! అన్యాయముగ లభించిన రాజపదవి నిరాకరించుట మార్గ్య మేను [illegible] నే నెరిమార్గము నవలంబించెదను [illegible] రాజ్యభారమును వహించి

రాజ్యభారమును వహించ మఱియొకరికైన నర్హులైయుందురు. ఇదియ నా ప్రార్థన. నాకు వద్దు నాకు సర్వథా వలదు. రాజకుటుంబమున రాజభక్తిగల సేవకుఁడగుట నేనా శించెదను. రాజగుట చూచి సంతసముగ నుండుట గాని దానియుపభోగమున సుఖము లేదు. ఇదిగో నమస్కరించెదను. క్షమింపుడి. నా వేఁడికోలు వినుఁడి.

వృద్ధరాజు:— (ఆగ్రహ మభినయించుచు) రాజకుమారా! మన సద్వంశపరంపరయందుఁ బట్టమున నీవే బాధ్యుఁడగు కారణమున నాయాజ్ఞానుసారముగ నీవు రాజచిహ్నములు ధరింపక తప్పదు నీవు నిరాకరించితి వేని సుఖముగ నా ప్రాణములు నన్ను వదలిపోవవు. నా ప్రాణములివు చింతాబ్ధిఁబడి మునిఁగిపోవును. మనసద్వంశ స్వాతంత్ర్యము వృద్ధినందనేరదు. కావున నీవు రాజవయి [illegible] సన్మానించి సద్గతి నందింపుము. నా యాజ్ఞ నిరాకరించుటచే సుఖము గాని దుఃఖము గా నీవు సంకుసేయుము. కర్ణాటక విజయనగర రాజుల ధర్మము గాదు. ఈ నాయకు రాయలవారివంశమును గాపాడ బద్ధులయినారు. (యాచమనాయకునిఁ జూచి) యాచమ నాయకా! నా యానతి ననుసరించుటకు యీ రాజకుమారుని ప్రోత్సాహింపుము. రాయ లవారి వంశమును రక్షింపుము.

యాచమ:— (శ్రీరంగరాయనిఁ జూచి) రంగరాయలవారూ! ఈ సేవకుని మాటలు నిరాకరింపక దయతోఁ గాపాడుఁడి. మీ తండ్రి తాతగారును సదాశివరాయల వంశమువారును సేవకులగు నాయకులకు నెల్లఁ బూజ్యులు. మన రాజుగారు మహోత్కృష్టులయి యీ పదవి మీకు నప్పగించుచున్నవారు. మీ రిట్టుల నుదాసీనభావమును వహించి దొరతనము వదలుట రాజాజ్ఞను విశ్వాసమును భంగముగాదా? స్వామి ద్రోహులనఁ [illegible] దప్పక ముందేమి చేయఁగలరా? ఈ కూడిన నాయకులు విజయనగర రాజవంశమును రక్షించుటయందుఁ దమ ప్రాణములర్పించుటకు సిద్ధులయియుండఁ దాము రాజాజ్ఞను పాలింపక ద్రోహులఁ జేయుదురా? విలంబము సేయక తాము నిశ్చయముగ రాజముద్రను స్వీకరింపుఁడు [అనుచు రంగరాయని ముందఱికిఁ బిలుచుకొనిపోవ వృద్ధరాజు తన ముద్దుటుంగరము రంగరాయని హస్తమునందిడును. చిక్కరాయఁడు దానిని వేలఁ దాల్చెను. గద్గదకంఠుఁడై రాజునకు నమస్కరించి యుంగరమును తన వేలిలో నుంచును. కొందఱు [illegible] చుచుఁ గరతాళధ్వనులు సల్పుదురు. జగ్గరాయఁడు తిమ్మానాయక మకరినాయక [illegible] మొగము మాడ్చుకొనుచు చెప్పుదురు.]

వృద్ధరాజు:— యాచమనాయకా! ఈ రాజ్యము రక్షించు భారము నీయది.

యాచమ:— మహాప్రభూ! ఆచింత మీకు వలదు.

గీ. ఆడకేటికి సామ్రాజ్యసింహాసనంబు
గౌరవంబును గాపాడు గారవమున

నిందయుంపగ సంశయమంద నేల
స్వామినిష్ఠయె మామంత్ర జపము గాదె.

(యవనిక పడును.)

ద్వితీయ రంగము.

వీధి.

కరణం మహాదేవప్ప - రెడ్డి లింగన్నగవుడు.

కరణం:— లింగనగౌడా! మొన్నటిదినము దర్బారులోని వినోదము.

రెడ్డి:— అవునయ్యా! బహుతమాషగానుండెను. రాజాగారు తమస్వహస్తముతో పట్టంబుగట్టక వలదని మొండికెత్తినప్పుడు ధనయన్న కోమాష్టుడగు చిక్కరాయనిచే పట్టంబుగట్టిరి. ఏల ఇదియేమో విపరీతంబుగనున్నది.

కరణం:— విపరీతమే సరి. కారణమతిరహస్యము.

రెడ్డి:— అదియేమిరహస్యము? నాకును దెలుపవయా. నేనెవరికిని జెప్పను.

కరణం:— ఈ రహస్యము నీవే చెప్ప నేల. ఈ పురిలో బ్రతియొకనికిని దెలియును.

రెడ్డి:— రాత్రింబగళ్లు కట్టికి చెప్పవేయక ఘల్లుఘల్లని తిరుగాడు నాకును నాతలార్లకును దెలియని గ్రామరహస్యము స్త్రీలకెట్లు తెలుసునయ్యా.

కరణం:— అదియే కదా చిత్రము. ప్రతిగృహమునందునుగల రహస్యము లాడువారికి దెలిసినట్లు మగవారికేమి తెలియును? రహస్యసర్వజ్ఞత్వము స్త్రీలకుండును. ఈ రహస్యము పదునాలుగేండ్లక్రిందట నేనా భార్యవలన నేను వింటిని. నీవును నీ భార్యనడిగి తెలిసికొనుము.

రెడ్డి:— నీవే తెలుపవయ్యా! నాభార్యనడుగనేల? ఇటీవల కొన్ని దినములుగ నాభార్యకును నాకును మాటలు లేవు.

కరణం:— అవునులే ఆ రహస్యమున్ను నాభార్యవలన నేను వింటిని.

రెడ్డి:— ఏమి వింటివయ్యా! నాభార్యను నేను తన్నినది వింటివా యేమి?

కరణం:— అందుల కారణమునైతేను విన్నాను?

రెడ్డి:— అట్లయినా! అది పరపురుషుతో వాసికాలు వేయుచుండినది కన్నులజూచి దాని దవడనైచితిని.

కరణం:— ఆశ్చర్యమేమి? కయ్యములగునా జరుగును. ఆమాట లిప్పుడేల? పోవుదమురమ్ము.

రెడ్డి:— అవునయ్యా కరణం నీవు సద్దియిప్పుడే మూర్ఖుడవైనావే. ఏమాటలతో బ్రారంభించి యేమాటలకు దించితివి? రాజుగారి రహస్యమేమయ్యా; దానిని దెలుపుము.

కరణం:— ఇది పెద్దకాలమయ్యా. ఇక ముందింతకంటెను పెద్దకాలముపట్టును. "రాజాయున్న స్త్రీ" "రాజకార్యములో ని" యనుచు నుడువులే కాలము వచ్చెను. మనకేల రాజులరహస్యములు.

రెడ్డి:— అటుకాదయ్యా ఇప్పటినేనడుగుచుంటిని. నేనెవరికిని జెప్పను. చెప్పవయ్యా!

కరణం:— అంతగ బలవంతముచేయుచున్నావు కాబట్టి జెప్పెదను వినుము. ఆగరావుగారి చెల్లెలు బాయమ్మగారు కదా మనరాజుగారి ప్రేమాస్పదయగు రాణీగారు?

రెడ్డి:— అవును. నిజము.

కరణం:— ఆరాణిగారు బహుదినములు పుత్త్రులు లేకయుండిరికదా పుత్రులకై నానావిధ కష్టవ్రతములు సలుప్రచుండిరికదా?

రెడ్డి:— నిజము.

కరణం:— మన కేశవశాస్త్రిలవారిభార్య భాయమ్మ బాయమ్మగారివద్ద నుండుచుండెకదా?

రెడ్డి:— ఓ హౌనౌ! ఆమె! పిల్లలపట్టి. ఎప్పుడును గడపలోనే యుంటున్నది.

కరణం:— మనబాయమ్మగారు రాణులు ధనమిచ్చి ఆమెను వేకటియుండినపోటింబడి నటించి యామె కనినతోడనే యా పిల్లవానిని దెప్పించుకొని యా పిల్లవానిని తా మొగనినామని ప్రకటించిరి.

రెడ్డి:— ఏమి ఏమి! ఇదియా సమాచారము. మనరాజుగారికి నీ సమాచారము దెలియదా?

కరణం:— మనరాజుగారేమి సామాన్యులా. సిటీలో జావడా పట్టువారు. వారికి దెలియకయుండునా?

రెడ్డి:— అటులయిన దానిని వెలిపెయక రాజుగారన్ని దినంబులేల యూరకయుండిరయ్యా?

కరణం.— రాజుగారికి బాయమ్మరాణిగారిపై ప్రీతియధికముగనుండినందున వారిమనసు నొప్పింపరాదని మిన్నకయుండిరి.

రెడ్డి:— అవునయ్యా! ఉండును కాదేని "సర్వేశసారంపర్యము సర్వాంశపారంపర్యము" అనిపలు మారునుడువుచుండలేదు. అయ్యా! కరణం; మనజగరాములవారు తమమనమునకు బట్టము లభింపలేదని యేమేమికలహములు పెంచుదురోకదా?

కరణం:— కలహములు పెంచకుండువారా వారు? ఈ దిక్కున కూరలగు యాచమనాయడుగారు మిన్నకయుందురా?

రెడ్డి:— ఇదియసత్యముగాక గారణమాయెను. మనకేలయాజోలి. రమ్ము పోవుదము.

[నిష్క్రమణము]

తృతీయ రంగము.

శిబిరము.

యాచమనాయడు - బ్రాహ్మణుడు - కుముదిని - [illegible]

ఉ. అంగన జూచు కాంక్ష మనమందు జనింపగ నేనువచ్చితిన్
దొంగగ శ్రీచిరాజనకు దొంచరయేమి యొనర్చినా, ఖలుం

దొంగవు రాజ్యభారానికి నాకరణాలుగదనేమిలేమి! బ్రో
వంగలతోడుదొక్కడును బట్టనుండును జాడలేదతెలో.

ఆవిరుపాక్షపతి దేవాలయమున చేరగనులాగంతసిన యామునిగనముజాడు కాంతమనముస మహాంగ నాస్వామిమిక్కిలిక్కడేని వాడిగనొనర్చి చంద్రుగివచలివచ్చితిని. వాడునమేమో కళ వశమునుదున్నది. అభిలుడు జగరాయుడను తనమనమువిడక్కరాయుని బట్టమునకు గూర్చుండబెట్టను. రాజానకుగేసుదలుచకచితిను. పాపభీరుడయినట్టి నిజ పరశస్వభావుడయినట్టియు రాజు వైకులకుటిలములు వెలిపుచిచాలని నివారించుమనంతటిసతుర్థుడు కాడు. కావున నిట్టికాల మునందుంగరించవదలుట శ్రేయస్కరముగాదు. అదటికిదోవలెను. (ఆలోచించి).

ఉ. ముద్దియగోము మోమువసమునుంచెను మోహావు సీవధిగ్గథా
సిద్ధునరాదు. కన్నులనునిక్కముగా మటీవచ్చెనేవియోక్త
ముద్దియదూపు స్వప్నమున ముంగిటనిచ్చినలాగుడోం చెదు
ముద్దుగిరకేల యాసుదతిజాడకంగూడక నిల్వనే భువిక.

ఆసుందరాంగి సౌందర్యంబు నాకంటికింగట్టినట్టయు నాదుసమునమంటి జంచలత్వమునుజెందు చున్నయది. ఈమానసచాంచల్య దోషమునుండి నేనవుడు ప్రమదు పశ్చాత్తాపమునకుగురియగు చున్నాను. విరూపాక్షదేవాలయమునందా బ్రాహ్మణుడు నాపైని జేదోషమారోపించెను. డోలాయమానంబయినది నామానసంబిప్పుడు (ఆలోచించుచుండును.)

(భటుడొకండు ప్రవేశించి)

భటుడు:—మహాప్రభూ! ఒకవృద్ధబ్రాహ్మణుడును నొకవనితయు ద్వారంబున వచ్చిగాచి యున్నారు

యాచమ:— భటా! త్వరలో వారిని లోనికిఁబంపుము.

(బ్రాహ్మణుడును చంచలయును వత్తురు).

[బ్రాహ్మణునకు యాచమనాయుడు నమస్కరించుచు].

ఉ. భూతదయాసుశీలనుత భూరితపోధన, దీనబాంధవా
యాశతమైమదీయ సుకృతాయతపుణ్యఫలంబుఁబండె, మీ
పూతపదాము రాగవరభూషితమద్గృహమయ్యెఁగావునన్
నీతివిశారదా! ద్విజవరా! యభివాదనమాచరించెదన్.

బ్రాహ్మ:— కం. యాచమనాయక; ధర్మము
గాచుమధీరత్వమూనిగాంచుమయుక్తముగా
యాచకకోటికివిధిగా
దీవెనుడవగుచుమనుమదీక్షాయువుగాన్.

బ్రాహ్మ:— (కీలకుస్త్రీగొవ్వంది) విద్యా! వంశా! యిటురమ్ము. ఈ పీఠముపైఁ గూర్చుండుము. (నాయకునితో) యాచమనాయకా! తనవ్యథగనుము. ఇదివిపస్త్రు. దీనిఁబక్షీ కరించి నన్ను ముక్తునిఁ జేయుము.

(యాచమనాయుడా యువతిని జూచి యాలోచన నభినయించును)

బ్రాహ్మ:— శిఖామణీ! నన్ను సంశయ గ్రస్తునిఁజేసినొప్పింపకు. ఈకాంతకాంచనగిరి యధిపతిగనుండిన నరసింగనాయకుని కూఁతురు. ఈమె, నిజముగు పేరు మోహిని. నరసింగనాయకుఁడు తురకలతో విజయనగర ప్రాంతమునబోరునపుడీ తరుణిని రక్షింప నావశపఱచెను. తానువాగుఁడయ్యేనేని నీదిస్నదాని రక్షించి వివాహస్తగతను జేయుమని నాచేవాగ్దానమందెను. అధిపుఁడు పోరున హతుడయ్యెను. అచిన్నదాసరక్షణమునకునై కొండగుహలలోఁ జేరి నచటికెవరును రానటుల చిత్రవిచిత్రములగు భూతలీలలు సలుపుచుంటిమి. ఈరీతియూరు సంవత్సరములు జరిగెను. ఇప్పుడుకొన్నిదినంబుల క్రిందట చాందుఖానుయను తురకసేనాని యారణ్యంబున నీ తరుణినింజూచి బీజాపూరు పాదుషాసరసకుఁగొని పోవయత్నించుచుండ, నాకస్మికముగ నేఁగని యాతనినిఁ బతిమాలుచుఁ బ్రస్తావవశమున నీపేరెత్తితిని. నీనామాక్షరములకసికి ముహూ మంత్రబీజాక్షరములుగఁ బరిణమిల్లెను. వెంటనే యాచెలువను దనచెల్లెలుగ గౌరవించి తన రక్షోభటులనిచ్చి యిచ్చటికిఁబంపెను.

యాచమ:— హా హా. మైత్రియన నిటులుండవలదా? వీజాతివాఁడునుగాని మిత్రుఁడు మిత్రుఁడేగదా?

బ్రాహ్మ:— ధీరాగ్రణీ! నిజము. అన్యజాతికిఁ జేరినవాఁడైనతఁడు గొప్పవాఁడు. నీకసువ్యాధ్యారుఁడగనుండఁ దగినవాఁడు. నీవంశజులు సామాన్యులుగారు. గోబ్రాహ్మణపరిపాలనమునకునై యనంతసాహసము లొనర్చినవారు. నీవోయీసవ్వంశాబ్ధిచంద్ర ప్రాయుఁడవు. ఈమోహినినైతము సామాన్యస్త్రీకాదు. సత్కులప్రసూత. సద్గుణస్వభావ. సత్సంగసుశిక్షిత. అసమానసౌందర్యసహిత. ఇట్టితారుణ్యహితయగు వనితపాణిగ్రహణమునకు నీవేదగినవాఁడవు. కావున నీతరుణినిఁ బరిణయమాడి సర్వసుఖములను శాశ్వతకీర్తియు నందుము.

యాచమ:— బ్రాహ్మణోత్తములారా! మహామహిములగు శమదమములు లోలు పాముల నుద్ధరించుటకు నహోరాత్రములు యత్నించుచుండఁ దమయాపతిని జవదాటనెవరు సమర్థులగుదురు? అనేకశతవత్సరంబులుతపంబొనర్చినను, మోహినిలభించుటదుర్లభము. పెద్దలయనుగ్రహముచే, దుస్సాధ్యకార్యములు సుసాధ్యములగుననిసిద్ధాంతమిప్పుడు ప్రత్యక్షానుభవమునకు వచ్చెను. అనంతజన్మములెత్తి తపమాచరించి యుండినను తమరొనరించినయుపకృతిఫలముండజాలదు. ఈ తరుణి, తురకలకుఁజిక్కకతద్దేశత్యాగమొనర్చెననిరి, నేఁబరిణయ మేకఁబరిత్యజించియుంటిని. అవిరుపాక్షపతి దేవాలయమునఁ దమసముక్షమందున్న మోహినినిజూచి నామానసము చంచలతవహించెను. నేనవుడు దేశమునకు పావనచరణదర్శనమొనర్చి యుండినచో వృద్ధులగుతమకింతటి ప్రయాణప్రయాసమునకుఁ గారణముండకపోవును.
[illegible]

పుణ్యశీలయగు మీ యాశీర్వాద బలమున నాపదల నెల్ల దాటి యభీష్టములను బడయుదునని మేము ప్రార్థించెదము.

ప్రొవ్వ:— వీరాగ్రణీ! నేనిప్పుడు ప్రతాపదుర్గమునకు రానవసరములేదు. నీకేమి భయములేదు. ఈదినము నుండి మూఁడవదినమున నీమునప్పుస్థలిగనుండినచో మోహినికి బెండ్లియగును. రాజవరిశ్రమునీయుండి రక్షింపఁబడవలసినదియున్నది. ఇప్పటి రాజునకును నశ్వరతరివారమునకును దీయుమంగళకరమగపడదు. మోహినీసహితుఁడవై నీవును మోహఁప్పసంకటము లనుభవింపవలసివచ్చును. విపద్దశ్యమ్మును పదనమురీతిగ నెట్టిబట్టిదములెనసంకటములువచ్చినను ధైర్యమువదలకు. తుదకు కీర్తిశాలివగుదువు.

శ్లో. రత్నైర్మహార్హైస్తుతుషుర్న దేవా। నభేజిరే భీమవిషేణ భీతిం॥
సుధాం వినా నప్రయయుర్విరామం। ననిశ్చితార్థాద్విరమంతి ధీరాః॥

ఈ భర్తృహరిశ్లోకమును సదాస్మరించుచుండుము నేఁబోయివచ్చెదను.

మోహిని:— నాయనా!

ఉ. జననుఁడుయుద్ధరంగమున స్వర్గముఁ జేరఁగఁ బ్రీతిమీఱునా
జననునిమాడ్కి మీసుతగ సాకితిరిన్నిదినంబు, లిప్పుడీ
ఘనతరమౌవియోగమునఁ గ్రాలఁగఁ ద్రోయుచు వెళ్లుమీకు, మీ
తనయ మహానుమోద కుముదంబును నర్పణఁజేసి మ్రొక్కెడున్.

మూఁడేండ్లనన్నుఁ దమబిడ్డగ రక్షించితిరి. జ్ఞానముఁ గలిగింప శిక్షించితిరి. వియోగము నేనిప్పుడెటులోర్తును? మీరొనరించిన యుపకృతికినూఱు సేనే మొనర్పుటకును శక్తిహీనురాల యున్నాను. ఈకుముదపుష్పముదప్ప మఱియొద్దియును లేదు దానిని మీకు నా శుద్ధాంతఃకరణంబున భక్తిపూర్వకముగ నర్పించెదను. స్వీకరింపుఁడు. (అనుచుఁ గుముదపుష్పము నిచ్చి నమస్కరించి కన్నీరుఁ గార్చును.)

ప్రొవ్వ:— బిడ్డా! కన్నీరుఁగార్చనవేల? వలదు ఊరడిల్లుము. నీ నిర్మలాంతఃకరణంబునకును భక్తివిశ్వాసములకును నేను ప్రసన్నుఁడనైతిని. నామానసప్రసన్నతను నీవు భక్తిచే సమర్పించిన కుముదపుష్పంబు గారణమయ్యెను గావున నిన్ను నే నింతటినుండి కుముదినియని పిలుతును. కుముదినీకాంతునివలె మనోహరాకారుఁడగు నాయకుని సతికిఁ గుముదినియను పేరు సార్థకమగును. తల్లీ! రోహిణి చంద్రుని ననుసరించురీతిగ నీవు సదాకాలము నీపతి ననుసరించి యుండుము. నీ పతిపూనిన కఠినతమమగు కార్యములకు ధురంధరసహాయ్యకారిణి నీవన కీర్తిగాంచెదవు. ఇదియె నా పూర్ణాశీర్వాదము. బిడ్డా! ఘోరసంకటము లెప్పుడయిన నీకొదవినప్పుడు నన్ను స్మరింపుము. (యాచమనాయకుంజూచి) వీరాగ్రణీ! అలనాఁడు నాతమ్ముఁడు విరూపాక్షదేవాలయమున నొసఁగిన యాశీర్వాదపూర్వక ఫలహారాక్షతుల మూటను నీవు పంపానరోవర తీరతరుశాఖకుఁ దగిల్చియుంటివి. ఆమూట నీ తరుణీమణి కుముదిని నా ధ్యానలీలచేఁ గైకొనెను. ఇదిగో యా మూట స్వీకరింపుము. నేఁ బోయివచ్చెదను.

యాచమ:— (కుముదినిఁజూచి) సుందరీ! కాంచనపాలికముపై వీరశిరోమణులను నిగ్రహించి సేనవలెనున్నానీయింటికివచ్చి నీతోనాడుచుంటివి. అపుడు నీవు బాలవు. కాలముగతించెను. కాలవిపర్యయంబు తటస్థించెను. మనయిద్దరికిని బ్రాయము ప్రాప్తించెను. కూరుఁడన్న పుగఘుఁడను నా కాలికాదరయ్యెను. ప్రీదయను చానచేగియయ్యెను. మనకు వీరుదప్ప ముత్తరీమలేరైరి. గురువులవారి యాజ్ఞచొప్పున నింకఁ బదిదినములవఱకు మనకు దాంపత్యమైత్రి కలుగనేరదు. మనయింటికి మనమే పెద్దలము. ఈదిన మిద్దట నేయుండి రేపటిదినము ప్రతాపదుర్గమునకుఁ బోవుదము.

కుముదిని:— పురుషవర్యా! నీ సేవకురాలను నేను. నీ యానతిరీతినుండెదను.

యాచమ:— వనితారత్నమా! నీవు నాకు స్నేహితురాలవుగాని సేవకురాలవుగావు. రమ్ము. శిబిరము లోనికిఁ బోవుదము ప్రొద్దెక్కినది.

(నిష్క్రమణము.)

చతుర్థరంగము.

చంద్రగిరి యాస్థానము.

రాజు చిక్కరాయఁడు - సరసరాజు (మంత్రి) - మకరనాయక - జగరావు
వీరనరసింగ - అరుణాచలం - నాయకుల నేతలు - భటులు.

(శ్రీరంగరాయఁడు సింహాసనముపైఁ గూర్చుండి.)

ప్రియమిత్రులారా! అస్వస్థమూలకముగు దొరతనము నాకువలదని నేను చనిపోయిన వెంకటరాజుగారిని మీ సముఖమునందు ప్రార్థించితిని. వారాగ్రహపడి నాశిరముపై రాజ్యభారము బలవంతముగ మోపిరి. మీ రందఱును రాజ్యము స్వీకరింపుడని నాకు బోధించిరి. కావుననిప్పుడు రహస్యముగ జరుగు రాజద్రోహకార్యముల నెల్లనణఁచి రాజద్రోహుల శాసించుభారము మీపైనున్నది. మా పక్షమూనిన, నాయకుల నేతలు జగరాయని తంత్రములకు లోఁబడి యతనికి సహాయపడుచున్నవారని వినుచున్నాను. రాజధానికివచ్చి పోవువారిని శోధించి శాసించుచుండుట రాజునకు నైతికి యనుమానములేదు. చంద్రగిరి రాజ్యభారము ప్రస్తుతము నాపైనున్నది. ఇట్టి యరాజకస్థితి తటస్థించినపుడు ముఖ్యమంత్రులయిన యీ సరసరాజుగారును సేనాపతులైన అరుణాచలము గారును దానినణఁచుట కర్తవ్యమగుచుండును. ఇప్పుడు తడవైనను విలంబము చేయక రాజద్రోహులను శాసింపవలెను. ఈ కార్యమునందు సహాయ్యపడనట్టి వారు రాజద్రోహులే. పేరుపంజేరి కర్తవ్యమునది. ఘోరుపమువకుమ క్షాత్రధర్మమునకు హాని. శాస్త్రముల పక్షమూనుటకాదు తమయుద్యమము. స్వతంత్రముగ...

[illegible] శాస్త్రోక్తముగ [illegible] నేఁడు [illegible]
[illegible] తాంబూలమును స్వీకరింపుము.

(రాజావశమవలంబించిన నాయకులెల్లరును తాంబూలమందుకొందురు. నరసరాజును నరుణాచలమును తాంబూలమందుకొనక లేచిపోవకను కూర్చుండియుందురు.)

నరసరాజు:— (లేచినిలిచి) రాజుగారూ! రాజద్రోహవిషయమున నేనును సేనాధిపతి యరుణాచలమును బూటకపురుషులమని తెలియుటసహజమే. ఈ సింహాసనవిషయమున సందడించబలె మాకును నభిమానముకలదనుట విస్పష్టమే. అయితే, ప్రస్తుతప్రసంగము విచిత్రకరముగనున్నది. సింహాసనమునకు నిరువురధికారులుగనున్నవారు. వెంకటరాజుగారి యౌరసపుత్రుఁడొకడు. వెంకటరాజుగారు మరణోన్ముఖులయినప్పుడు వారినుండి రాజచిహ్నములు స్వీకరించినవారు మఱియొకరు. ఈ రీతిగ సింహాసనబాధ్యతకు రెండుశాఖలేర్పడియుండ, మంత్రియేమిసేయును? సేనాధిపతియేమిసేయును? ఈ ద్వివిధశాఖలనుగుఱించి ప్రజలును జనులమానసములు చాంచల్యము వహించుచున్నవి. కావున నీ సింహాసనబాధ్యతయొక్క బలాబలములు నిర్ధారించువఱకును నుభయరాజులనామములును నుచ్చరించినచో బాగుగనుండెను. ఈ తాంబూలగ్రహణాది రాజభక్తికృత్యములకు మార్గము లేదు.

[రాజావశమవలంబించిన కొందఱు నాయకులులేచి]

ఒక నాయకుడు:— ఏమీ! రాజుగారిది ధాంభికకృత్యమా? మఱియొకరూ యీ మాటయాడినచో జిహ్వ ఖండించి తునియలుగఁ జేతుము. [అనుచుఁ గత్తులెత్తుదురు.]

శ్రీరంగరాజు:— నాయకులారా! నెమ్మదిగనుండి. శాంతిమిగులుండి. నరసరాజుగారి ప్రసంభాషణములు సెలవనిచో బాగుగనుండెను. సింహాసనవైపునుండి రాజుమాట నిషేధించుట మహాపరాధమని మంత్రియని పేరందిన నరసరాజుగారికి యెంచవలసినదిగనుండెను. ప్రస్తుతస్థితినిబట్టి యపరాధులను శిక్షించుటకై నేను ప్రయత్నించుటయుత్తమము. కర్తవ్యకార్యంబు ముగిసినది.

[జగరాయ వకీలు మాయన్న ప్రవేశించి రాజుగారికి వందనంబులిడి]

వకీలు:— మహాప్రభూ! నేను జగరాయలగారి న్యాయవాదిని. జగరాయలవారొక జాబు తమకునందింపుమని యిచ్చినారు. ఇదియువారిజాబు.

[వెంకోబరావందికొనును.]

శ్రీరంగరాజు:— వెంకోబరావు! ఆ జాబునువదువుము.

వెంకోబ:— చిత్తము. [జాబునువిప్పి చదువఁ ప్రారంభించును.] మహారాజు గారూ! వెనుకజరిగిన దర్బారులో వెంకటరాజుగారి కడుపునబుట్టిన కొమారుడయిన చిక్కరాయనిఁ బట్టాభిషిక్తుని నేనును తిమ్మానాయక మఱికొందఱు నాయకులును దర్బారునుండి వెడలిపోతిమి. ఆదినమునుండి [illegible] మేము రాజద్రోహకృత్యము [illegible] ఇప్పుడు మేమెన [illegible]

[illegible] తిరస్కరించినాము. [illegible]
శ్రీపాదుచుండిన వెంకటరాజుగారి యౌరసపుత్రుండయిన చిక్కరాయని పట్టాభిషిక్తుని [illegible] వారికి నేకొందరము [illegible] సాహాయ్యమును [illegible] మా యధికారమానమర్యాదలు మాకు స్థిరపడిన, [illegible] వాదనలకు [illegible] అర్పించుచున్నాము. అభయమిచ్చుడు నగరులోఁ బ్రవేశించుటకు [illegible] యుండుము. సేనలుల యాజ్ఞయిచ్చినచోఁ జిక్కరాయలుఁగూడ తమ [illegible] ఒకరు కోటవాకిలిలో సిద్ధులయి గాచియున్నాము.

శ్రీరంగరాజు:— ఇదిక దాసువర్తనము. ఇట్టిదిక్షదారాజ్యద్రోహకారణము. ఇదియొకదా సింహాసనము [illegible] ధర్మము. (వెంకోబరాయునిఁజూచి) వెంకోబరావు! చిక్కరాయలవారిని జగరాయలవారికి [illegible] నగరిలోపలదూలాగునయాజ్ఞాపత్రికనుబంపుము.

వెంకోబరావు:— (చిత్తమనుచు నొక యాజ్ఞాపత్రిక వ్రాసి వారిగారి హస్తాక్షరమున రాజముద్రవేయించి వకీలుచేతికిచ్చును. వకీలువందనమొనర్చి నిష్క్రమించును.)

శ్రీరంగరాజు:— నాయకులారా! జగరాయగారు [illegible] రాజ్యమునకు [illegible] మనమిప్పుడు [illegible] దేలుచున్నది. ఆ బాలుఁడు చిక్కరాయుఁడు నాకేమి [illegible] డు. [illegible] ధన్యులైనయాడ. [illegible] మునుముందు తమగంభాలించెద.

[జగరాయుడు మొదలగు నాయకులును సేనయు ప్రవేశించి రాజునుఁబట్టిబంధింతురు. అన్య[illegible] రాజపక్షమువారు పఱుగిడుదురు.]

జగరా:— (రాజు ముద్దుటుంగరమును గుంజికొని బాలుఁడగు చిక్కరాయని వేలనిడి సింహాసనముపై గూర్చుండఁబెట్టియుంచి) [శ్రీరంగరాయునింజూచి].

ఓరీ! రంగరాయా! నీవు రాజద్రోహివి. కారాగృహనివాసార్హుండవు. ఈ రాజుగారిచరణంబులంబడి [illegible] కొనుము. కావున నీకును నీపుత్రులకును గారాగృహవాసమగుచుగా [illegible]

మ. జగరాయా! వలదిట్టిసేవ [illegible] విశ్వాసంబు నష్టేదే, యీ
పగఁ జూటన్దగు నేర! పాపబుద్ధిరా, [illegible]
జగతిన్ నీవగుకృత్యము [illegible] జద్రోహానేకంబురా
యగు రా రాజ్యవినాశకారణము సత్యంబిద్ది [illegible]

శ్రీరంగరాజు:— జగరాయా! ఇది న్యాయముకాదు. నీమాటలు [illegible]
కారణమైనను దలంపక [illegible]
[illegible]
[illegible]

ఉ. ఇంతటిబుద్ధిహీనుఁడవు, హీనపరాక్రమ! నీవు రాజవే!
యింగిత మెట్టిదన్నను మనాధరణీపతి వేంకటాధిపుం
డింతఱ వెంతయున్న యక, యారసుఁ డుండఁగ, నీకు రాజ్యమున్
భ్రాంతిని జిక్కి యిత్తునె? ప్రాజ్ఞులు పాడి యటంచు నెంతురే
స్వాంతమునందు, ద్రోహి! యది సమ్మతమే? కొనుచుం గ్రహింపఁగన్.

జగ.— ఓరీ! బుద్ధిహీనా! నీవు రాజవా! అయహంకారము నీకెక్కనుగలిగియున్నదియా! మతిభ్రష్టా! నీవు వారసుఁడవు. అవ్యక్తస్థితి చిత్తునై మదిమదితప్పి మరణోన్ముఖుఁడయిన తఱి నా వెంకట రాజు ముద్దరంగనికము నీకిడెనని యంటివా? నీ యబ్బ దించెద. [మకరనాయకుని జూచి] మకరనాయకా! ఈ చాండాలుని సతీసుతసహితముగఁ గొనిపోయి చెఱ నుంపుము. అడ్డపడిన వారిని సద్దుసేయక చంపుము. [నరసరాజును జూచి] నరసరాజుగారూ! నేటినుండి బాలుఁడగు చిక్కరాయఁడే రాజు. యందఱకును వారికి సాహాయ్యపడవలెననియును, నందులకుఁ దప్పినవారు రాజద్రోహులనియును నాజ్ఞాపత్రికలు మాపురులయం గాక చాటింపుఁడు. అవలు మాపురమునై కారణమునకైనఁ జేరనటుల నలుదిక్కులఁ సేననుంపుఁడి.

నరస:— జగ్గరాజులవారూ! ఈమనయుద్యమపాలివృత్యర్వుగ యాచమనాయఁడున్నవాఁడు. వాని విషయము నేమిచెయ్యఁదల్చితిరి?

జగ:— వానినిదమనపరయుక్తి పన్నినాను. వెనుక నుండి తెలిపెదను.

మక:— [రాజును జెఱకుఁ గొనిపోవును.]

శ్రీరంగరాజు.— [కన్నీరుఁ గార్చును.]

సీ. రాజ్యము చింతచేరోజు చుండఁగ నేల!
భోజనంబునకింత భూమిఁ గనఁడె?
ధారణీధవుఁడయి తపియింపఁగా నేల!
దారిద్ర్యుఁడీ ధరఁ దనివి గనఁడె!
క్షితి నేలి శాత్రవ తతికి భీతిల నేల!
నిరుపేద నిర్భీతి నిదుర గనఁడె!
ఇలకు నేలుచుఁ జాలఁ గలిమిఁ గోరఁగ నేల!
యిలను దున్నెడువాఁడు కలిమిఁ గనఁడె!

గీ. దొరతనము నీవు నా సొయుండు దుఃఖతమము
ధరణిపాలుర భోజ్యము దురితతమము
అన్ని తెలిసియు మూర్ఖుఁడనై తిరుపట
రాజుగుటకింత చిక్కులఁ బాపమేలు.

రాణి:— [కన్నీరుఁ గార్చుచు [illegible].]

ముద్దురంగమ్మ:— కం. అమ్మా! యెవరికీ బోయెద
వమ్మా; నాసరస నుండవమ్మా నాతో
బొమ్మసిల నిదురవచ్చెడు
రమ్మా; కన్నీరదేల రాల్చెదవమ్మా.

రాణి:— రంగమ్మా! తథ్యము. నా వెంటరమ్మా [కౌఁగిలించుకొనుచు] [వీరనరసింగరాయని బట్టుకొని [illegible] తెత్తురు.]

వీరనర:— ఓరీ! జగ్గరాయా! నీచాధమా! క్షత్రియవంశపాంసనా! రాజద్రోహీ! ఇంతటి మోసమా? తెలుపక రేగట్టుబట్టలోఁ జేర్చి [illegible] వచ్చెదమనుకొనుచున్నావా? [illegible] యుద్ధమున మగుమన్నట్టి తివియా? ఏది! గిఱ్ఱముగ వాఁడ వేరి మూఁదటికేరమ్ము. నా కేతఁగృపాణి మిచ్చినీనాయకు లేవరో వారొకరొకరుగాని, యందఱుముగూడి కొనిగాని రా నిమ్ము మా చెవ.

కం. ఒక్కొక్కఁడు రాని యందఱు
నొక్కమొయిన్ రాని, వారి నుక్కడఁగింతున్
జిక్కన్ వారికి నిలిచెద
చక్కటి పర్వతము బోలె సాహసయుక్తిన్.

జగరాయ:— భటులారా! వీనిని బిగిగట్టలుగట్టియే కారను ద్రోయుఁడి. త్వరగా పొండి.

వీరనర:— ఛీ! ముసలిముండా! [అనియుమిసి వెళ్లును.]

[నిష్క్రమింతురు]

పంచమరంగము.

యాచమనాయనినగరు.

యాచమనాయఁడు - కుముదిని - అనేకులు నాయకులు - ముద్దురంగానాయక
తిరుమలరాయఁడు - సవార్లు - బ్రాహ్మణులు - పెండ్లిసంరంభము.

(యాచమనాయఁడును కుముదినియును పెండ్లిపీఠములపై గూర్చునియుందురు. బ్రాహ్మణులు సంకల్పము ప్రారంభింతురు.)

బ్రాహ్మణులు:— శుభే - శోభనే ముహూర్తే - ఆద్య బ్రహ్మణః - శ్వేతవరాహకల్పే - వైవస్వత మన్వంతరే - కలియుగే - జంబూద్వీపే, భరతవర్షే - భరతఖండే - దండకారణ్యే

(చంద్రగిరినుండి నలుగురు సవార్లు పరుగిడి వచ్చుట.)

సవారు:— (వారిని జూచి) తిరుమలనాయకా! రాజుగారిని వదలి యిక్కడేల యున్నారు? పరుగిడి వచ్చితిరి? రాజుగారికి క్షేమమేగదా?

తిరుమల:—స్వామీ! రాజద్రోహులుంచినపుడు రాజుగారికి క్షేమమెట్లుగలుగు

యాచమ:—తిరుమలా! రాజుగారిక్షేమమునకు నేమికొఱంతగలిగెను?

తిరుమల:—సర్వమును గొఱంతయేను.

యాచ:—వారిపుడెచట నున్నవారు?

తిరుమల:—చెఱలోన.

యాచ:—ఏమి. ఏమి! చెఱలోనున్నవారా?

తిరుమ:—సరీ సురులతో సైకము.

యాచ:—(నిట్టూర్పువిడుచుచు బ్రాహ్మణులఁజూచి) ద్విజోత్తములారా! పరిణయకార్యంబు త్యాజ్యకాలములోఁ బ్రారంభించితిమి. కల్యాణోత్సవమిపుడు చాలింతము. (తిరుమలునిఁజూచి) తిరుమలా! రాజుగారినిఁ జెఱలో నెవరిడిరి?

తిరుమల:—మఱెవరిడుదురు. ఆ ద్రోహి జగరాయఁడు.

యాచ:—మనవారలందఱు నప్పుడు నిద్రించుచుండిరా?

తిరుమ:—లేదు. లేచియుండిరి.

యాచ:—అట్లైన నాద్రోహిని నెదుర్పఁజాలరైరా?

తిరుమల:—ఈ ఘోరకృత్యమున మనవారసేకులు వానికి సాహాయ్యపడిరి.

యాచ:—మన నరసరాజచట నుండ లేదా?

తిరుమ:—వాఁడును నరుణాచలమును బెట్టినకుంపటియేయిది.

యాచమ:—అదిరెట్టులు?

తిరుమల:—రాజుగారు దర్బారోనగించి రాజనిష్ఠులగువారు తమవద్దనున్న పళ్ళెరములోని తాంబూలమును స్వీకరింపుదని యాజ్ఞయిడిరి. కొందఱు తాంబూలమును స్వీకరించిరి. నరసరాజుగారును అరుణాచలముగారును స్వీకరింపరైరి. ఇరువురు రాజులుగనేర్పడిన కాలమున వారివారికి నిష్టమువచ్చిన రాజుపై రాజనిష్ఠగలవారగుదురని నరసరాజుగారు బదులిడిరి.

యాచమ:—హా, హా. ద్రోహీ! నరసరాజా! వెంకటరాజులవలన మున్నత పదవినందిన నీవా యింతటి ద్రోహివైతివి? దీనికి ధనమేకారణమని నాకుఁదోచెను. మంచిది. తిరుమలా! ఆ నీచుని నగరులోఁ బ్రవేశింపఁజేసినవారెవరు?

తిరుమల:—కానమొకటి. రాజుగారి నిప్పు పట్టమొకటి.

యాచమ:—మోసమెట్లుజరిగెను.

తిరుమ:—ఆ ఖలుఁడు జగరాయఁడు తానును తన పరివారజనులును రాజద్రోహులమునియును రాజుగారి కరుణాపణమును వేడుటకయి వారి చరణసన్నిధికి, నభయదానమిచ్చిన వచ్చెదమనియును జాయిరిరి. రాజుగారు వారినినమ్మి లోనరాను నాజ్ఞయిడిరి. వారు సేనతోవచ్చిరి. రాజు

రాజుగారు పట్టుబడిరి. బాయమ్మగారి పుత్రులు రాజులైరి. మనరాజుగారు కుటుంబసమేతముగఁ జెఱపాలైరి.

యాచమ:—హా. హా. రాజద్రోహమింతగనుందువ? (దుఃఖించుచుండ ముద్దు రంగానాయకుఁడు యాచమనాయనిఁ జంపఁ గత్తియెత్తుచుఁ బొడువనుండఁ గమనించి తనబాకుతో వెనుక నుండి ముద్దురంగనిఁ బొడుచును. ముద్దురంగడు. హా చచ్చితినని పడును.)

యాచమ:—(చూచి) హా. హా. ద్రోహము. ద్రోహము. (రంగానాయకునిఁజూచి) ఓరీ ద్రోహీ! నిన్నిచ్చటికి నెవరుబంపిరి? ఈ ద్రోహబుద్ధి యెవరుగఱపిరి?

ముద్దురంగఁడు:—(క్రిందపడి గాయమునొప్పిచే బాధపడుచు) యాచమనాయకా! ఆ నీచుఁడు జగరాయఁడింతపని యొనర్చెను. ధనాశకులోఁబడి నేనింతటి ద్రోహకార్యమొనర్చితిని. పెండ్లికిపై రాజుగారిపేరిట నీ పంపిన జాబా ద్రోహి యెట్టులనోయించెను. నాకనేకవిధములను ద్రవ్యాశఁగలిగించెను. నా క్రింద రెండువేలసేననిచ్చి నీ వివాహమునకు రాజుగారుదగర పంపినారను నెపమున నిన్నుంజేరిసమయముగాచి నిన్ను నమయింపుమని బోధించెను. రాజుగారినిఁ జెఱనుంచినవార్త తిరుమలుఁడు చెప్పినదివిని, కాలవిళంబము కాలానలముగఁ బరిణమించుననియెంచి సమయముగాచక నిన్నుఁదెగవ్రేయఁ గేలెత్తినంతనునె యెచటనోయుండి నాచర్య గుర్తించిన యీ వీరాంగన నన్నుఁబొడిచెను. నా ప్రాణములుపోవుచున్నవి. రాజద్రోహికి విశ్వాసఘాతకునకుఁ గాఁదగినశాస్తియయ్యెను. మాటలాడఁజాల.

యాచమ:— [భటులనుఁజూచి] భటులారా! వీనినెత్తికొని శస్త్రచికిత్సశాలకుఁగొనిపొండి. [నాయకులంజూచి] నాయకులారా! మీమీసేనతోఁబోయియనతిదూరంబుననున్న యీ నీచుని సేనపైఁబడి శరణనినవారినివదలిమిగతవారినిఁజంపుడి. నైకమ్మెకెళ్లుడి. [నాయకులు నిష్క్రమింతరు] [బ్రాహ్మణులనుఁజూచి] ద్విజోత్తములారా! నాకు శుభదినము కాదేఁ నాప్రాణములెప్పుడో పోవుచుండెను. మీకెల్లరకు నమస్కరించెద. మీమీగృహములకుఁ బోయిరండు.

[బ్రాహ్మణులునిష్క్రమింతురు.]

[కుముదినిఁజూచి] (కలిడిచుందటికిఁవిలిచికొనివచ్చి.) ప్రాణప్రియా! కుముదినీ! నీచేముఁజూడ నాగ్రహావరవశయయివీరావేశమును ద్యాల్చినటిలినగపడెదు. కనుబొమలముడి పదలుము. క్రోధావేశమున నెఱ్ఱబాఱినముఖనేత్రభావములు ప్రసన్నతనందనిమ్ము. ఇంతటి శ్వాసోచ్ఛ్వాసములకిపుడు కారణంబు లేదుగదా?

కుముదిని:— వీరశిఖామణీ! కాలకంబమేల? సిద్ధపడుము. స్వామికిఁ బ్రాప్తిల్లిన విపత్తునివారించు కార్యమునందునుదేహములు నమసిపోనిమ్ము. పదియునది నయున మనసునమాధానమున్నేనుండిన కొల్పనముఁ జేసికొనవచ్చుననిఁబుధివర్యులు పలికిరికదా? ఇప్పుడు స్వామికిసంభవిల్లిన విపత్తునువినుటచే మనసువసూ [illegible]

[illegible] కారణము లేదు. స్వామి [illegible] కాయనికే దు ర్గమఁబట్టి స్వామినిష్ఠుఁడయి విజయనగరసంస్థానమున నగ్రపదవినందిన నీ నాగ్రేసరుఁడ [illegible] స్వామికార్యమునకు [illegible] [illegible] వీరాగ్రణీ! నీవు నా పాణిగ్రహణ మొనర్చు కాలమున స్వామికి వత్తు సంధి [illegible] నేనువిమ్రుక్తురాలైతిని. [illegible] ప్రాయశ్చిత్తమునకునై ఈ దేహము ను నీ [illegible] వలంటి యుండుటకుఁ దప్పదాననుగాను. ఋషివర్యులతిరహస్యముగ వచించిన భవిష్యదనుభవము మాకిపుడే ప్రాప్తమైను. ప్రాణప్రియా! స్వామి కార్యమొన ర్చు దీక్షవహించు వారికి విషయసుఖేచ్ఛ కూడదు. కావున స్వామి కార్యము ముగియునంత వఱకు విషయానుభవేచ్ఛ యాని బ్రహ్మచారిణిగ నీకు సాహాయ్యపడెదనని గురుచరణముల యాన ప్రతిజ్ఞయొనర్చెదను.

యాచమ:— ప్రేయసీ! ప్రేమాతిశయమున నా ప్రాణమును రక్షించుటయగాక యభిమానపురస్సరంబు గ నా కార్యములందు సాహాయ్యపడెదనని శ్రేష్ఠులవలె ప్రతిజ్ఞాపూర్వకముగ బ్రయత్నింపఁ [illegible] ప్రమోదమందితిని. ప్రేయసీ! నీ జాగరూకత నా ప్రాణమునకు సంజీవకరణి యాయెను. స్వామికార్యశేఖరమునకుఁ గారణమాయెను. నీయుపకృతి నెంతస్మరించినను తీఱదు. ఇట్టి సాహసికురాలగు నీవు నాకుఁ జేదోడువాదోడుగనుండ స్వామికార్యమొనర్చు టకు నేను యత్నించకోరలనైనఁ విఱువ సమర్థుఁడనయ్యెదను? కర్తవ్యదక్షయగు నీవుఁ బోలు కాంతతో హెచ్చుమాటలేల? కర్తవ్య కార్యంబిపుడాలోచింతము కూర్చుం డుము. (రెండుపీఠములు ముందరికి నీడ్చికొనికూర్చుండురు.)

ఉ. కులమున్యాసల గౌరవంబు సకటా కోల్పోయి, మానాయకుల్
చెలిమిజ్ఞేసిరి యానరాధమునితో, నేమంబటంచెన్ని, నీ
చులమాడ్కిన్ దమసేన నంతయు నయో సొంపేర్పఁగా నిచ్చిరా
కులహీను న్గలయన్, సనాతనవిధుల్ గాలన్ యశంబాఱఁగన్.

(జగరాయనినుండి వకీలుప్రవేశించి)

వకీలు:— (యాచమనాయకునకు వందనమొనర్చి) యాచమనాయఁడుగారూ! నా స్వామియగు జగరా యఁడు తమకుఁ గంపించవ లేఖ నా చేతికిచ్చినాఁడు.

యాచ:— అయ్యా! నీవు చదివికొన్నదువచ్చితివి?

వకీలు:— [illegible]

యాచ:— ముద్దురంగనితోఁ గూడివచ్చితివియా?

వకీలు:— [illegible] నా కేమి కొనిందుకము స్నేవచ్చినవాఁడు.

యాచ:— వాని కార్యమువిన్నపము [illegible] నీ జగరాయని దుర్మాలోచనకారి బోలు. [illegible] అయ్యా వకీలా! [illegible] రాజద్రోహియగు జగరాయని [illegible] నుండి [illegible]

వకీలు:— చదివెను. ([illegible])

దూరదర్శి [illegible] యాచమనాయకా! [illegible] వరాహమంచారుఁడవయి నూతనసృపాలుని చర సన్నిధికివచ్చి శరణందకున్న నీ పరిణామము [illegible] తెలియుము. నీ రాజకీయములలో మా రాజు సకుటుంబముగఁ గారాగృహబద్ధుఁడయి [illegible] నూత రాజు వారికి నెట్టి శిక్షయైనను విధింపనర్హుడు. [illegible] నుండు నీ పౌరకారి [illegible] సైన్యము నిలుచుట దుర్ఘటముగును. ఇఁక నీ వెవరిపక్షమని పోరాడెదవో [illegible] రాజద్రోహివగు నీ పక్షమే నాయకులవలంబింతురు? [illegible] విచారించి, [illegible] నూతనరాజుపక్షమాని తివేని వింతటినుండి నీ వైభవాధికారము లెల్ల [illegible] కాదేని నీవు రాజద్రోహిగనెన్నఁబడి కఠినశిక్ష నందుదువు.

యాచమ:— (కోపమున) ఓరీ! నీవు త్వరలో నిచటినుండి వెడలి నీ దొరయగు జగరాయనికిఁ దెలు వలసినదేమన « జగరాయా! నూతనరాజెవరికిఁ బుట్టినవాఁడో వానికులగోత్రములే [illegible] యెవరికినిఁ దెలియదు. ఇట్టివానికి నేను శరణాగతుఁడగుదునా? ముసలిముండ [illegible] గూర్చుని మూల్గెవలేల? ముందరికి రమ్ము. ఎవరిపౌరుషము మెటులగునో తెలియును. [illegible] విచారములు, ఐక్యముగ నుండిన నేమి? అనైక్యముగ నుండిన నేమి? [illegible] నా స్వామిహితము నేకైకయముగ నుంచికొన్నందున ఫలించిన విభావము. స్వామికా ముసకునై భయంకరాగ్ని జ్వాలలనైన దుముకెదను. ఓరీ మూర్ఖా! జగరాయా! విశ్వా ఘాతకుఁడవయి రాజుగారిని సకుటుంబముగఁ జెఱనిడితివి కదా? ఇది నీ పాపకృత్యవిచా ఫలమా? కారాగృహవాసియగు నా స్వామినిఁ దునుమాడింప నీకు ధైర్యము చాలదని తెలియుదును. ఒకపక్షమున నట్టి క్రూరసాహసకృత్యము నీవాచరించినచో [illegible] నీకు సాహాయ్యపడువారియొక్కయు నా [illegible] ప్రమాణమునకు [illegible] గునకు గట్టిగ ముడివేసికొనుము. ఇంతటికి ప్రమ్మతిగియుండదైనను స్వామిపక్షము వదల నేను రాజద్రోహినగుదునా? నీకునముఁడగు నూతనరాజు, రాజవంశజుఁడు కాడని తెలిసియును స్వపక్షాభిమానమున నిజమగుస్వామికి సహితచింతనసేయు నీవు రాజద్రోహి స్వామికార్యమున దేహమునైన నర్పించు యాచమనాయఁడు వైభవాధికారములు నర సేయునా? [illegible] భాగమున సర్పించిన జగరాయా! [illegible] నమ్మి నోటి [illegible] బోవలదు. రాజద్రోహివగు నీవు [illegible] »
అయ్యా! వకీలూ! ఈ నా మాటలలో నొకయక్షరమైనను [illegible] బలునక చెప్పుము. మఱియు నీ మాటలు నా మాటలుగ [illegible]

సీ. జగరాయ! నీవిటు పొగరెక్కియాడిన
మాటలు నేనెందు [illegible]
[illegible] బట్టి [illegible] ములను బెట్టి
ఘోరామపలముఁబొందు [illegible]

అబలుర బాలుర నన్యాయవృత్తిని
చెఱుచుచు నగుచుఁ దేజ్వేరె నమ్మ
కుహకవృత్తిని నమ్మకమ్ము నెంచినతన్ను
భండనమ్మున భంగపఱతు నమ్మ
గీ: శత్రుసంగతములను యీవిధమ్ముగ
నిక్కనిక్కముగను పొక్కకి యవ్వేళ
గాలిమాటల ఫలమేమి కలుగు నమ్మ
ధీరుఁడయి స్వామిపనిని సాధింతు నమ్మ.

(సకిలు నిష్క్రమింతురు.)

మాలిని:—ప్రాణపతీ! కూటవృత్తికిఁ దగిన ప్రత్యుత్తరమిచ్చితిరి. ఇది నే మదిమెచ్చితిని.

గాచ:—ప్రేయసీ! అగ్రహావేశమునఁ బ్రత్యుత్తరమిచ్చితినిఁ గాని ప్రసంగమునందా యుత్తర గౌరవమును గాపాడికొనుట కష్టతమమైయున్నది. ఉత్తరకుమారునింబలె మాటలాడవలసినగా దానిని పరిరించి కార్యమొనరించుట కష్టము. మననాయకులెల్లరు గెలచినయెడ్డు నాదియనువారు. విజయనగర సామ్రాజ్యమంతయు నా జగ్గరాయుని వశమైనది. రాజవంశాంకుర మొకటియైనను నా వరవశేము. పలువురా పంపఁజేరి ఇట్టిస్థితిలోఁ బాదుపాతోఁ ద్వాటుఁ గోరితి చేసి నేనయి నా యింటిని శాత్రవులవశపఱచినవాఁడనగుదును ఏమిసేయుదును? ఏమియుఁ దోఁపదు (చింతించుచుండును.)

మాలిని:—(చిఱునగవునవ్వుచు) ప్రాణపతీ! ఏమిసేయుదును. ఏమియుఁదోఁపదనుచు వ్యాకులత్వమంత్రము. పతివపగితిసారి. ఇదియేమిచిత్రము? చింతామగ్నులగుటకంటెను కార్యసాధనోపాయములు వెదకుట హితకరము గాదా? మనపక్షము సత్యపక్షము యినను రాజపక్షమునకుఁ జేరిన యొకపిల్లవాఁడయినను లేనందున మనబలము హెచ్చుటకు నదియొక ప్రతిబంధకమైనది. కావున మనసాహసమంతయును వెచ్చించి చెఱనుంచఁబడిన యొక రాజకుమారుఁడైనను సంపాదింపవలెను.

గాచ:—ప్రియా! నీ వచనములతి సమర్థకములుగనున్నవి. నీవు చిన్నదానవైనను గొప్పబుద్ధికలదానవు. రాజపుత్రుఁడు మనవారలకుఁ జేరినచో మనబలము హెచ్చును. ఒక రాజపుత్రుఁడయినను మనకెటుదొరకును? జగ్గరాజుఁ జేరిన యానిమిదివేల సైన్యముతోఁ బోయి యుద్ధమొనరించవలయునన్నచో శాత్రవసేన సంఖ్య నలుబదివేలుగనున్నది. జయాపజయము లెటులుండునో తెలియదు. ప్రథమాహవములోనే మనశక్తి కాపాతకమైనఁ గార్యభంగమగును. వానిమోసమునకు మాఱుమోసమొనరింప వాకు మనకుఁ రాకయున్నది. ప్రియా! నీవు చిన్నదానవైనను మహాయుక్తిపరురాలవు. కావున దీనికొక సదుపాయంబును దెలుపుము.

:—(ఆలోచించుచు గురుస్మరణసేయుచు నిందుకొఱ్ఱుండి) నాథా! దూరముననగపడు [illegible]

యాచ:—చాకలివాఁడుదితెచ్చి పెట్టిన బట్టలమూట.

కుముదిని:—నాథా!

ఉ. ముయ్యకుముయ్యఁ దీర్పుమను మాటలసామెతె నిక్కమంబుగా
జయ్యన నేగి చంద్రగిరిఁ జాకలిపైవరి యుంచికారమున్
దయ్యవనీధ రాఘవుని నారయునొక్కనిఁ దెచ్చెదన్వడిన్
నెయ్యముమీఱ నర్థయతనెచ్చెలి కిమ్మయనుజ్ఞ యియ్యెడన్.

రణసాధనకంటె నుపాయసాధనము మేలని రాజనీతియున్నదికదా? కోటలో భ్రమనికి గ్దె లేల? మీరెటులయినను మనరాజుగారింటి చాకలినిఁ బిలిపించి నా మాటలు జవదాటనట్లు చేసితిరేని నేనొంటరిగ్గా గురువుల కృపాతిశయమునను మీ అనుగ్రహమువల్ల కార్యము సాధించి రాజకుమారు నొకని మీ శిబిరమునకుఁ జేర్చెదను. మీరు చంద్రగిరికి సమీపమున సేనతోనుండుడి. కృష్ణుని రక్షణమునకు గాపిడ కారణభూయిష్ఠ మైనదేని కార్యములైనను నాగికానొకసమయమున దుస్సాహసమునైనను సాధింపవలెనుగదా? ప్రాణపతీ! నే నబల, నల్పబుద్ధి, నమభవరహితయని తిరస్కరింపక స్వామికార్య సాధకునకు నాకు సంపూర్ణస్వాతంత్ర్యమియ్యవలెను. నేఁ జాకలినయ్యెదను.

యాచ.—కుముదినీ! నీవు కుసుమకోమలాంగివి. అంగాంగ సౌందర్య సౌష్ఠవముకలదానవు. నీవు పోఁదలఁచినది శత్రుక్షేత్రము. శత్రువులు నీతిపక్ష విహీనులు. మర్యాదగ నీవెటులఁ జేయఁగలవు?

కుముదిని:—మానముగలకన్య నసామాన్యధన్యయని చిన్ననతనమునుండి నే నెఱుంగుదును. నా మానము రక్షించునది నా కృపాణమేను. (అనుచు లోనుండి బాకుఁదీసి చూపును.)

యాచ:—(ఆశ్చర్యాభినయించుచు) భామా! నీవు నా భార్యవగుచు చాకలివగుట యనవేక్షణీయము

కుముదిని:—నాథా! నే జననము నుండి పెట్టి వెలమను. బ్రాహ్మణసేవ యొనర్చునపుడు బ్రాహ్మణినైతిఁ పతికార్యసాధనమునకునై యిపుడు చాకలినయ్యెద. మానికి మానముముఖ్యము. మిగత వేషములు ప్రపంచనాటకమున దినదినము వేషములు మాఱుచుండును.

యాచ:—మానినీ! నీ దృఢమానసకత్తె నే మెచ్చితిని. నీ యిష్టానుసారముగ నుపాయసాధనములు నీకు నప్పగించితిని. రేపటి దినమున నే చంద్రగిరిసమీపమునకు వెళ్లుదము. రమ్ము. ప్రాణేశ్వరి గృహములోనికి వెళ్లుదము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము.

తృతీయాంకము - ప్రథమరంగము.

చాకలివరసిగాడు - చాకలిచెంప - కావలిభటులు - [కారాగృహము]

(స్వగ) నేటివఱకిక్కడవచ్చియిరువదిదినములయ్యెను. ఇచటనుండఁగా మాదొరగారెల్లరును వారికిఁ బట్టినకారాగృహనివాసము దుర్మార్గబుద్ధిచే నన్నువారిస్యములాడుచు మాటలాడుచున్నను గ్రామమునవెలుగు నీవనమున్నదకుత్తలంగభావించి గౌరవించుచున్నారు. నేనిచ్చు ఫలద్రవ్యములను సంతోషముగ స్వీకరించుచున్నారు. ఇట్టి మాటను గొన్నిదినములు శోధించితిగాని యిట్టివాలయిట్టిశోధనస్త్రీకములేకయున్నది. రాజదేవుఁడను వానికి మాత్రము నేను భయపడుచుంటిని. వాఁడు దూరమునుండియే నన్నెల్లప్పుడు జాగరూకుఁడయి చూచుచుండెను. వాఁడిప్పుడు మూఁడుదినములుగ నిచ్చటికిరాకయున్నవాఁడు. కావున నేకాకి యున్న రాజుగారితో మాటలాడి నేనెవఁడనైనదియు తెలుపుటకు మార్గముదొరకెను దొరగారితో మాటలాడితిని. పండ్రెండుసంవత్సరములవయస్సుగల చిన్నవెంకటరాయనిబట్టలమూటలలోఁ గడలమెదలనట్లుఁ బంపెదమని మాటయిచ్చిరి. ఆపని నేఁడే కావలెను. రేపువఱకుఁ బెదనిచ్చటికి రాజదేవుఁడువచ్చునట్లు. వాఁడువచ్చెనేని నాపనిఁగొనసాగదు. రాజుగారితో నేను మాటలాడునప్పుడు వాఁడప్పుడే చూచినాఁడు నను మాన్యగస్తుఁడయినట్లు వానిముఖభావముగఁ బడఁజేసెను. కాలక్షేపము కోలాహలముగాయు పరిణమించునేమో? నేఁడే కార్యశేఖరము గావలెను. చేయవలసినపని నంతయును చాకలిదానికిఁ దెలిపినాను. కావలివారికి నేనిప్పుడే మత్తుపదార్థములిచ్చి మత్తెక్కించెద (అనుచు దూరమునఁ బడినకావలి వాండ్రను జూచి) వీరందఱిప్పుడే మత్తెక్కనవారింపలేకపోవరు. వీరికిమఱియును మత్తెక్కించెద. (ఒక్కకావలివానిఁ జూచి) అన్నా! పనులమూటలఁబట్టెనా? అంకలిఁగొంటివా! ఇంటినుండియన్న మురా లేదా? నీకుఁగా నింటికి ఫలాహారములు దెచ్చినాను. సేవించెదరా?

వలివారు:— (అందఱునులేచి) అమ్మా. తెమ్ము. ఇటుతెమ్ము. పిదప్పుఫలహారము చేయఁగనుందము.

ప:—అందఱికిఁ లడ్డులంచియిచ్చును. (అందఱును భక్షించికొంతతడికి హెచ్చరికతప్పినవారిగఁ బడుదురు. వరసనిసన్నచేసి పిలిచి లోనికిఁ బంపును. వరసఁడులోనికిపోయికొంతతడికి బట్టలమూటమోసికొని వెలికివచ్చును)

చ.:— (వానితోఁబోవుచు) ఇట్టివారుకావలిగాండ్రయిన నెట్టిమోసకృత్యమైనను నడుపనగును.

ద్వితీయరంగము,

దారి.

చంప - చిన్నవెంకటరాయఁడు - రాజదేవుఁడు - వానిసేవ

యాచమనాయనిసేన.

కుముదిని:— (రాజపుత్రునిఁజూచి) రాజపుత్రా! వెలివచ్చము. చంద్రగిరివదలి కొంతకోసులదూరము నిర్భయముగవచ్చినాము. మఱియొకకోసుదూరము నడచినచో మనపాళెమువచ్చుచున్నది. శీఘ్రనడచి యలసి యుండినచో నాసేవకులు నిన్నెత్తికొనివత్తురు.

రాజపుత్ర:— అమ్మా. నేనంతటి బలహీనుఁడనుకాను నడచివచ్చెదను.

(రాజదేవుఁడు నల్గురుభటులతోవచ్చికుముదినికేల్పట్టి.)

రాజదేవ:—పరమసాహసివగుచునితారత్నమా! దొంగవనమునరాజపుత్రునెత్తికొని పఱుగిడఁజూచెదవా? శత్రులగుకావలివాండ్రను వంచించినటులనన్ను వంచించెదవా? నీసాహసమునకు నేఁ బ్రసన్నుఁడనైతిని. అయితేనీవుముందొకయుద్ధముచేసి నన్ను రాజపుత్రుని వాఁడెవ్వఁడు నీచెక్కుచెదరనీక నిన్నువదలెనను. పురుషార్థమగుసాహసిని నీవాదరణీయవు. నాహితవచనములు సరకుసేయక కలతఁగలిగించితివేని మిము నెల్లర శిక్షించి రాజపుత్త్రునపహరించికొని పోయెదను.

కుముదిని:—కం. వదలుము కేల్పదవెనుకకుఁ
బదరకుమా; దారిసతులఁబట్టఁగనగునే?
చదగగునే శూరున కిది!
కదలుము నీపురికిఁ గీర్తిఁగాక్షించుదువేని.

ఓరీపురుషాధమా! నిర్లజ్జుఁడవయి పరసతి దేహముముట్టిన నీచేతులకుఁ బురుగులంటును. వదలు నాకేలు. వదవెనుకకు. నీచార్యశూన్యా: అబలను నేనుదొంగనయినదినిజము. అయితే మూతిపైనవు మీసములు మూతిపైనుంచుకొని మగవాఁడవనిపించుకొను నీవు చప్పడిలేకమార్గస్థులపైఁబడి వారినిభయపెట్టెదవే: ఇట్టినీవు దొంగవాఁగాక గొప్పసంపన్నుఁడవా తెలిసిపలుకుము. ఓరీ రాజదేవా: చెలఁగోనీచరిత్రఁ జూచినప్పుడంతయును నీవు మహాసత్య సంపన్నుఁడవనియును స్వామికార్యసత్పురుషుఁడవనియును సదాచారపరుఁడవనియును నిస్సృహుఁడవనియును దలిచినీకుభయపడుచుంటిని. ఇప్పుడు నీవాచరించిన దుష్కృత్యమునుండి యేమనుదానను నేనేమియభిప్రాయపడవలెనో నీవే తెలుపుము. అనన్యగతికుఁడయి, నన్నాశ్రయించికొనిన యీ రాజపుత్రుని యీ కుముదిని ప్రాణమిచ్చునపుడు వదలునా? నీవుగవాఁడువనానుండి యీబాలునిగలించునో చూచెదను. నాగుణము లభినందించువారెవ్వ రుండ నేని;

పుత్రునితో నేను నాపతియగు యాచమనాయనిఁ జేరఁబోనిమ్ము. కాదేని నన్నుఁ బలియిచ్చి మృత్యువునకుఁ బలిగానిచ్చి ప్రాణముల నపహరింపుము. ఈకార్యమునుండి నీకునధిక కల్యాణముగును.

రాజేంద్రదేవ:— (చేతులువదలి దూరముగఁబోయి) అమ్మా. నీవెవరవు? ఏపుణ్యాత్ముని పాణిగ్రహణ మొనర్చినదానవు? నీయద్భుతాంగీభాషణములవలన నీ వొక గొప్పయింటివనియు నీవు బుట్టినదానవని నే నమ్ముచున్నాను. నీ కేలు చేఁబట్టినప్పుడు నామనంబునందించుకయైనను పాపవాసన లేదుసుమా! పతివ్రతాశాపము ప్రజ్వలితాగ్నియని నే నెఱుంగుదును. అయితే నాస్వామిశత్రువును దెలియఁజేయుమ్మని పోవుటఁ బ్రతిబంధించి స్వామికార్యము సాధింపవలెనను సదుద్దేశమున నిన్నుఁ బట్టితిని. నన్ను క్షమింపుము. అయినను స్వామికార్యధురంధరుఁడు నేను కావున రాజపుత్రుని మాత్రము వదలిపోఁజాలను. ఈకార్యము నేనొనర్పవలెను. ఒనరింపక తీరదు. ఏమార్గమున నాపౌరుషమును జూపి యధర్మముకానటుల స్వామికార్యము సాధింపవలెనో నీవే తెలుపుము. నీవచనమునకుఁ బ్రతికూలత్యాగము నుఁగలుగనియక నాకార్యమును సాధించికొనియెదను.

చ. వదలను రాజపుత్రు నిటు వారిజలోచన నీవు, నేనునుక్
వదలను రాజభక్తి జనవందితకీర్తి నిజంబుగాన, నే
వదలను రాజపుత్రు నరి వంశవినాశను, మేనునుండఁగా
ముదితరొ యీవిరుద్ధవిధముల్ సమకూల్పు విధంబుఁ జెల్పుమా.

(అనేకులు భటులాయుధపాణులయి ప్రవేశించి.)

భటులు:— వీరవర్యా యరసింగరాయమూర్తి శరీ. కుముదినీ! భయపడకుము. భయపడకుము. ఇదిగో వచ్చితిమి. వచ్చితిమి. (వచ్చి శాత్రవభటులను జుట్టుకొనుదురు.)

రాజదే:—(ఆగ్రహమున నొఱనుండి కత్తిదూయును. భటులందఱును దమతమకత్తులెత్తి సమరమునకు సిద్ధులగుదురు.)

కుముదిని:—(రాజదేవునిఁజూచి) రాజదేవా! ధర్మయుద్ధమార్గమును దెలుపుమని యింతకుమున్నే నన్నడిగితివి. నా ప్రత్యుత్తరమును వినకనే, మే మూరకయుండినను, హఠాత్తుగ నీవు కృపాణపాణివగుట ధర్మమా? నా ప్రత్యుత్తరమునకు ప్రామాణికబుద్ధి నీకుఁగలదేని ప్రారంభమున నీకత్తిని నొఱలో మూయుము. నీభటుల నటులొనరింప నానతియిమ్ము. నామాట యందు గౌరవముఁగల నాభటులనే యొనరింతురు. కార్యమందవసరము వచ్చుటయ సమంజసము. (అందఱును గత్తులొఱలలో మూయుదురు) రాజదేవా; నీధర్మయుద్ధమొనరించి యిప్పుడే స్వామికార్యసాధనమునకై రాజపుత్రుని నపహరించెదనియును దానికిమార్గము తెలుపుమని యడిగితివికదా? ధర్మయుద్ధము మాటకు నేసమ్మతించితిని. ప్రస్తుతము నా పక్షమున నున్న సేన హెచ్చుగనున్నదికదా? నిన్ను బరాజితునిఁజేసి రాజసుతునితోఁ బోవలెనని నాకెంత మాత్రమపేక్ష లేదు. రాజపుత్రుఁడు నా సరసనుండు కారణంబున వానిఁ గాపాడుభారము [illegible] యుద్ధ

మొనర్తము. నేను జయింపఁబడినచో రాజపుత్రుని నీ వపహరింపుము. నేను నిన్ను జయించినచో రాజపుత్రుని నాపతిసరసఁ జేర్చి కృతకృత్యనయ్యెదను. ఇది ధర్మయుద్ధమని నాకుఁ దోఁచుచున్నది. నీకిది సమ్మతిమైనచో యుద్ధమునకు నిలువుము. ఇందేమయిన సందేహమున్నచో ధర్మయుద్ధమునందభిమానులగు వారిని నడిగి తెలిసికొనిరమ్ము. నీ వెవ్వరిని పిలిచినను నే సిద్ధనై యుండెద. చిత్రదుర్గాధిపతియైన దుర్గప్పనాయకుఁడు నీతివిశారదుఁడనియును ధర్మయుద్ధాభిమాని యనియును నాపతి కొనియాడుచుండెను. వారినిఁ బ్రశ్నించి యీ సందేహమును దీర్చికొనిరమ్ము. ఈ నా నియమమునకు నా పతి యాచమనాయఁడు సమ్మతించును. సమ్మతింపఁడేని వచనభంగదోష ప్రాయశ్చిత్తమునకై నే నగ్నిప్రవేశ మొనర్తును.

రాజదే:—(స్వగ) నేనే దుర్గప్పనాయకుఁడనునది యీ వనితారత్నమునకుఁ దెలియదు. అటు తెలియనిదే మేలాయెను. కాదేని దుర్గప్పనాయకుఁడు నీతివిశారదుఁడను నా యశమునకుఁ గళంకము గలుగుచుండెను. స్త్రీతో యుద్ధమొనర్చుట ధర్మవిరుద్ధము. అప్పని నేనొనర్పఁజాలను. (ప్రకాశ) అమ్మా! కుముదినీ! నీవు యథాయోగ్యముగఁ బల్కితివి. తామసగుణ సంబంధిక శస్త్రాస్త్రములు లేక సాత్వికవృత్తిని సుశీలించిన సదుపదేశమున నీవు నన్ను జయించిన దానవైతివి. నీకు నమస్కారములు. సకలపరివారయుతముగ రాజపుత్రసహితవై సురక్షితముగ నీ పతిసన్నిధిఁ జేరుము.

కుము:—సన్మాననీయ పురుషవరేణ్యా! నీ సద్గుణాతిశయమున నీవు పూజ్యుఁడవైతివి. సకలరిటులుండినచోఁ గలియుగము కృతయుగముగు చుండెను. అన్నయ్యా! పోయివచ్చెదను.

(నిష్క్రమణము.)

తృతీయ రంగము.

చంద్రగిరియాస్థానము.

జగరాయ - నలుగురునాయకులు - దుర్గప్పనాయఁడు - గుండనాయక.

మొదటినా:— వింటిరా! సమాచారము. జగరాయలవారు.

2-నాయక:— వారు నకయుందురా? వాఁడెంతదుర్గర్వి. దురభిమాని. దుర్మార్గుఁడయినను వానిపైనీ విశ్వాసము తప్పదు.

3-నాయక:— ఇంటికినిప్పుపవిలిందిన నంతవఱకునమ్మరు. పిదపనైతము నమ్మకయుందురా?

4-నాయక:— వీరివిశ్వాసము తనపై హెచ్చుగనున్నదనికదా వాఁడంతగ మమ్ము తృణీకరించుచున్నవాఁడు.

1-నాయక:— ఇట్టివానిని మనజగరాయలవారు నమ్మిరి కావుననే రాజపుత్రుని యాచమనాయని సరసఁ జేర్చెను.

జగరాయ:—[ఉలికిపడి] ఏమి. ఏమి! చెలువన్న రాజపుత్రుఁడు యాచమనాయని సరసఁ జేరినాఁడా?

1-నాయక:—చేరి వాదించనేల? చిన్న వెంకటపతిరాయలు విజయనగర సింహాసనమునకు నిన్నటి దినమున పట్టాభిషిక్తుడుగ నొనర్పబడెను.

జగరాయ:— చెలిపెనున్న వాడచటికి నెటులపోయెను?

1-నాయక:—యాచమనాయని భార్య కుముదినియను సాహసి, చాకలిదాని వేషమున దొడ్డు బట్టల మూటలలో గట్టికొని పిల్లవానిని నెత్తికొనిపోయినది.

జగరాయ:—కారాగృహాధికారిగనుండిన దురగప్ప నాయడేమి సేయుచుండెను.

1-నాయక:—ద్రోహులేమి సేయుదురు? సమయము వచ్చినపుడు ముఖము తప్పించుట యగదా!

2-నాయక:—కాదయా! దొంగలు పోయినపిదప గుక్కలజెరచి నరీతిగఁ జేయుచెను.

జగరాయ:—నాయకా! అదిరెటులు?

2-నాయక:—చంద్రగిరివదలి కోసు పోయినపిదప దొంగయగు కుముదినిని దురగప్పనాయఁడు పట్టెనట. కుముదినితనతో యుద్ధము సేయుమని దుర్గప్పనాయకుని నెదిరించెనట. స్త్రీలతో యుద్ధమొనర్చుట ధర్మయుద్ధము కాదని రాజపుత్రునితోఁ గుముదినిని వదలి మిన్నకపురి వచ్చి చేరెనట.

జగరాయ:—దురగప్పనాయఁడింతటి ద్రోహియగునని నేఁ గలనైనఁదలంచియుండలేదు. కాలము హీనమయినది.

(దురగప్పనాయక ప్రవేశించును. అతనిని నెవరును సరకుసేయక యుదాసీనభావమునఁ జూతురు.)

దురగప్ప:—(దూరమునకువచ్చి) (స్వగ) ఈ నాయకులు దుష్టచతుష్టయములుగ జగరాయని వద్దఁజేరి పీఠములలో పీఠకట్టికొని నాపై నేమేమో నిందలారోపించుచుందురు. ఏమేమి జరుగునో చూచెద [అనుచు నొకపీఠముపైఁ గూర్చొనును.]

జగరా:—[వానినిఁ జూడనటుల మోముతిప్పికొని] నాయకులారా! మీరు వచించినదంతయును నిజము. ఏమిసేయనగును. మనవారని నమ్మినవారే, కాలముగని పెట్టి కంఠమును దెంచువారైరి. వైరులు కరవశులైయున్నతఱి, ధర్మయుద్ధమను డాంబికతనమున వారిఁ వదలుట మూర్ఖతనమగును గాని మఱియేమి? ధర్మయుద్ధమని భీష్ముఁడు మన్నుపట్టఁబట్టిన కారణంబునఁగదా భారతయుద్ధపరిణామము విపరీతముగ ఫలించెను. దుర్యోధనుఁడు మునిఁగిపోయెను. ధర్మయుద్ధముపిచ్చిపట్టియే రాజపుత్రులు నశించిరి. అందున సుందరాంగులెదుట నిలచినపుడు పురుషుల పౌరుషమెల్ల నీరయి ధర్మయుద్ధమనుమాని మర్మయుద్ధము మాటలక్రింద దిగుచుందురు. స్త్రీలాలసులకును, స్త్రీలాలసులకును రాజభక్తియందు నిలుకడనిలుచునా?

[దుష్టచతుష్టయము చేతులుదట్టి నవ్వను.]

దురగప్ప:— రాయలవారూ! రాజపుత్త్రిని నేను వదలినందులకు మీరాడిన నర్మగర్భిత వాక్కులయందు నే వేదోషారోపణము సేయను. ధర్మయుద్ధము కలియుగమున నిషేధమేను. ఎందుకనఁగ నట్టి యుద్ధములో నుభయపక్షమువారును ధర్మిష్ఠులయి యుండవలెను. మొన్నటిదినమంతటి కురుయోగము లభించినందున నిర్వాహకము లేక ధర్మయుద్ధమునకుఁ బోవలసివచ్చెను. ధర్మ

యుద్ధము కోరుటకొయ్యమే పరికించు నాయకులారాయ. నిత్యకాలంబు పెరుగు సత్యము గొలుచు సత్వగుణాయంత్రము. ఇట్టి ధర్మయుద్ధాభిమానులకు జయము సకంటెను కీర్తియందభిలాష హెచ్చు. కావున క్షుద్రప్రసంగము చుఁబట్టి తా ముదాసీనభావులగుటతగదు. రాజపుత్రినిఁబట్టి తెచ్చుటయె కులము ముఖ్యమయియుండినచో సెలవిండు. సేనతోఁబోయి యిపుడే పట్టితెచ్చెదను.

తిరకనా:—దురగప్పనాయకులగారూ! తా మాత్మశౌర్యము పరోపదేశ పాండిత్యమును చాటచాలింపుడు. రాజపుత్రునిఁబట్టి తెచ్చుటకు ననేకులు లిచటనున్నవారు. మిముఁబోలు విశ్వాసఘాతకులు దొరగారిసరసఁ జేరుటకంటెను లేకయుంటమేలు.

దురగప్ప:—[ఆగ్రహమునలేచి] జగరావుగారూ! నానుండి యపరాధమేమయిన జరిగియుండిన క్షమింపుడి. అంతఃకలహములనుండియె దుర్యోధనుఁడు చెడెను. స్వల్పవిషయములో స్వపక్షము శిథిలపఱచికొనుట సమంజసము కాదు. మీకు నా సహాయాపేక్షలేదేని నాకేమియాగ్రహము లేదు. నా చిత్రకల్లు స్వర్గమునకు నేఁ బోయెద. అయినను నొక్కటి యూరి మీ పక్షమువహించిన వాఁడను కావున వైరులఁజేరి మిము నెదిరింపను. తటస్థుఁడనయి స్వస్థముగనుండెద. విశ్వాసఘాతకులై గొప్పవారాశ్రయమడిగినను వారికిసెచ్చెద. మీ రనుభవశాలురయ్యును నీచులమాటలు విని మాత్సర్యబుద్ధివహించితిరి. ఇఁకనైనను వినాశకాలము రానటుల జాగరూకులయియుండుడి. నేఁ బోయివచ్చెద.

సీ. శూలహాణులఁబోలె వాలుచాలునుదాల్చి
                    వీరులాలముఁజేయు విధముఁగనుచు
శూరులై వైరులు పోరుచు నినుఁబట్టి
                    రారాపుఁబెట్టెదు రాపుఁగనుచు
యాచమనాయఁడు గాంచి నిన్బట్టుచు
                    కీచకీచనిపించు కీడుఁగనుచు
నీదారపుత్రులు నీబంధుమిత్రులు
                    పోదారిఁగనక సొంపేడఁగనుచు
గీ. వీరుపోరిజయింతురో! వారునిన్ను
బంధముక్తునిఁజేతురో! బంధుహితుల
వీరుగాతురో! వీరాధివీరులెవరో!
కానిచూడుము జగరాయ! కన్నులార.

[నిష్క్రమించును.]

గుండనా:—జగరాయలవారూ! గొప్పవారగు దుర్గప్పనాయకులకీ, యీ దుష్టమాటలాడి మీరవమానమొనర్చితిరి. ఇఁక దుర్యానపై దృష్టియుంచినవారెవరు. సాహసమవలంబింతురు? చాలుచాలు. మీ దుర్యాభిమానములు నన్ను బోయెద.

[నిష్క్రమించును.]

జగ్గరాయడు:—[మిగతనాయకులతో] నాయకులారా! మీ మాటలువిని కూడులగు దుర్గప్పనాయక గుండునాయకులను బోగొట్టిరొట్టి మతియొందరు మన్మువదలి వెళ్లుదురో తెలియదు.
[అనిలేచును]

1. నాయ:—జగ్గరాయలవారూ! మనముబోయినవారలకేకలు మీ పక్షమవలంబించి ప్రాణములియ్య సిద్ధులయియుండ మీకువచ్చినభయమేమి? మీకేటింతయూవలను. రండు. పోవుదము.

ఉ. భ్రష్టుఁడి మాటకీవిటుల బాధనుజెందుట నూనుమయ్య యే
కష్టమునందునైన విసుఁగాంచెడి ధీరనుమమ్ముఁ గూడ, నా
దుష్టుల వైరులాంజమముఁ దొంపరఁ జెట్టుగ శక్తులాదురే
నష్టముగాదుసీ కెపుడునమ్ముమ సంతసమందునాయనిక.

[అని వెళ్ళుదురు.]

[నిష్క్రమము.]

చతుర్థరంగము.

వెంకటగిరి యాస్థానము.

చిన్న వెంకటరాజుగారు - యాచమనాయఁడు - నాయకులు - చాందుఖాన్ భటులిరువురు - పురుషవేషమునవున్న కుముదిని. (చిన్న రాజుగారి యిరుప్రక్కల యాచమనాయఁడున్ను కుముదినియుఁ గూర్చుండియుందురు)

యాచ:—[లేచి] శూరవరులారా! ప్రియమిత్రులారా! ఈ రాజపుత్రుఁడు మాకలభించినకారణంబున మిముఁబోలు శూరులెల్లరు వారిసాహాయ్యమునను దొరకెతిరి మనపక్షము మున్నుకన్న బలిష్ఠముగుచువచ్చినది. అయినను రాజద్రోహియగు జగ్గరాయనిసేన హెచ్చుగనున్నదికావున వానితోయుద్ధమునర్పఁ బూనవలెననిన విచారపూర్వకముగానే, యారంభింపవలసినదిగ నున్నది. మీరెల్లరును శూరులు. విచారసంపన్నులు. స్వామికార్యదక్షులు. కావున మీరీ విషయము చక్కఁగ నాలోచింపఁదగినవారు. మనదొరగారు కుటుంబసహితముగఁ గారాగృహమున గాసిచెందుచున్నవారు. మనమిటు కాలహరణము సేయుచున్న వారికితియేమి? మిమునాలోచించి యుద్ధమారంభింపవలసినదిగ నున్నది. కావున నీ విషయమున మీ యభిప్రాయములిత్తురని నే విన్నవించెద.

భటు:—మహాప్రభో! బాదుషానుండి యొక సేనాధిపతివచ్చి తమదర్శనమునకై ద్వారంబునఁ గాచినాఁడు.

యాచ:—వారిని లోనికి విడిచికొనిరమ్ము.

చాందుఖాన్ ప్రవేశింప యాచమనాయఁడు లేచిపోయి యొకయుచితాసనమునకై తనినిఁ గూర్చుండఁజెట్టును. మిగతవారొకరినొకరు జూచుకొనుచుందురు. పురుషవేషమున నున్న కుముదిని యాచమనాయని చెవులో నే మోవలుకును. అతఁడు తలయూచును.]

చాందు:—[లేచి] శూరవరులారా! మా యాగతినందు నా విషయమున కొన్ని మాటలు తెలుపఁ బూనితిని. నేను బీజాపురము పాదుషాగారి సేనాధిపతి నైయుండిన వాఁడను. ఇప్పటికి మూడు నెలలక్రిందట యాచమనాయఁడుగారిఁ బట్టి చెఱనుంపవలెననియు, విజయనగరరాజ్యము నాశము చేయవలెననియు పాదుషాయాజ్ఞ యైయుండెను. ఆకార్యమునకై నేను నా దేశమువదలి సేనతో వచ్చుచుండ, యాచమనాయని పంపావతిదర్శనమునకై యానే గొంది సమీపమునందు తుంగభద్రాతీరమున నున్నవాఁడనని యచటికి వెళ్లి యాచమనాయని సంధించితిని. ఆ వీరునకును నాకును ద్వంద్వయుద్ధము మల్లయుద్ధమును జరిగెను. వీరాగ్రేసరుఁడైన యాతఁడు నన్నుఁ జంపక జీవదానమొసఁగెను. అప్పుడు నే నాయనదారాంతః కరుణకు గొప్పగుణమునకు మెచ్చి యాదేశమునకేదైన హితము సాధించు కార్యమునందేదైన యొనగూర్చుటకు వాగ్దానమొనర్చితిని. నాకట్టి కార్యమొకటి వైరిపక్షమునందు లభించెను. బీజాపురము పాదుషా, నరసింగరావు కూఁతురగు మోహిని వైశ్యకులగొనియుండెను. ఆచిన్నదంటే చేతి దొరకినప్రదాతోద్యారక్షకకర్తయైన యచమనాయని నామము ప్రసంగవశమునఁ బలికెను. అప్పుడా స్త్రీరత్నము దైవస్వమనియు నా సోదరియనియుఁ దలంచి సురక్షితముగ యాచమనాయకులకప్పగింప నేనెంచితిని. ఇవ్వార్త పాదుషాగారికిఁ దెలిసినాఁడు నన్ను దేశమునుండి తఱిమిరి. వారట్లొనరించినదన్యాయమేను. అయినను నేఁటి నుండి వారియన్న ముఁదిని బ్రదికినవాఁడను గాన వారిపై నా యాయుధమెత్తను. యాచమనాయఁడుగారు, జగ్గరాయఁడను రాజద్రోహిపై దండెత్తినచో వారికార్యసాధనమునకై నా శక్తి నర్పింతును. అన్యజాతివాఁడనని నా వచనమునందేసందేహము లేకుండ. [కూర్చుండును]

యాచమ:— చాందుఖాన్ గారు! మీరాకచే మా రాజుగారత్యంతసంతోషమందినారు. మీరే చేతినన్నుఁ గొనితూఁగినందులకు కృతజ్ఞులమైయున్న వాఁడను. [నాయకులారా] ఈ చాందుఖాన్ గారు మనదీవిని మనలలో నెంచుకొనుటకు యుక్తమైనదేమియు లేదు. సరళస్వభావశూరులగు వీరిదర్శనము, మా కార్యానేఖరమునకును సూచకమనిపుణముగ నమ్మవలెను. కార్యాలోచనము నకు నీదినమున వేళమీఱినది. మఱియొక దినమున మనమెల్లరము గలసి యావిషయమాలోచింతము. మీరందఱు గృహములకు వెళ్లనగును.

[అందఱు నాయకులు నిష్క్రమింతురు.]

భటులారా! మీరు వెళ్లి దూరమున నుండుడి. [చాందుఖానును జూచి] ఖానుగారు! మీచెల్లెలిని మాచితిరియా. ఇప్పుడు మీతమ్ముఁడయినది.

కుముదిని:— అన్నయ్యా! నా యుపకారము సేయుచున్నవారు. నలుగురుండు నప్పుడు నేనేల నిజరూపమున రావలెనని పురుషవేషము ధరించినాను. అన్నయ్యా! క్షేమమా.

చాందుఖాన్:— క్షేమము. దైవయోగమున నీదర్శనము మరలలభించెను.

యాచమ:— మిత్రమా! నీ చెల్లెలినాయొక్క సంపత్తివలన నా శ్రీరామచంద్రమూర్తి యంకురము లభించుట కారణమయ్యెను.

చాంద్‌ఖాన్:— [illegible]

యాచమ:— చాకలిదైనకాతుదూతి ఖావలివాంద్రను గను బామిబట్టి యీమాటలలో రాజపుత్రుని తెచ్చెను.

చాంద:— ఔరా స్త్రీసాహసము. ఈవనితారత్నమును నా చెల్లెలనిభావించి గౌరవించెదను.

యాచ:— చాందుఖాన్‌గారూ!

చ. కటకట యేమి సేయుదును కర్ణమిదేయవితోఁప దేమియున్
గుటిలదురాశయుల్ ఖలులు, కుంభినిధర్మనుఁ గానరుంచి, యే
యుటమటలుంతురో మఱియసాయువడంతురో దారపుత్రులన్
కటికలఁబోల్చి మూరులయికంతమునెంతురో! చింతఁజిక్కితిన్.

నా మానసమున కించుకయైనను సమాధానము లేదు. మా దొరగారు చెఱలోఁ జిక్కి యా ఖలులొనరించు చెడుపులెన్ని గుడుచుచున్నవారో? ముందా రాజద్రోహులు మా రాజుగారిని వంచింప యత్నింతురేమో కదా? అట్టిపనికి వెనుదీయరా క్రూరులు. అంతటి కార్యము కాక మును పేయుద్ధమొనరించి జయమార్జింపవలెను. జయమార్జించుటకు బలతారతమ్యం బాలోచింపవలసినదిగనున్నది. మనదిక్కున నిపుడు కూడినసేనకంటెను రెండింతలసేన యా జగరాయనివద్దనున్నది. వైరిగ వానికి స్థానబలమున్నది. మా రాజుగారి ప్రాణాయువు నాకికర గతమైనది. ఇట్టిస్థితిలో నాతురపడి ఘనమొనరించినకార్యము వ్యర్థమగుసేమో యని భయమగుచున్నది. ప్రారంభమున, రాజుగారి బంధవిమోచన మవశ్యకము. ఈ విచారమెన్ని దినములు? ఆలోచన యెన్ని దినములు? ఈ కార్యసాధనమందు విలంబము సేయ సహింపఁజాలను. అనన్యగతికుఁడను నీ రాజపుత్రుని నీ వశమొనరించినాను. వానిఁ గాపాడు భారము నీయది. నేను నా సేనం గూడి యుద్ధమునకుఁ బోయెద. ఫలితార్థమెట్టులైనఁ గానిమ్ము.

చాంద:— ప్రియమిత్రమా! నీ హితమునందు నా ప్రాణమైన నర్పించుటకు నేను సిద్ధుఁడనై యున్నాను. మీ దొరగారి బంధవిమోచనమునకు నేఁ బ్రయత్నించెద. నీవా విషయమున నిశ్చింతుఁడవై యుండవచ్చును. ఈ నీ మిత్రుఁడు చాందుఖాన్ మోసకాఁడుకాఁడు. విశ్వాసఘాతకుఁడు కాఁడు. స్వార్థసాధకుఁడు కాఁడు. పరహింసకుఁడు కాఁడు. ఈ నుడి నమ్ముము. జగరాయనిఁ జేరి నీకార్యమును సాధించెదను.

యాచ:— మిత్రమా! నీ మాటలపైనాకు సంపూర్ణ విశ్వాసమున్నదిగాని నీకు శ్రమయిచ్చుటకు నేనిపుడిష్ట పడను.

కుముది:— అన్నయ్యా! కఠినప్రయాణములొనరించి యలసి నేఁడే వచ్చితివి. అపుడే మఱల నీకేల యీకష్టము,

గీ. అలసితివి నీవు కఠినప్రయాణమునను
మఱలఁ బయనమ్మదేల నామనవి వినుము
కొన్ని దినములు నిలువుమా, యన్న నీవు
దలఁచినంతటి కార్యంబు సలుపఁగలవు.

చాంద:— అమ్మా! నీవు నా చెల్లెలవైతివిగాని నీయన్న నీకే వస్త్రాభరణములియ్యఁజాలక యున్నవాఁడను. కాన నీవతి చింతనుఁ బాసి మీరిరువురు దంపతులు సుఖమునను(ండుట) కనులారఁగని సంతసించెద. అనుజ్ఞయిమ్ము. (నాయకుఁడాడి) యాచమనాయకా! చంద్రగిరికి రెండుకోసులలో నీ సేనసంతయును గూర్చుకొని నీవు సిద్ధముగ నుండుము.

యాచ:— మిత్రమా! నీ యానతిరీతి వర్తిల్లెద.

చాంద:— అటులయిన రండు. (నిష్క్రమణము)

పంచమరంగము.

చంద్రగిరి యాస్థానము.

జగరాయఁడు - ఇరుగనాయక - చాందుఖాన్ - ఇతరనాయకులు.

ఇరుగనా:— జగరాయలవారూ, మన దిగరాజపుత్రుని గోలుపోయిన నాటినుండియుఁ దమకు స్వాస్థ్యము తప్పినది. కార్యములందౌదాసీన్యము హెచ్చినది. మీయౌదాసీన్యముఁ జూచి పలువురు సామంతనాయకులు యాచమనాయని పక్షమవలంబించిరి. ఇటులైన మాకు క్షేమమెట్లు లౌనఁగూడును?

జగరా:— మిత్రమా. నీవు పలికినకారణముగాక నా చింతకు మఱియొక కారణముగలదు. విచార శూన్యుఁడనయి వీరాధివీరుఁడగు దుర్గప్పనాయకు నిఁదలిచితి. ఒకేవ్రతమంచానుభవముఁగల నేను మూర్ఖబుద్ధియనుసరించితిని. భవితవ్యమెటులగునో తెలియకున్నది.

ఇరుగ:— జగరాయా! మించిపోయినపనికిఁ జింతించి ప్రయోజనంబేమి? దుర్గప్పనాయకునంతటి సత్త్వశాలి మనపక్షమునకు వచ్చునటులున్నది. తాము సమ్మతింతురేని పిలిపించి తెచ్చెద.

జగరా:— వనవైరియగు యాచమనాయఁడు దుర్గప్పనాయకునికిఁ జుట్టమగువారు [illegible]లో లేడు.

ఇరుగ:— నా బలుకు సత్త్వశాలి మహమ్మదీయజాతివాఁడు. బిజాపూరు సుల్తాను సేనాధిపతి. అతని పేరు చాందుఖాన్. అతఁడు యాచమనాయని యాశ్రయముఁ గోరి పోయియుండెనఁట. హిందూసేనాధిపతుల యాజ్ఞాబద్ధుఁడయి యుండవలెననియును రాజునకు హిందువులమర్యాదరీతిగ సాష్టాంగనమస్కారమొనర్పవలెననియును యాచమనాయఁడడిగెనఁట. దానికతఁడు సమ్మతింపక యిటువచ్చినాఁడు.

జగరా:— చాందుఖాన్ నాకును తెలియునని [illegible]. అట్టి సేనాధిపతిని పాదుషా యేలవదలెనో తెలియదు. ఇందేమో దోషమున్నదని నేనూహించెద.

ఇరుగ:— ఈ సేనాధిపతి యాచమనాయనిఁ దుంగభద్రాతీరమునఁ బట్టి వదిలెనని పాదుషాకు కోపము వచ్చి దేశమునుండి తరిమెనఁట. నిన్నటిదినము ఖాన్ నాకీ వార్తఁ దెలిపెను. అతఁడు స్వాతంత్ర్యప్రియుఁడు. మనకు సేనావృత్తి కావలెను. ఈ రెంటికిని సంబంధము కుదురునాయన్ని సందియించుచున్నాను.

జగరా:— మిత్రమా! కార్యమునకుఁ [illegible] వానినిప్పుడు [illegible]. కార్యానంతరము చూచి కొందము. వానినిఁ బిలిపింపుము.

(చాందుఖానును విడిచికొని ఖాజా నిరుగనాతఁడుపోవును.)

1-నాయక:— మునల్మానులు ఘాతుకులు. మనమర్మములు దెలిసికొనిపోవ నిచటికివచ్చియుందురు. వీరిని నమ్ముట చెడుగు.

2-నాయక:— మునల్మానులలోఁ బ్రామాణికు లెందఱోయుందురు. సామాన్యముగజాతి దూషణము కూడదు. మంచి చెడుగుణములన్ని జాతులందునుగలవు.

3-నాయక:— హిందువునకుఁ దొడ్పడిన కాఫరువీఁడని పాదుషా దేశభ్రష్టునిఁ గావించియుండును. తురకదొరలనుఁ జేరలజ్జించి వాఁడు హిందువుల యాశ్రయముఁ గోరుచుండవచ్చును.

(చాందుఖాన్ బ్రవేశించి సింహాసనమునకుదలవంచి పీఠముపైఁ గూర్చుండును.)

జగరాయ:— వీరవరా! చాందుఖాన్; మీ యాగమము మాకెల్లరకు సంతోషదాయకము. మీ వృత్తాంతమంతయును మాసేనానివలనవిని సంతసించితిమి. రాజద్రోహియగు యాచమనాయఁడు నినుఁబోలు వీరాధివీరుని సాహాయ్యమును దిరస్కరించినది మా సుదైవమేను. హిందువులును మునల్మానులును గొన్నిసమయములందు సంబంధబాంధవ్యము గల్పించుకొనుట పరంపరాగత సాంప్రదాయకముగనున్నది కావున మీరు మాకేమి పెరవారుగారు. కావున మీరు రాయలవారి సరసఁజేరి త్రికరణపూర్వకముగ రాయలవారికిసాహాయ్యమొనర్పవలయును.

చాందు:— (లేచినిలచి) జగరాయులవారూ! నన్నింతగ గౌరవించినందులకు నాకు సంతోషమైనది. రాయలవారిసరసఁ బనిఁజేయుటకు నేను సిద్ధుఁడను. అయితే నాకుఁ గొన్ని నియమములున్నవి. వానికి మీరు సమ్మతించి గావింతురేని నే రాయలవారి సేవకుఁడనయ్యెదను. ఆ నిబంధనము లెవ్వియన:—

1. బీజాపురము పాదుషా, నా స్వామియగు కారణమున వారికి విరుద్ధముగ నా శస్త్రముబెత్తను.
2. నాకు నప్పగించిన కార్యమునందు నాకే సర్వస్వాతంత్ర్యముండవలెనుగాని నాపై మఱియొకరి యధికారముండఁగూడదు.
3. రణరంగమున నేఁ జెఱఁబట్టినవారియొక్క యోగక్షేమమును వారి శిక్షానిర్ణయమును నా సమ్మతిపైననే కావలయును.
4. వైరులసొమ్ములు భాగించువిషయములో నైతము నేనే స్వతంత్రుఁడనుగ నుండవలెను.
5. మహమ్మదీయుల ధర్మమునందొక దైవమునకుఁదప్ప నన్యులకు సాష్టాంగనమస్కారముచేయఁగూడదని యున్నది. కావున రాయలవారికి నేను సాష్టాంగనమస్కారములొనర్పను. ఈ నిబంధనలు మీకు సమర్పకమయ్యెనేని సేవకావృత్తికి నే సమ్మతించెద. కాదేని సెలవిచ్చిన నే నన్యుల నాశ్రయించెదను.

జగరా:— చాందుఖాన్ గారూ! మీ నిబంధనలన్నిటికిని నే సమ్మతించినాను. ఆకుముదిని రాజపుత్రునిఁ గొనిపోయిననాటినుండియును నాకునధికక్లేశము కలమయినది. ప్రారంభమున మీసాహసపరాక్రమములెల్లవెచ్చించి వారినిఁబట్టితెచ్చి నాయెదుటనుంచితిరేని మీ సంపూర్ణనమ్మక ముంచుటయగాక రాజ్యమునందు భూరిగౌరవనీయముగు పదవి నిచ్చెదను.

చాందు:— జగరాయులవారూ! నా కార్యమునకు నొక నారిని నొక బాలకుని బట్టితెచ్చుట యధికమూ? ఒకనెలలో నప్పని నొనరించి మీ యెదుట సంతసంబుగూర్చెద. నాసేన కొంచముగనున్నది. దానికి సాహాయ్యముగ రెండువేలసేననియ్యుఁడి.

([illegible]) [illegible]

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము.

1519

చతుర్థాంకము - ప్రథమరంగము.

యాచమనాయనిశిబిరము - అడవి.

యాచమనాయఁడు - కుముదిని - చాందుఖాన్.

యాచమ:— చాందుఖాన్ గారూ! ఏమియచ్చెరువిది? అర్ధరాత్రంబునవచ్చితిరి?

చాందుఖాన్:— నాయఁడుగారూ! అచ్చటజరిగినవృత్తాంతంబులన్నియును మీకునప్పుడప్పుడు దెలియఁజేయుచుంటినిగదా. నాశిబిరమునుండి చెఱలోనికి సురంగముచేయుచని యింకనాల్గు దినంబులలో ముగియనగును. జగరాయఁడు నన్నుఁ జూచినపుడంతయును కుముదినిని రాజపుత్రునిఁ జెఱఁబట్టు విషయమేమాటలాడుచున్నవాఁడు. దానికినపిరియే కలవరింతయయినది. ఆఖలుఁడుతానిచ్చినవాగ్దానము సెలుపకవీరి నవమానపఱపయత్నించుచనునదినిజము. వీరిమర్యాదకునించుకయయినను గొఱఁతరానటుల సలిపెదనని నా ధైర్యము. అచటినాయకులందఱును బెద్దలాజ్ఞించిన వైభవమునుభవించుచు గర్వమున విఱ్ఱవీఁగినారు గాని శౌర్యమును జాడశూన్యమైనది. నాసేనతో నేవారినియుది ముట్టింపఁగలనను ధైర్యమునాకున్నది. ఇపుడుసింహాసనాధీశుఁడెవఁడయినది వారిలోఁ గొందఱికిఁ దెలుసును. వీరినరసింగరాయనిపై సేనలోబలువురికి గౌరవబుద్ధియున్నది. కావున వీరియుద్రగినివారికంట పేయుట, మనకార్యమునకు శ్రేయమునిసాధనమనినాకుఁ దోఁచుచున్నది ఈ యల్లరిలో రాజుగారిని గుటుంబసమేతముగసులభముగ వెలిఁదీయనగును. కోటకావలివారినిఁ గొందఱిని సేనులో బఱచికొన్నాను.

యాచమ:— సర్వమునిజమగునుగాని కుముదిని నేమిసేయుదురో? రాజపుత్రునిమఱలఁగారనుందురో యనిభయమగుచున్నది. అటులయిన నేనునుకూరు వేషంబునవచ్చెద.

కుముదిని:— మీరెటులవచ్చినను మిమ్ముగుర్తింతురు కార్యముచెడును.

చాందుఖాన్:— చెల్లెలా. నిన్నుఁ జెఱఁబట్టు విధముదోఁపకయున్నది.

కుముదిని:— దానికేలయింతటియాలోచన? ప్రతిశుక్రవారమును వేఁటకుఁబోవునది మర్యాదగనున్నది. అట్టిసమయమున మృగయావినోదమునం బడినేనునురాజపుత్త్రుఁడును నీవుండిన సంకేతస్థలమునకువత్తుము. నీవుమమ్ముఁబట్టి మానాథయమొసంగి కొనిపొమ్ము. నీవభయమొసఁగి నవార్తయా ద్రోహికిఁ దెలియనిమ్ము.

చాందుఖాన్:— చెల్లెలా! బుద్ధిముంగిటఁబురుషులబుద్ధి దిగఁదీయవలసిననేను. రేపుపాడ్యమీ శుక్రవారమే సంకేతనదిము. నాయఁడుగారూ! కార్యమెటుపోయి యెటువచ్చునో గాని మీరుమీసేవతోఁ గోటకునకని [illegible] ఎవరికిఁదెలియకుండ

విడఁటకివచ్చితాను పోవలయునా? సురంగముత్రోవ్వఁబడినది భద్రముగనాచర్పవలెను.

పోయివచ్చెద.

యాచమ:— ప్రేయసీ. ఎంతటిసాహసకార్యమునకు నీవు బయలుదేరితివి? అచ్చటివారందఱు దుర్మార్గులు.

కుముదిని:— నాథా! ఢిల్లీకి వీరనరసింగరాయని కూఁతురుకీర్తిరాలు మానరక్షణమునకు ఋషుల సంపూర్ణానుగ్రహమున్నది. నను రక్షించిన ఋషివర్యుఁడు సదాకాలము నాకు తోడ్పడుటకున్నవాఁడు.

కం. పిల్లలఁ గాచెడు పులిబలె
పుల్లసరోజాక్షులెందు భూరిగమానం
బెల్లపుడుఁ గాచికొని, తమ
యుల్లంబున సంతసించు చుందురు నాథా.

యాచమ:— వనితార్నమా; నీవిరాజపుత్రునిపాలిదైవము నీకుఁదెలుపవలసిన విషయమేమున్నది. రమ్ము పోవుదము. (నిష్క్రమణము.)

ద్వితీయ రంగము.

అడవి.

యాచమనాయఁడు - వేటకాండ్రు - కుముదిని - రాజపుత్రుఁడు.
చాందుఖాన్ - వాని సేన.

చాందుఖాన్:—(తనసేనతోనొకచోటఁ దాఁగియుండును. వేటకాండ్రు వేటాడుచుందురు. యాచమనాయఁడొకమృగమును వెంబడించి యొకదిక్కునకుఁ బోవును. కుముదినియును రాజపుత్రుఁడును మఱియొకదిక్కునకనఁగా చాందుఖాన్ యుండుదిక్కునకుఁబోవ సంకేతముచేసిగవత్తురు. చాందుఖాన్ వారిని పట్టికొని.)

చాందు:—(కుముదినిఁజూచి) అమ్మా: నీవు బుద్ధిమంతురాలవు కావున దూరాలోచనచేసి నామాటల కొలిగనడచికొనుము. జగరాయనిసేవకుఁడగు నేను రాజపుత్రుని నిన్ను బట్టను నిశ్చయించినవాఁడనై బయల్వెడలుచుంటిని. దైవయోగమున నేఁడు నాప్రయత్నము ఫలీకరించెను. నీవు చంచలతనుమాని చంద్రగిరి దాఁటిపట్టుము. మీదేహములకు నపాయము కానట్టులను, మీమర్యాదకుఁ గుందు రానట్టులను, నేఁజూచికొనియెద. జాజాగ్జ్ఞానము మన్నము. వచనమునకు భంగముకలుగు సమయమున నారుధిరములో నాశరీరము మునిఁగిపోవును మీకపుఁడే మానము. దీనికినను వెంబడించిన యీవీరులెల్లరు సాక్షులుగనుందురు.

కుముది:— (వైమాటలకు నన్నసమాధానమునగపఱచి నిట్టూర్పు విడుచుచు ఁగతించుచు రాజపుత్రునితో నడుచును)

చాందుఖాన్ (సేనఁజూచి) వీరులారా; మీరతివేగమున మీ స్వామియగు జగరాయనికడ నున్నట జరిగినవార్త యంతయును దెలుపుడు రేపటిదినమున నే దర్బారు నెలుపనిందు.

[నిష్క్రమణము.]

తృతీయ రంగము.

చంద్రగిరి యాస్థానము.

చిక్కరాయఁడు - జగరాయఁడు - నాయకులెల్లరు - చాందుఖాన్ - కుముదిని
చిన్నవెంకట్రాయఁడు - యవనసేన.

(సభయంతయును నిండియుండును. వారి వారి పీఠములపై వారు కూర్చునియుందురు. చాందుఖాన్ నొక్కనికిమాత్ర మొకపీఠముంచ బడియుండును.)

(చాందుఖానును రాజచిహ్నములతో చిన్న వెంకటరాయఁడును మునుగుపేసికొని కుముదినియుఁ బ్రవేశింతురు. చాందుఖాన్, మాయపీఠముచెంతనూరి యాగ్రహపడి, చిన్న వెంకటరాయనిఁ తనమునైఁగూర్చుండఁ యమించి. తానొకప్రక్కనను కుముదినియొక ప్రక్కనను నిలిచియుందురు. వీరు సింహాసనాసీనుఁడయిన చిక్కరాయనికి నమస్కరింపరు. అదిగని.)

జగరా:—(ఆగ్రహమునలేచి) ఖాన్ గారూ! బీజాపురము పాదుషాగారి దర్బారునందు గొప్పవా సించికొనిన మీకు దర్బారు మానమర్యాదలు దెలియవా? దర్బారుకువచ్చి సింహాసనస్థుఁడై రాజునకు నమస్కరింపక యుండనగునా? ఈ రాజపుత్రుఁడును గుముదినియును రాజద్రోహులగుకారణమున బహుమానభాగులు కారు. అట్టివారి నీరీతిగ మీరు మన్నించుటఁజూ నాకు సంతాపముగుచున్నది. చెఱఁజిక్కిన యీ రాజపుత్రునకు రాజచిహ్నములేల? యుడుపులేల? ఈ డాంబిక మేల? చాకలియును మైలబట్టలు మోయుచున్న యీ కుమ నికి గౌరవపుముసుఁగేల? ఏమిసిద్ధియిది? ఖాన్ గారూ! మీరు రాజద్రోహులకిట్టి యిట్టి వేల్పాటలు చేయనగునా? ఏమాత్రము విళంబమొనరింపక యీకుముదినికిఁగల ముసుఁ దొలఁగఁజూపుడు. శిక్షింపనర్హులైనందున వీరిరువురినిఁబట్టించి రాయలవారి సన్నిధిఁ దెచ్చి చివాముగాని రాయలవారి సమానస్కంధులబలె మెకరించుటకు వీరిని బహుమానపూర్వ ముగఁ విలిపింపరేము. రాజద్రోహులైన యీ దుష్టులవెన్నంటి ద్రోఁబడుగురుయవ నాయుధపాణులయి లోఁజొచ్చి యల్లరిసేయనేల? ఇట్టి యుద్ధతులగు యవనులు రాయ వారిసేవకు నర్హులుకారు. మిగతమాట లటులుండనిమ్ము. దొంగతనమున రాజపుత్రు న హరించికొని పోయినట్టియుఁ గులహతకులచే దుర్గపునాయకునంతటి ధీరుని వంచి పట్టియు వరమసాహసి కుముదిని తనముసుఁగుఁ దీసివేయనిమ్ము. రాజద్రోహమను నేర దానిపైఁ మోపఁబడెనదిగనుక రాయలవారియెదుట నిలువనిమ్ము. ఈ రాజపుత్రుఁడ బ్రజ్ఞ డుగావున తమ్ముఁడు. వానినిపుడే కారాగృహమునకుఁబంపెదము. కుముదినికి యోగ్యము శిక్షగావించి మేఁతీరవలెను.

చాందు:—(కపలుచు జగరాయనిఁజూచి) రాయలవారూ! నేను రాజదర్బారులోని శిష్టాచారధ ముగావించి యయోగ్యుఁడనైతిని. అయితే మీరు నామనవి మన్నించునటుల మాటయి విశ్వాసఘాతుకబుద్ధిచే మానఖండనమొనర్చుట గొప్పతనమా? యోగ్యమా? విజయనగ ఢిల్లు లెన్నటికిని శిష్టాచారముఁదప్పువారుకారు. శిష్టాచార మొకయుదప్పినయెడల కాఁడవ రును యత్నములేక దానికి భంగముఁగలిగింపఁజూనుదురు, సింహాసనాసీనుఁడైన రా

గారియాజ్ఞ లక్ష్యపెట్టక మీరు కార్యములొనరించుచుండిన, మిగతవారును మీయా గ్రహమే యవలంబించినారు. ఇప్పుడైనను మీకు విన్నవించెద. మీ సేనానాయకుల యెదుటనే నేనీమాననిధికి నే యవమానముఁ గలుగనియ్యనని మాటయిచ్చినాను. నేనిడినవచనమునకు భంగముఁగలుగనటుల జేయుఁడి. రాజపుత్రుని చెఱయందుంచుటయు, గుముదిని మోము ముసుఁగుఁదీయించుటయు క్షాత్రధర్మకృత్యము కాదు. మీరు నాకిడిన వాగ్దానము స్మరించి వారిని శిక్షించు కార్యమును నాకు వదలుఁడి. వారు చంద్రగిరినుండి తప్పించుకొనిపోనటుల నేఁ జూచికొనియెద. మీ హితము సాధింప మీరు పట్టుఁబట్టితిరేని నింమునుండి కలుగు ఫలితార్థమునకు నేఁ బూటకాపును గాదు. పైగంబరుని శిష్యులకు మాటకంటెను ప్రాణములు హెచ్చుగాదు.

గరా:— అయ్యా! హెచ్చుమాటలేల? కుముదిని మోము ముసుఁగుతీయక తప్పదు. దుర్గప్పనాయకుని మోమున కురుఁబూశిచల్లిటుల నది మీమోమునను మంకుఁబూశిదె ముద్రించినట్లున్నది. అది మీచేతఁ జిక్కునదికాదు. మీ పౌరుషము నెఱపుటకు మీ రెంతెనో బట్టితెచ్చి, ఘోషా నైచమున మోసగింపఁదలంచితిరి కాఁబోలు. నీ మాట నేనన్నను. దానిముసుఁగుఁదీయించియే తీరవలెను.

గండు:— నా కరమునఁ గృపాణముండువఱకును నా శరీరమున బ్రాణముండువఱకు నప్పని యొన్నటికిని గాదు. (కత్తిచేతఁబూనును)

గరా:— పట్టినపట్టు నే వదలను. (చేతఁ గత్తిఁబూనును.)

కుముది:— (కోపమున మోము పెట్టిఁజూచి. కనుబొమలు గంటువేసికొని జగరాయునిఁజూచి (ముసుఁగుఁ దీసివేసి)

మ. ఖలదుష్టాత్మక నీచకర్మయిటులన్ గంజాక్షులన్ మానవీ
యల మానంబులు బాపనీకుసగునే హా. పాతకీభూమికిన్
బలువై పుట్టితివీవు మంచిది భలా పాపాత్మ, నీభాగ్యమున్
కులమున్ రాజ్యము బంధుమిత్ర తతియున్ గూలున్ గదా యింతలో.

ఓరీ; రాజద్రోహియగు జగరాయా. ఇదిగో చూడుము, రణరంగమున నీప్రాణములు కాపాడిన వీరనరసింగరాయనిసుత నేనగుదునో కాదో? నీ ప్రాణము పాలిన్నృత్య ప్రాయుఁడుగ నుండు యాచకునాయని వీరసతినగుదునో కాదో? చక్కఁగఁజూడుము? గద్దలె నేండ్లు వచ్చెను గాని నీకు బుద్ధిగాదాయె. పతివ్రతల నవమానమొనర్చునది విజయనగరరాజుల శీలమా? గాక వారియశముపోవు కాలమా? చెఱనున్న వైరులనారుల మోము రాజులే గాదు వారి సేనసైతము జూడ వెఱతురుఁ డునే? అట్టిభీతిమాని యుంపగుల మానభంగమునకు బ్రయత్నించువా స్థానము నాయలవారి యాస్థానమగునా? గో బ్రాహ్మణ స్త్రీ బాలకులఁ జెఱఁబట్ట రాదనిస్మృతులుపలుకవా? గాక నీకది స్మృతికిరాదా? ద్వాదశవర్షములుగల బాలుని మానవలి [illegible] చెఱఁబట్టి శిక్షింపనహంకరించు నీవాతని విజయరాజులనిలిచుట నగుబాటు గాదా? జగరాయా సౌజన్యము వదలి యుద్ధతుఁడవయి, మైలబట్టలుమోయుచాకలయని

[illegible]

మర్యాదపోని కార్యము చేయుట తప్పా? మున్నవను దేవుఁడు కార్యార్థియై గాడిద పట్టఁడా? ఇట్టివిషయమున స్త్రీయగు నేను మూతిపై బారెడు మీసములు మోసికొనిన మీకు ధింపవీపాదమయ్యెడు. కార్యసాధనమునకునై నేను చాకలిదానిగ బాలునపహరించికొని పనపుడు పౌరుషవంతులగు తామెత్తు బాహుబలమే గుహాలోఁ దాఁచియుంచితిరి? దుర్గప్పనాయకునివంచించితినని వచించితిరి. మత్సరబుద్ధి చేఁ బరుల సుగుణములు దూషించు మీరెంత? పరులగుణలేశమైనను బ్యాతంబుగఁ జూచి భాషించు దుర్గప్పనాయకులవారెంత అట్టి న్యాయపురుషుని పేరైన నుచ్చరింప మీకు యోగ్యత కలదా? అట్టి నర్మాత్ముఁడు మీ యవివేకమునుఁ జూడఁజాలక దుర్జనులసంగతి దూషణీయమని దూరము పోయెను? జగరాయా? వివేకము లేని నీతో మాటలాడి ప్రయోజనంబేమి? [సభ్యులనుఁజూచి] వీరశిరోమణులారా? ఈ జగరాయని పౌరుషప్రలాపములు మీరు వింటిరిగదా? మేము రాజద్రోహులమా? మరణోన్ముఖుఁడైన వెంకటరాజుగారి శాసనము నిరాకరించి యిచ్ఛానుసారము నడచికొను తాను రాజభక్తుఁడట. మీరందఱు నా తోఁబుట్టువులనియును బాల్యమున నన్ను లాలించినవారనియును స్వతంత్రించి మీతో రెండు మాటలాడఁబూనెద. దయతో లాలింపుడి. ఈ చాందుఖాన్ గారు నమ్మ మోసగించి చెఱఁబట్టి తెచ్చినారు. మా జీవమునకు నే యపాయమున్న మా మర్యాదకు నే కొఱంతయుఁ రానటుల జేయుదునని మీ సేనసమక్షమున వచనమిచ్చి విడిపించికొనివచ్చినారు. వారట్టు వచనమియ్యరేని ప్రాణము నైన వదలుచుంటిమి గాని చెఱఁజిక్కుచుంటిమియా? ఇఁక నే నిచట నిలువఁజాలను. తాతలగునట్టియు నా తండ్రిమిత్రులగు నట్టియు మీరు నా మర్యాదభంగమునకు రానటుల రక్షింపుఁడి.

జగ్గా:— (కోపమునలేచి) పలువాఁ తులువవలుకలువలువల్కితివి. నే నోర్చితిని. ఇఁకనైనను బుద్ధిఁ దెచ్చికొని రాయలవారికి నమస్కరించి కారాగృహము ప్రవేశింపుము. కాదేని [illegible] స్త్రీవని లక్ష్యపెట్టక నీ ప్రాణములఁ దీసెదను.

కుముది:— ఓరీ నీచా; జగరాయా! రాయలవారికి నమస్కరింపుమని పలికితివి. రాయలవారెవరు? ఆ సింహాసనముపైఁ గూర్చున్న బాలుఁడు బ్రాహ్మణబాలుఁడని నమస్కరించెదనుగాని క్షత్రియుఁ రాజని నే నమస్కరింపను. నిజమైన రాజీ బాలుఁడు.

జగ:— (ఆగ్రహమునలేచి కత్తిదూసి) వీనివంచకిని నిప్పుడే చంపెద.(అనుచు ముందడుగిడుచున్నను)

చిన్న వెం:— (కత్తిఁదూసి)

కం. జగరాయా తలపాగురా!
మగవాడవనుచు నిలుడుమగువను గత్తిన్
దెగవేయఁగ యత్నింతురె
తగవగునే యిద్దిక్షాత్ర ధర్మంబగునే.

ఓరీ; జగరాయా! నీకేమి తలపాగరా! అబలపైఁ గేలెత్తుట ధర్మమా? బాలుఁడైన [illegible]

[illegible]

:— శూరవరులారా! యోచించిరియా; క్షత్రియపరాక్రమము. బాలుఁడైనను గెలఁ కృపాణమూని ధైర్యమున బలవంతుని నెదిరించుచున్నవాఁడు. సింహాసనాసీనుండయిన బాలుండు బ్రాహ్మణుఁడు కావున కేవల సాత్త్విక స్వభావముననున్నవాఁడు. మీరే రాజును గొలువవలెనో క్షత్రియకుమారులగు మీరు యోచింపుడి. అన్నయ్యలారా! నా పతిసన్నిధికి నేఁ బోయిన పిదప మీరక్షణ కవచంబునిచ్చి నన్నుఁబంపుడి. (అనుచు రాజకుమారునింగూడి నిర్గమిష్యత్తుగ వెళ్లును. చాందుఖానును యవనసేనయు వారిని వెంబడించును.)

శా:— వీరవరులారా! భీతివిడిచిబట్టి చెఱనుంపుడి.

(నాయకులంతయును దలవంచికొనియుందురు)

నాయకులారా! మీరాకమునదిని మోమున్ఁజూచి సిగ్గుపడితిని. మీమీ గృహములకుఁబొండు.

(నాయకులు నిష్క్రమింతురు.)

(చెలికావలివాండ్రు ప్రవేశించి)

జెకా:—(వందనమొనర్చి) స్వామీ! నేటిప్రాతఃకాలమున చెఱసాలచుట్టును దిరుగుచూడ నొక చోట మాకాళ్లు దిగఁబడెను. దానిని శోధింప ఖాన్‌గారి శిబిరమునుండి రాజుగారినుంచిన చెఱసాలకుఁ బోవు సురంగమేర్పడియుండెను. లోనికిఁబోయిచూడ యవనులైనవారు రాజుగారితో మాటలాడుచుండిరి. వారినప్రశ్నఁ ఖండించి యచటఁ గొందరినిఁగావలియుంచి తమకీ సమాచారమును దెలుపవచ్చితిమి.

శ్రీ:—(ఆగ్రహము నభినయించుచు) ఆ ద్రోహి చాందుఖానుకృత్యమిది. నన్నిట్లు మోసపోతిమి. రంగరాయఁడు ప్రాణమున నుండుటవలనఁగదా యిన్ని మోసములకు మనము గురియగుట. నకుటుంబముగ వానిని సంహరించినచో నొక బాలుఁడు మనకేమిసేయును. (తనతమ్ముఁడగు చిన్నవోబళునిఁజూచి) సోదరా! శత్రుసంహారకార్యమున యమునంతటివాఁడవు. నీవు కొంతసేనతోఁ వెలుదూరి రంగరాజును కుటుంబసమేతముగఁ జంపిరమ్ము.

వెం:— జగరాయా! ఇటులొనరించుట హితకరముగాదు.

శ్రీరా:— సేనాపతీ! నీవుచెప్పునది నిజమేను. అయితే యీ కలియుగమునందుఁ జెవులోఁ దుర్నీతికము దూష్యతచో నేకార్యమును సాధింపనేరము. రాజకార్యమున మోసము నన్యాయము నవకృతము. పూర్వము సుయోధనుఁడు తాతను నాచార్యులను బంధుమిత్రాదులును గటికవానిఁబలె సంహరించి రాజ్యమునుగడింపఁడా? శిఖండిని ముందుంచుకొని భీష్ముని నోడింపఁడా? ధర్మరాజంతటివాఁడు ద్రోణాచార్యులతో నబద్ధమాడఁడా? పాండవజయార్థము శ్రీకృష్ణుఁడు కర్ణదుర్యోధనులను వంచింపఁడా? ప్రారంభమున నాచరించు కుటిలనీతితోఁగూడినది. కలియుగమున బలవంతియును మోసమనునన్నది. బలవంతుఁడు దుర్బలునను వశింపఁజేసిరయె రాజగుట. కావున నీకార్యమునకు నీవొడ్డపడకు. రమ్ము. పోదము.

[నిష్క్రమింతురు.]

చతుర్థరంగము.

చెఱసాల.

రాజు చిక్కరాయ (రెండవరంగరాజు) రాణి వీరనరసింగరాయఁడు.

ముద్దురంగమ్మ - దేవరాయ - నాగలాంబిక కోడలు కుప్పమ్మ - చిన్నవోబళి.

సేనమంత్రుల భటులు.

చిక్కరా:— ప్రేయసీ! నిన్నరాత్రిజరిగిన ఘోరకృత్యము తెల్లను స్మరించినట్టెల్ల నా మదియందేదోయొక విషమగు భయముద్భవిల్లుచున్నది. మనదుర్దైవమెంత యగానయున్నదియో చూడుము. రాజభక్తి సంపూర్ణముగాఁగల యాచమనాయఁడను శూరవరుఁడు మన బాధవిమోచనకై సలిపిన సాహసమంతయును నొక్కక్షణమున వ్యర్థమాయెను.

సీ. భవభయపరిహార, పన్నగాధిపహార,
నిగమసౌధవిహార నిర్వికార
రవిచంద్రపావక పవనబలాద్యష్ట
మూర్తిప్రకాశ, శ్రితార్తినాశ
త్రిపురసురాంతకా త్రిదశావనా యీశ
శంకర సతిపతి చంద్రమౌళి
భాస్కర హిమకర పావకలోచనా,
యఘదూర యీశ్వర యప్రమేయ

గీ. అంతకాంతక, యవ్యయ, యాదిదేవ,
ప్రమథగణనాథ, భూతేశ, పరమపురుష
నిత్య, నిరుపమ, నిరవద్య, నిగమవేద్య,
నిన్ను భజియింతు నిరతము నన్నుఁబ్రోవ.

రాణి:— నాథా! కానున్నది కాకతప్పునా? విధాతవ్రాఁత మనుజుఁడు దిద్దివేయఁగలఁడా? సర్వమునకు దైవమున్నాఁడు. దైవప్రార్థనమే మనకవలము. కావున దేవునిఁ బ్రార్థింతుము.

[అందఱుఁగూడి శివస్తుతి యొనర్తురు.]

సీ. శరణోహమని యెవ సర్వలోకాతీత
శరణాగతుల మహాకరుణానిధికి
ఆచరించెద నతులఘవిమోచనకర
లోచనామృత శ్రితసేవకునకు
వందనంబిడెద నావందితనందారు
బృందునకును గుణానందునకును
కరములు మోడ్చెదఁ గమనీయగుణగణా
కరునకు ఖలనాశకరునకిపుడు

గీ. మ్రొక్కులిడెద నెవండు ముజ్జగంబులు నేలు
నొక్కడయిన, నొక్క యక్కరమైన
సూక్ష్మముగను నిలిచి స్థూలమై వెలిసెడు
వానికిపుడు పాపహారి కెపుడు.

[అందరు నమస్కరింతురు]

(చిన్న ఓబరాజును భటులును విచ్చుకత్తులతోఁ బ్రవేశింతురు.)

చిక్కరా:— [వారినిఁజూచి భీతిల్లి] వీరాగ్రణీ. ఓబళానాయకా. ఇదేమి! అకాలమున నీవేల వచ్చితివి? ఈ భటులేల? ఈ విచ్చుకత్తులేల?

ఓబళ:— నీచాధమా: మిమ్ము నెల్లనొక్కటిగ సంహరించుటకు.

చిక్కరా:— నాయకా: మేమేమి తప్పొనర్చితిమి? ఇతరులనుండి కలిగిన తొందరలకు మేమెట్టు పాత్రులగుదుము. నేనే పాపమెఱుంగను. మమ్ము సంహరింపకు. దయచేసి తులాలో మార్చుడీ.

చి॥ఓబళ:— రంగరాయా! నీతో మాటలాడ నేనిచ్చయింపను? సకుటుంబముగ నిన్ను సంహరింప రాజాజ్ఞ యయినది కావున శీఘ్రముగ నాత్మహత్యగావించుకొమ్ము. ఈ దేశీకరవారమునకు నాహుతిగమ్ము.

చిక్క:— ఓబళనాయకా! నాకు స్వర్గావాదొరతనమువలదు. నా సుతులకును వలదు. మేమెచటనైనను సేవకులమై బ్రతికెదము. ప్రారంభముననే యీ రాజపట్టమును నిరాకరించిన నాకు మరల నా సౌభాగ్యమందు బుద్ధిపుట్టునా? స్వంతపరాక్రమంబునఁ దొరతన మార్జించిన లేకున్న దొరతనము దక్కునా? ... గోప్యము నా మదిని యెటులను ముంచబోవు వారికి దక్కునా? బలాత్కారము వలదు. నాకంఠమునకు దానిఁ జుట్టితిరి. ఇది నా సేవకులకు ... సోదరునకు చెప్పి నాకు జీవదానమిప్పింపుము.

యవంశమునకుఁ గళంకముఁ దెచ్చుటకంటెను చచ్చుట మేలు. కావున సత్వరలో నాత్మహత్యఁ జేసికొనుము.

వీరనర:— నాయనా! ఈ యవమానమును నంతగ వేఁడికొనుచుండెదవేల? వేటకానికి పోకముగ్రైదయుఁ గలుగునా? కటికకు గోర్కెలైనఁ గరుణ గలుగునా? (ఓబరునిఁజూచి) ఓరీ: ఓబళా! నిరాయుధుఁడను నేను నాయోధుఁడవు నీవు. మల్లయుద్ధమొనర్తము రమ్ము నీపొగరడఁచెద. (నాయన్ననుఁజూచి) పేడితనము వీడుము మల్లయుద్ధమునకు సమ్మతింపఁడేమి, పరాధీనులును నిరాయుధులును నగు మనకు నాత్మహత్యయే హితము త్వరల చేఁజావనేల? పుట్టినవారుగిట్టుట సిద్ధము. విజయనగర సింహాసనమెక్కిన రాజులనేకులు చావకయుందురా? మనము నుజచ్చువారమేను ఈనీచునిఁ వేఁడికొననేల? (ఓబరునిఁజూచి) ఓరీ నీచా; ఓబళా; మరణమునకు సిద్ధులమైయున్నవారమైనను లెక్కఁజేసిన ప్రయోజనమేమి? సంహరింపుమురమ్ము.

చిక్కరా:— నాయనా: నిలు. నిలు. పుత్రశోకదుఃఖమీమదదృష్టునకుఁ గలుగనియ్యకు. ఓరీ ఓబళా! ఏదీ కృపాణమిమ్ము. ఆత్మహత్యకు సిద్ధపడి నిలచినాను.

చ. అడవులనుంబోలెఁ బుట్టి మఱియంతనెలేచియు మున్గుకైవడిన్
కలుములు వచ్చుఁబోవు, మఱిఁగల్గినను, నెంతటివానికైన జః
చలములుగావె యిట్టియు నిజమ్ముగనిన స్మృతులు వారి నెన్న మూ
ర్ఖులు, కలలోనికల్మలను గొల్లలఁజేసెడివారు పో, ధరన్.

[చిన్న ఓబరాజు ఖడ్గమిచ్చును. చిక్కరాయఁడు చేఁబట్టును.]

రాణి:— నాథా! నిలు. నిలు. పాదములపై బడెద. నీ ప్రాణప్రియకు వైధవ్యకళంకమంటనటు లనుగ్రహింపుము. అమ్మా తుప్పమ్మా! ఈ శిల్లను నాగలాంబిక నెత్తికొనుము. పతిచరణములకు నా శిరఃకమలమర్పించి ధన్యనగు సమయమున నీ గుప్పున నన్నుఁ గౌగలించినటు. [అనుచు ముద్దిడి దూరమంపును]

[అందఱు నేత్తురు.]

రంగరా:— ప్రేయసీ! అగ్నిసాక్షిగ నా పాణిగ్రహణము నొనర్చిన నీవు పతీధర్మమును దప్పక యర్థాంగియన నాకుము సార్థకపఱచితివి. రాజపుత్రివగు నీవు నా సహవాసముచేఁ గష్టమనుభవించి, చెఱంజిక్కి దుర్మరణప్రాప్తికి గుఱియైతివి. అకటకటా! ఎంతటి నిర్దయుఁడను. ఎంతటి హతభాగ్యుఁడను నేను. ప్రియా! రమ్ము ముందరికి. మున్నును నీ నమ్మినాము. ఇపుడు నీ ప్రేమబంధము. దూరము నీకెర్తను. చేరుము స్వర్గలోకము. కోరుము నీ దైవమును.

రాణి:— ప్రాణనాథా! ప్రత్యక్షమై స్వామి పుండరీకమై చేతఁ ఖడ్గమును ధరించి స్వర్గమునకు దారిఁ జూపుదు నీవు నిలిచియుండ వేఱుదైవమును నేఁగోరనేల? నా యనాథ్య దైవము యొక్క

చరణములివియేను. ఈచరణములు నా శిరశ్శకలములచే నలంకరింపఁబడగలవు. నాశిరంబుఁ దునుము.

ఉ. దాశరథిరమ్ముఁ ద్రెంపుము యుదారపవిత్ర చరిత్ర నే నమ
స్కారమొనర్తునీకు మదిసందియమేల! విరుద్ధధర్మమిం
దారయఁ గానరాదు పతిమానవతి మీఱను నేను వైరమే
దారుణఖడ్గ ధారకును దర్పణమిమ్ము మదీయరక్తముల్.

[నాగలాంబ అమ్మాయని యేడ్చును.]

రంగ:— శ్రేయసీ! నీ ముహూర్తము భయపడుచున్నది. రవ్వంత ప్రక్కకు. [ప్రక్కకునెలిపి శిరఃఖండనము చేయును] ఆవేశమున వెలికివచ్చి ముద్దరంగమ్మను ప్రక్కకుఁద్రిప్పి చంపును. అంతటిని నరికించుము] ఓరీ! నీచాధమా! వోఁబళా ఈ కసుగందు నాగలాంబను నేఁ జంపఁజాలను. నీవే చంపుము.

ఓబళుఁడు:—[ఏడ్చుచున్న నాగలాంబనుబట్టి ప్రక్కకుఁ ద్రోసిచంపును.]

రంగరా:—[ఓబళునిఁజూచి] ఓబళా! నీ కోరికదీరెనుగదా. ఇఁక నిలచినవారు నేనును, వీరనరసింగరాయుఁడు. మేమును మాఖడ్గములతోనే జత్తుము. మా ప్రాచీనకర్మఫలము మేమనుభవింతుము.

మ. అకటా రాజులజన్మ మీయవనిలో వ్యర్థంబు నిక్కంబుగా
సుకరంబైతమ సన్నిధానమున వస్తుస్తోమముల్జేరఁగా
సకలైశ్వర్యసమేతులై వెలయుచున్ సౌఖ్యాంబుధిన్దేలుచున్
వికటీభూత విపద్దశాధికతి భావింపఁగ లేరెత్తఱిన్.

నా వంశాంకురము నీ వంశనాశనకరానలముగ కూరుఁడగు యాచమనాయని నరసమెరయుచున్నది అయంతయే నా వంశాభివృద్ధికి కారణముగును. నీవంశనాశనమునకు కారణమగును. ఇదినిజము. [అనుచు ప్రక్కకుఁబోయి కరవాలముచే శిరము ఖండించుకొనును]

వీరనర:—[ఆవేశమునఁ దనభార్యను ఖండించి] ఓరీ! క్రూరా! మా వంశస్త్రీలెవరును వైధవ్యదుఃఖమనుభవింపక స్వర్గలోకముఁ జేరిరి. ఇదిగో నీ భార్య వైధవ్య నరకమునంబడి పొర్లునుగాక.

[అనుచు నోరుబుసఁజంపి తాను కత్తిపైఁబడి చచ్చును.

[తెరఁబడును.]

పంచమరంగము.

శిబిరము - చిన్న వెంకటరాయఁడు.

యాచమనాయఁడు - కుముదిని - చాందుఖాన్ - ఋషి - భటులు.

యాచమ:—కుముదినీ! నీ సాహసమత్యద్భుతము అద్వితీయము. ఆస్థానమున వీరాడిన దుర్భాషాటవచనంబులువిని రోషముగల పలువురు సేనానాయకులు మావశమువలంబింపఁ బ్రతిఘటించినారు. నా ప్రతిజ్ఞనెఱవేరుటకు బ్రమనవగు నీవు కారణభూతవైతివి నా మదికిఁ బ్రమోదంబు గల్పించితివి. సకుటుంబముగ రాజసంహరణాలోచనదప్ప నాకు మఱియేయాలోచనలేదుఁ మానసమంటను.

చాందు:—శూరవరా! నాచెల్లెలిసాహసము కుందు మన సర్వసాహసములు దిగఁదుడిచివేయవలసి దేను. మున్ను పద్మినిమొదలగు స్త్రీలు తీర్థముపహించి చితిఁబడి మానముఁగాపాడికొనిరి నా చెల్లెలు మాటలతో నీ వీరాధివీరులను బరాజితులఁ జేసి తనమానముఁగాపాడికొని కర్ణాటకరాజ్యము నుద్ధరింప సాహసించినది. ఇట్టియువతి నీకరగృహీతయగుట నీ పూర్వజన్మ సుకృతఫలమని నమ్మెదము.

[భటులు పరుగిడుచుఁ బ్రవేశించుట.]

యాచమ:—భటులారా! అటువలె గాబరేల? ఎవరినుండి మీకేయపాయముగలిగెను?

భటుఁడు:—స్వామీ! పుట్టిమునిఁగెను. కుట్రబయల్పడెను. మా రాజుగారు సకుటుంబముగ సంహరింపఁబడిరి.

[యాచమనాయఁడు క్రిందబడి మూర్ఛపోవును. కుముదిని మొదలగువారు శైత్యోపచారములు సేయుచుందురు. కొంతవడికి తెప్పిరిల్లి దుఃఖించుచు లేచికూర్చుని.] హా హా! స్వామికార్యనిష్ఠయంతయు నష్టమాయెను. ఇఁక నా ప్రాణమెటుధరింతు. త్రైలోక్య సామ్రాజ్య ప్రాప్తియు నాకుఁదుచ్ఛమని తోచసాగెను. హా హా అ మహానుభావుఁడు రంగరా భవిష్యమెఱింగి కాఁబోలు పట్టము తనకువలదని పట్టుఁబట్టెను. అధమాధముఁడను నేను దురూన భూతావేశవశుఁడయి సర్వతంత్ర స్వాతంత్ర్యముగలవానిఁబలె వానినిఁ బ్రోత్సాహించి వారిగొంతుకు రాజ్యభారము తగులఁగట్టితిని. భయంకరమృత్యువు వాతికి బలియిచ్చితిఁ

సీ. శ్రీమంతుఁడై పుట్టిచెలువొందు నాస్వామి
చెఱఁజిక్కి మరణంబుఁ జెందెనకట
రాజాధిరాజుగ రాణించు నాస్వామి
ఖలకృపాణమునకుఁ గడిగఁబడెమె
ఇల్లాలు గుణవతి పిల్లలతల్లినా
తల్లిదుస్మరణార్తిఁ దనువుబదలె

అహోరమోదవక యూపోత్సవముఁ జేసి
 ఆనిధానకాదాద్భుతమైరె సుతులు
సీ. అహోమైనమా ఋషి వాటి యత్నటవికట
 ములను వారికి నీవిటు సలుపనగునా
 వారునిన్నాడ్డి నిందింపవైరమైరె
 పాడు కాలముఁ బ్రాప్తిని బాహుజులను.

వదిని:—ప్రాణనాథా! గతమునకు వెతఁజెంద నేల? గర్వోన్నతి మీ మోహిటు ననుజముకా నేఁ? ఎట్టి విపత్కాలమందైనను మిమ్ములోల్లు నీవు ఉత్సాహభగ్నులు కానగునా? ఇదియు నగర కార్యముల్లకారి సద్వంశము నీనుండియే పుష్టయగును అని లోకులాడికొనుచున్నారు. వివాదము త్రిప్పిదింటెప్పవేల?

(ఋషిప్రవేశము)

(అందఱు లేచి ఋషికి నమస్కరింతురు).

ఋషి:—వీరవరా! ఇదియేమి నీ చారము. హరివాక్ప్రసాదభ్రష్టకర్మాను సారము కాలానుగుణ్యముగ సంభవించునంగతులకు నీ విరీతి తపించవలసినదా? పరోపకారమునకు శరీరము వదింపఁజేయువ తెన్నుగాని గతించిన తనికి వెతఁజెందుటఁ తగునియోయీ గురుము. ఈదుర్వ్యాపారకమగు సింతనీయుక్తి మన స్వామి నిష్ఠపసాహాయ్యభూతమగునా? నందరాజామాత్యుండగు రాక్షసునింబలెసదా కాలము స్వామినిష్ఠయందే శరీరము కృశింపఁజేయువలెను గాని గతించిన పనికి వెతఁజెందుచు, నశింపఁ జేయరాదు. రాజవంశాంకురము పల్లవించి పరిపోష్యమునకు గాచియున్నది. స్వామియగు రెండవరంగరాజు మరణించినప్పుడు ఓరీ; ఓబన్న మన్నింపుడీనన పుత్రుల్ని ఫలరూపముగ మాకీవు దత్తప్రాప్తించినను మా సర్వాంశాంకురమే విజయనగర [illegible] మెచ్చు నిజముగ చెరుగుకొనుడని వేసికొనుమని పలికెను. మీ స్వామి వచనము వ్యర్థమేనా? కర్మపాశబద్ధులైవారు నీ సాహస ప్రయత్న ముఫలింపకమున్నె మరణించిరి. [illegible] వాహములో బడి కొట్టుకొని పోవువారిని నీవు బట్టిగట్టుకు తేఁగలవా? వారు ప్రవాహములో బడి పోయిరని కర్తవ్యపరాఙ్ముఖుఁడగుట నిజము గుస్వామినిష్ఠయగునా? నీ స్వామి రంగరాయుఁడు పోయినను నీస్వామి మారురూపమే యీ బాలుఁడని నమ్మి నీవు కార్యమాచరింపుమేని నీసుగుణముచే స్వర్గమునసుఖముననున్న రంగరాజు నైతము మెచ్చును? నీ యశమునకు వన్నె హెచ్చును. నీకు నమ్ముఁడయ్యెదవు. ఉద్యోగతత్పరుఁడవగుము. ఈ బాలుని పట్టాభిషేకము నీనుండియే కావలయునని బ్రహ్మసంకల్పము. కావున నిర్వీర్యుఁడగుట నీకు శ్రేయము కాదు. వచ్చు విజయదశమి దినము విజయదినముగ నున్నది. నేనంగూడి యుద్ధమునకై శాస్త్రకృత్యములనోడింపుము. త్రయోదశపట్టాభిషేకమునకు వివాహమునకు సంపూర్ణ శుభదినముగ నున్నదలెమ్ము నేను సిద్ధపఱుపుము.

[illegible]

ఋషి:—అమ్మా! కుముదినీ నేఁబోయి వచ్చెదను. అందఱు నమస్కరింతురు.

(ఋషిని ప్రక్కమించును)

కుముదిని:— మోహనాంగా! నా మనవి నాకటి ఆలించవలెను.

యాచమ:—ప్రేయసీ అదియేమి?

కుముదిని:—

చ. దురమును జూడనాళ్ళునిఁగుతూహలమున్నది కాననేను, మీ
సరసను నీవనాజ్ఞయిడి సత్కృప ప్రోతురటంచు వేడెదన్
గరిగమనల్ రణానికి గర్హ్యాలటంచని యెంతురేని మీ
పురుషులమస్తుల దాడిగి ప్రాంతముగ సుంతైన పాపముఁ గుర్వాన్.

నాథా! ఇదియు నాకోరిక. తొల్లి సరకాసురుచేపోరున, సువర్ణభామ సరస తరుణీమ సత్యయుండదా?

యాచమ:—[నవ్వుచు] మోహనాంగీ! నీవు నా సరసను సహాయుండుగ నా మనుగడ లోపమేమి. నీ ప్రేమంటి యూ హా సాహసోత్సాహకరము. రమ్ము పోవుదము.

(నిష్క్రమింతురు).

*

శ్రీ

చంద్రగిర్యభ్యుదయము.

పంచమాంకము - ప్రథమరంగము.

యుద్ధము.

రెడ్డి - కరణం - జనులు - యాచమనాయఁడు - కుముదిని - చాందుఖాఁ

కరణం:— ఈదిక్కునఁ జూడవయ్యా రెడ్డీ! యాచమనాయఁడెంతటి శూరుఁడయ్యా? వైరుల కృపాణములను తన కృపాణమున బంగరపు వెండ్రిప్పి చూపరి సేనను ఖండించుచు జగరాయఁ డున్నచోటునకుఁ బోవుచున్నాఁడు?

రెడ్డి:— ఈదిక్కునకు వచ్చి యిట్టునిలిచి యిక్కడ చూడవయ్యా; ఆ వనిత వీరావేశమున వైరిబలమునంతయుఁ నుగ్గాడఁ దోలుచు నిరంకుశయై యీదిక్కునుండి జగరాయనిఁ బట్టుటకుఁ గాఁబోలు వచ్చుచున్నది.

కావలివాఁడు:— అయ్యా! ఇటు చూడుడి గుర్రము లెక్కలెక్కలేవు. ఏవఁడో తురకసేనానికి యెక్కినవారిని దాఁకి దురుద్రభద్రావేశమున వైరుల శిరములు ద్రొక్కుచు దీన్ దీన్ యనియరచుచు భయంకరమూర్తియై జగరాయని సేనాని బొడిచి క్రిందఁబడవేసెను.

కరణం:— అయ్యా! రెడ్డీ! మన జగరాయని పని ముగిసెను. నలుదిక్కులనుండి యాచమనాయని సేన వానిఁ జుట్టినది.

రెడ్డి:— మంచిపని! ఆపాటికిఁ గాఁదగిన శాస్తి కావలెను.

కావ:— నిజము; చల్లని రాజుగారిని వారి భార్యాపుత్రులను కటికయై చంపెను.

రెడ్డి:— అదిగో జగరాయఁడు పట్టఁబడెను. వానిని భటులు యీడ్చుచున్నారు చూడుము.

కరణం:— జగరాయని సేనలోఁ గొందఱు చచ్చిరి కొందఱు పఱుగిడిరి. యుద్ధము ముగిసెను. జయము యాచమనాయనిదాయెను.

రెడ్డి:— సంతోషము. రండు పోదము.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము,

చిన్నవెంకటరాజు - యాచమనాయఁడు - కుముదిని - చాందుఖాఁ
సేనానాయకులు - జగరాయఁడు - బ్రాహ్మణచిక్కరాజు
కేశవశాస్త్రులు - భాయమ్మ - భటులు.

యాచమ:— కుముదినీ! నిన్నటిదినము మనకెంతటి సంతోషదినముగదా?

చాందు:— నాయఁడుగారూ! పరస్పర భాషణములిప్పుడేల? ఆ నీచుని రాజద్రోహిని శాశ్వతాంతకునిఁ బట్టి తెప్పించి మిగతా; వానిని విచారణ జరిగించి శిక్షింపుము.

యాచ:— సంతోషములో నా విషయమే మఱచియుంటిని. [భటులను జూచి] భటులారా! చెఱసాలయందుండు జగరాయనిఁ బిడరెట్టలుగట్టి తెండు. అట్లనే చిక్కరాయనిఁ బిలిచికొనిరండు.

భటులు:— (చిత్తమనుచు వెళ్లుదురు)

యాచ:— [మఱియొక భటునిఁ జూచి] ఓరీ నీవు వేగముగఁబోయి యీ యూరియందుండు పురోహిత కేశవశాస్త్రిని నతని భార్యయగు భాయమ్మను బిలిచికొనిరమ్ము.

భటుఁడు:— [చిత్తమనుచు వెళ్లును]

చాందు:— యాచమనాయఁడుగారూ! వీరి నేల పిలిపించితిరి?

యాచమ:— ఖాఁ గారూ! వెంకటరామరాజుగారు మరణించు సమయమున దమకు నౌరసపుత్రుఁడుండినను వెంకటపతిరాజుగారికిఁ బట్టము గట్టినది యన్యాయమని కొందఱు నాయకుల యభిప్రాయము. వారికిఁగల యౌరసపుత్రసంతానము బహుకాలమునకుమున్నే నాకు దెలియును. పెద్దరాయలవారికిని దెలియును. నాకు మహారాజాభివృద్ధికిని వెంకటపతిరాజుకుఁ బట్టముగట్టిరి. ఈ సంగతిబయల్పఱచి జనుల మానసమునందుండు సందియమును బాపవలెనని నా యభిప్రాయము.

చాందు:— మంచియాలోచనయిది. లేనిచో తెలుఁగుకారణము లేనట్టుల ప్రారంభమునందే సందేహాంకురమును గిల్లివేయుట మేలు.

[జగరాయని పిడరెట్టలుగట్టి భటులు తెత్తురు.]

యాచ:— ఓరీ! రాజద్రోహీ! రాజఘాతకా! నిక్కనిల్చెదవేల? ఇచట గూర్చున్న చిన్నవెంకటరాజునకు సాష్టాంగదండప్రణామంబు లాచరింపుము.

జగరా:— యాచమనాయఁడా! నీచెఱఁజిక్కితి, నన్నుమానుషముగఁజూచకుము. మారాజా వేయు మీకాజావేఁడు.

యాచ:— ఓరీ! ఇప్పుడానీకు మానమర్యాదల తారతమ్యముఁ దెలిసినది. నీవు పవభ్రష్టుఁడవు.

చాందు:— ఓరీ వచనభ్రష్టా! వంచకా! నీచా! నిండుసభలో నాఁడు నా చెల్లెలిని నీవాడినమాటలు శూలములుగ నా యెదఁబొడుచుచున్నవి. ఇప్పుడు రాణివాసమునుండి నీ యాఁడువారి నీసభకుఁ బట్టితెప్పించి మోముముసుఁగులు తీయింతునా?

కుముదిని:— అన్నయ్యా! అట్టిపని మనకువలదు. మగవారొనరించు దుండగములకు నాఁడువారిని శిక్షింపనగునా?

యాచ:— భటులారా! ఆ నీచుని, రాయలవారి చరణములపైఁ ద్రోసి నమస్కరింపఁజేయుఁడి.

[భటులటు లొనరింతురు.]

(కేశవయ్యను ఛాయమ్మను భటులు ప్రవేశపెట్టెదరు.)

యాచ:— కేశవయ్యగారూ! మీరు రాజపురోహితులుగదా?

కేశవయ్య:— నిజమండీ నిజము.

యాచ:— ఆ గృహిణి మీ భార్యగదా?

కేశవయ్య:— అవును. అగ్నిసాక్షిగ నేఁ బెండ్లియాడినాను.

యాచ:— ఆ యమ్మగారెందఱు పిల్లలనుగనినారు.

కేశవ:— కేశవ, నారాయణ, మాధవ, గోవింద, విష్ణు, శ్రీకృష్ణ, ఇరువది నాల్గురుపిల్లలను కనినది. అందులో ద్వాదశ యమడపిల్లలను కనినది. పదునాల్గుపిల్లలను కనినది.

యాచ:— అందఱు పిల్లలు బ్రతికినారా?

కేశవ:— ఒకండుతప్ప యిరువదిముగ్గురు పిల్లలున్నారు.

ఛాయ:— అపలక్షణపుమాట పల్కెదవు? ఇరువది నాల్గుపిల్లలును దిట్టముగ బ్రతికినారు.

కేశవ:— ఏమే. ఇప్పుడు పండ్రెండేండ్లక్రిందట నొకపిల్లవాఁడు పోయెనని చెప్పితివి.

ఛాయ:— (జ్ఞాపకము కొనినవారివలె అభినయించి) నిజము. నిజము. ఒకపిల్లవాఁడు పోయెను.

యాచ:— శాస్త్రిగారూ! నిజముతెలుపుదురా? మిమ్ముదండింపవలయునా?

ఛాయ:— (భయపడుచు) నిజమయ్యా. నేను ఇరువదినాల్గుపిల్లలను గనినది నిజము. ఒకపిల్లవాఁడు పోయినది నిజము.

యాచ:— పోయెననఁగా నేమి? చచ్చెనా?

ఛాయ:— మాయమైపోయెనయ్యా!

యాచ:— ఛాయమ్మగారూ! పోయినరహస్యమంతయును నాకుఁ జెప్పుము. నిజమును దెలుపుడి. కాదేని మిమ్ముఁ గారాగారములోనుంచి శిక్షించెద.

ఛాయ:— (ఏడ్చుచు) అయ్యా! ఇట్టివార్తను సభలో నాడువారిని నడుగుటఁదగదు.

యాచ:— అమ్మా! ఈ మహారాజుగారి రహస్యకృత్యములవలననే, రాజ్యములు తలక్రిందులగుట. మంచిది. ఉన్నవార్తయున్నట్టుల దెలుపుడి. ఏవార్తదాచికొనినను మీకు క్షేమముగాదు.

కేశవ:— చెప్పవే! అదేమిరహస్యమో; నాయింటికీ గుంపటి తెచ్చిపెట్టితివి.

ఛాయ:— అధను. కాన్పునకే పండ్రెండేండ్లు సుఖముగ బ్రతికితిమి.

యాచ:— మాటలలోఁ బ్రొద్దుపుచ్చకుడి.

ఛాయ:— అయ్యా! రాణియమ్మగారు తనయుఁడు లేక తపించుచుండిరి. వారివ్యసనమును నేఁ జూడజాలక, అమ్మా! నీవును గర్భవతియైయున్నట్టు నటింపుము. నేఁ గనినతోడనే యొకశిశువును [illegible] నీవద్దకుఁ బంపెదనని చెప్పితిని. ఆమె యటులొనరించెను.

కేశవ:— ఎంతటికఠినాత్మురాలవే. ఇన్నిదినములైనది. ఒకదినమైనను నాతో చెప్పక దాచితివి.

ఛాయ:— [illegible]

యాచ:— ఛాయమ్మగారూ! నిర్భయముగ నిజము చెప్పితిరి. (చిక్కరాజుం జూచి) నీవు బ్రాహ్మణుండవుగ జన్మించినను రాజాజ్ఞను వెంబడి కొన్ని దినములైనను రాజసింహాసనమెక్కినవాఁడవు గావున నీకు రెండు గ్రామములు జాగీరుగాను సంవత్సరమునకు వేయిరూపాయలు భరణముగాను ఇప్పించెదను. దానిననుభవించుచు గౌరవనీయముగ నుండుము. [కేశవయ్యనుఁజూచి] కేశవయ్యగారూ! మీ సుపుత్రుఁడు క్షత్రియసంతానమై పట్టాభిషిక్తుఁడయ్యెను మీరుపుడేమి చేయఁదలంచితిరి.

కేశవయ్య:— ఏవిధమైన [illegible] పోయినందుకు ప్రాయశ్చిత్తము [illegible] వెంట నేరుగ [illegible] మొనర్చెద.

యాచము:— ఏమియునను జేయఁడి పంచాంగము మాత్రము చేతఁబట్టనీయకుడి.

(జగన్నాయకుం జూచి)

ఓరీ! రాజద్రోహీ; చూచితివియా? నీ మనమున [illegible] ఓరీ నీచా: నీవు హంతకుఁడవు. నీకు శిరశ్ఛేదము విధించిన నీపాపము పోదు. అయినను నీపాపకృత్యములు దలంచుచు నీవు [illegible] [illegible] నీ వీదేశము నందుండక [illegible] కల్లుడు [illegible] దుర్గమున [illegible] యాత్రయములో వసింప [illegible] పంపెద.

శా. ఓరీ! ద్రోహీ! కులాధమా! కుటిలమాయోపాయప్రయుక్తదుర్మదా:
రాకాపుట్టిన రాష్ట్రమున్నగలిపో రా! చిత్రకట్టొరంగా
క్రూరాత్మా మన రాజునుక్ [illegible] నీ జిక్కులో బెట్టిహింసించితే
వైరివ్రాతముఁ జేరితే జనులకుక్ [illegible] గూర్చితే.

(భటులనుఁజూచి) భటులారా; ఈనీచునిఁ గొనిపోయి దుర్గములో వదలిరండు. దుర్గమున దుర్గాధికారికి వార్తలు సమస్తమును దెలిపినామని నా యాజ్ఞగాఁ దెలుపుడు. వెళ్లుడి.

జగన్నాయకుడు:— సో; హా. [illegible]

సీ. మహనీయమ్ముఖుండైన మహాసీయుని యాజ్ఞకు
మాఱుమాటాడక నవమతిని జెడితి
ఏపాపమెఱుఁగని భూపాలుఁ జెఱఁబట్టి
కోపానలములోఁ గోలుపోతి

అబలుర బాలుర నన్యాయవృత్తిని
సంహరించితిఁగటా సాహసమున
సాహసినైన యేచమనాయుసాయువు
మా మావినై యెతీయుమదించవలంచితి

గీ. కడకు వెరుల పాల్పడి కటుబడితి
అంతకుని పాలి యతిథిగా నౌంచబడితి.
ఏ సేయు దురాశ నన్నంత జేసె
ధాత వ్రాత తప్పింప దరమె ధరణి.

[సభ్యుల కందరాకి] శూర ఖిలారా! సభాస్తారులారా! రాయలవారి సద్యాశాకరపడి. ఈ రాజకుమారుని విజయనగర రాజ్య సింహాసనమెక్కించి జీర్ణమగు కర్ణాటక రాజ్యమునున్నంత వరకు స్థాపించు భారము మీయందు. అప్పని రేపటిదినమున నేమి యాచరింపవలెను.

గాందుఖాన్:— సభాస్తారులారా; ఇంతటి సాహస కార్యంబొనరించి జీర్ణకర్ణాటక రాజ్యముద్ధరించి దశదిశలు తిమయయశమును స్థాపించిన యీరాచమనాయుడుగారికిని వారితో సమానముగ ధైర్యసాహసములు చూపుచు వచ్చిన నాసోదరియగు ఖముదికిని రేపటిదినమిచటనే వివాహోత్సవము జరుగును కావున నా కోరుకమహోత్సవమును దర్శింపను మీరెల్లరు వేంచేయుదురని వేడెదను.

సాహి:— సభాస్తారులారా; మనరాయలవారు ప్రబుద్ధులగు వఱకును వారిప్రత్యామ్నాయముగ వారిప్రాణమిత్రులగు చాందుఖాన్ గారిచటనుండి రాచకార్యములు నడుపుదురు. సభ్యులారా! ప్రొద్దుమీరినది మనమిక కార్యభారంబు చాలించి గృహములకు వెళ్లుదము.

[నిష్క్రమణము].

సమాప్తము.

*

ప్రకటన.

బళ్లారిలో వకీలుగానుండి కీ. శే. కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపబడిన యీ క్రింద వివరించిన నాటకములన్నియును విక్రయమునకు సిద్ధముగనున్నయవి.

నాటకముల వివరము.

1. రామరాజు చరిత్రము
2. సుల్తానాచాందుబీబీ
3. శిలాదిత్య (హిస్టారికల్ ట్రాజిడి)
4. శిలాదిత్య (గుహానిపట్టాభిషేకము)
5. ప్రతాపాశ్వరీయము
6. సునందనీ పరిణయము
7. మైసూరు రాజ్యము
8. పుష్పమంజరీపరిణయము
9. [illegible]వివాహము
10. సీమంతినీ పరిణయము
11. మదాలసానాటకము
12. రుక్మాంగదనాటకము
13. సత్యహరిశ్చంద్రీయము
14. గిరిజాకల్యాణము
15. ప్రహ్లాదచరిత్రము
16. ద్రౌపదిమానసంరక్షణము
17. కీచకవధ
18. భారతయుద్ధము లేక ధర్మవిజయము
19. బభ్రువాహననాటకము
20. శ్రీరామజననము
21. సీతాకల్యాణము
22. పాదుకాపట్టాభిషేకము
23. లంకాదహనము
24. కుశలవనాటకము
25. కాళిదాసనాటకము
26. మానవపిశాచనాటకము
27. మానాపమానము
28. చంద్రహాసనాటకము

ప్రహసనములు.

1. ఆచారమ్మకథ (కన్నడభాషలో)
2. అన్యాయధన్యపురిమహిమ
3. నాచిపార్టి

ఆంధ్రీకృతాగస్త్య భారతము (పద్యకావ్యము) సభాపర్వమువఱకు

Dramatic History of the world (in English)

వలయువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయవలయు.

కె. శత్రుఘ్నరావు.

*

END OF
TITLE